వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
బుధవారం 21, ఆగస్టు 2024 | 16 పేజీలు

## పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేస్తాం...



9లో.. మంత్రులు జూపల్లి, సీతక్క

# స్థానిక పోరు ఆలస్యం కానుందా..!



**సీఎం రేవంత్, మంత్రి పొన్నం తలోమాట**

**బీసీ కుల గణన సాధ్యమేనా ఇప్పటికే గ్రామాల్లో గడితప్పిన పాలన**

**అంతా అయోమయం**

**కుల గణనకు కనీసం ఆరు నెలలు పట్టేనా**

హన్మకొండ జిల్లాబ్యూరో- ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో స్థానిక పంచాయతీ ఎన్నికలు ఆలస్యం కానున్నాయా అంటే నిజమే అనిపిస్తుంది. తెలంగాణ రాష్ట్రంలో బీసీ కుల గణన తర్వాత స్థానిక పంచాయతీ ఎన్నికలకు పోతామని ఇప్పటికే పలుమార్లు సీఎం, మంత్రులు పలు సార్లు ప్రకటణ చేసిన విషయం తెలిసిందే. ఒక వేల బీసీ కుల గణణ చేపడితే అది ఇప్పట్లోనే సాధ్యమేనే స్థానిక ఎన్నికలు మరో ఆరు నెలలు ఆలస్యం అవుతాయని అధికారులు ప్రభుత్వానికి నివేదిక ఇవ్వడంతో సీఎం రేవంత్‌రెడ్డి సందిగ్ధంలో పడ్డట్లు తెలుస్తోంది. త్వరలోనే జరుపుతామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటిస్తుండగా తెలంగాణ రాష్ట్ర బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఇటీవలనే రాష్ట్రంలో బీసీ కుల గణన చేపడుతామని కుల గణన అనంతరమే సోమవారం ప్రకటణ చేయడంతో అసలు స్థానిక పోరు ఉంటుందా మరింత ఆలస్యం అవుతుందా అని తెలంగాణ రాష్ట్రంలో తీవ్ర దుమారం రేపుతుంది.

2లో..



# విద్యుత్ శాఖలో రూ.9 కోట్ల వర్క్ ఆర్డర్ పెండింగ్

- తాడ్వాయి విద్యుత్ ఏ.ఈ మాయాజాలం
- నాలుగు జాతరల 95 వర్క్ ఆర్డర్స్ పెండింగ్
- అధికారుల ఉత్తర్వులను పట్టించుకోని వైనం
- 20 మెమోలు ఇచ్చిన డీఈ, కరువైన ఏఈ స్పందన
- ఏఈపై చర్యలు తీసుకోకపోవడంలో అంతర్యమేమిటీ ?
- పట్టించుకోని విద్యుత్ శాఖ పర్యవేక్షక ఇంజనీర్ (ఎస్ఈ)

2లో..

ములుగు, ఆగస్టు 19, ప్రభాతవార్త : మేడారం సమ్మక్క సారలమ్మ ల సాక్షిగా జాతర పనుల్లో విద్యుత్ శాఖలో రూ. 9 కోట్ల వర్క్ ఆర్డర్ పెండింగ్‌లో ఉన్నట్లు తెలిసింది. జాతర పనుల్లో ప్రధాన బాధ్యులైన తాడ్వాయి విద్యుత్ ఏఈ వేణు కుమార్ విధులపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రచారం జరుగుతుంది. 2018, 2020, 2022, 2024 వరకు మేడారం, మినీ మేడారం జాతరల సందర్భంగా జరిగిన పనుల్లో రూ. 9 కోట్ల 20 లక్షలు విలువ చేసే మెటీరియల్‌కు చెందిన (జూలై 2024 వరకు) 95 వర్క్ ఆర్డర్‌లు పెండింగ్‌లో ఉన్నాయి. విద్యుత్‌శాఖలో ఆ అధికారి ఇంత నిర్లక్ష్యంగా పనిచేస్తున్నా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోకపోవడంలో అంతర్యమేమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు.

## గ్రేటర్ పరిధిలో అంతర్గత రోడ్లు

# అస్తవ్యస్తం

**నగరంలో ప్రాణాంతకంగా మారిన అంతర్గత రోడ్లు**

**ప్రత్యేక నిధులతోనే డివిజన్ల అభివృద్ధి**

పోచమ్మ మైదాన్ కార్పోరేషన్, ప్రభాతవార్త : స్మార్ట్ సిటీలో భాగంగా వరంగల్ హనుమకొండ ప్రాంతాలలో ప్రధాన రహదారులు, కూడళ్లు ఆకర్షణీయంగా సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. కానీ గ్రేటర్ వరంగల్ పరిధిలోని 66 డివిజన్ల లోని కాలనీలో చాలా వరకు అంతర్గత రహదారులు మాత్రం అస్తవ్యస్తంగా ఉన్నాయి.



2లో..

## భారీ వర్షాల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలి



2లో..

# గ్రేటర్ పరిధిలో అంతర్గత రోడ్లు అస్తవ్యస్తం





మొదటి పేజీ తరువాయి

గ్రేటర్ పరిధిలో సుమారు 2850 కిలోమీటర్ల పొడవైన రోడ్లు ఉన్నాయని ఇందులో ప్రధాన రహదారులు అందాజ 140-180 కిలోమీటర్లు పోగా మిగిలిన 2700 కిలోమీటర్ల పొడవైన రోడ్లు డివిజన్ల కార్పొరేటర్లకు కేటాయించే అభివృద్ధి పనుల నిధులతో కొత్త సిసి రోడ్లు వేయాల్సి ఉంటుంది. 66 డివిజన్‌లో గత రెండేళ్లుగా కార్పొరేటర్లకు సరిగ్గా నిధులు ఇవ్వకపోవడంతో పలు డివిజన్లలోని కాలనీల రోడ్లు, డ్రైనేజి వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిన స్థానిక సమస్యలు నెలకొన్నా పట్టించుకునేవారు లేరని ప్రజల వాదన కొన్ని డివిజన్లలో మాత్రం పరపతి గల కొంతమంది కార్పొరేటర్లు మాత్రమే డివిజన్ అభివృద్ధి పై కాస్త దృష్టి పెట్టి ప్రత్యేక నిధులను మంజూరు చేయించుకుని డివిజన్‌లోని అంతర్గత రోడ్లను, డ్రైనేజీ వ్యవస్థను కొంతవరకు అభివృద్ధి చేశారు.

**ఉదాహరణలు :**

13వ డివిజన్ దేశాయిపేట చిన్న వడ్డేపల్లి చెరువు నుండి ఏనుమాములకు వెళ్లే బైపాస్ రహదారి ఒకవైపు రోడ్డు ఆకర్షణీయంగా మరోవైపు గుంతలుగా అస్తవ్యస్తంగా రోడ్డు ఉంటుంది. 24వ డివవిజన్‌లో అంతర్గత రోడ్లు చెప్పనక్కర్లేదు. ముఖ్యంగా కార్పొరేటర్ ఇంటి ముందర కూడలి రోడ్లు అస్తవ్యస్తంగా మారాయని.. ఇందులో ఎల్లమ్మ బజార్ అంతర్గత రోడ్డుకు మరోవైపు 25వ డివిజన్‌కు చెందుతుంది. 11వ డివిజన్‌లోని రంగంపేట నుండి కేఎంసి వరకు వెళ్లే అంతర్గత రోడ్డు సగం వేసి వదిలేశారు. దీంతో మిగతా రోడ్లు బురమయంగా మారింది. ఇక అత్యంత కీలకమైన ముంపు ప్రాంతంతో పాటు వాణిజ్యపరంగా ఎంతో కీలకమైన 28వ డివిజన్ ఇందులో పిన్నవారి వీధి, దుర్గేశ్వర ఆలయం రోడ్డు, విశ్వకర్మ వీధి ఇరుకైన అంతర్గత రోడ్డు, అంతర్గత రోడ్డుతోపాటు ముందు ప్రాంతమైన హంటర్ రోడ్డు, బృందావన కాలనీ, సంతోషిమాత కాలనీ, ఎన్టీఆర్‌నగర్ కాలనీల అంతర్గత రహదారులు వర్షాకాలంలో చెరువలనే తలపిస్తాయి. ముఖ్యంగా హంటర్ రోడ్‌లోని ఎన్టీఆర్ నగర్ పరిధిలోనే తలపిస్తాయి. ముఖ్యంగా హంటర్ రోడ్‌లోని ఎన్టీఆర్ నగర్ పరిధిలోని వీకర్ సెక్షన్ కాలనీలు రోడ్డు అస్తవ్యస్తంగా ఉంది. చినుకు పడితే బురద వరద నీళ్ల ద్విచక్రవాహన టైరున్ల మునిగేంతగా నీళ్లు నిలిచి ఉంటాయి. ఇవే కాక వరంగల్ బైపాస్ రోడ్డుగా ఉన్న పోతుల నగర్ రహదారి కూడా గుంతలతో రోడ్లు ప్రాణాంతకంగా మారుతున్నాయి. ఇప్పటికైనా నగరంలోని 66 డివిజన్లలోని అంతర్గత రహదారులు, అభివృద్ధి పనులు పూర్తిస్థాయిలో అభివృద్ధి పనిచేందుకు రాష్ట్రప్రభుత్వం ద్వారా ప్రత్యేక నిధులు మంజూరు అయితేనే డివిజన్ల అభివృద్ధి చెందుతాయని నగర ప్రజలు చెప్పుకుంటున్నారు.

# విద్యుత్ శాఖలో రూ.9 కోట్ల వర్క్ ఆర్డర్ పెండింగ్

మొదటి పేజీ తరువాయి

సదరు విద్యుత్ ఏఈకి ములుగు డివిజనల్ ఇంజనీరింగ్ అధికారి సుమారు 20 మెమోలు జారీ చేసినప్పటికీ ఏ మాత్రం స్పందించకపోవడం విడ్డూరంగా ఉంది. సంబంధిత ఏఈ ఉన్నతాధికారుల ఆదేశాలను సైతం బేఖాతరు చేయడం, ఆయన నిర్లక్ష్యానికి అద్దంపడుతుంది. 2018వ సంవత్సరం మే నుండి 2022 ఏప్రిల్ వరకు మొత్తం 10 వర్క్ ఆర్డర్స్ పెండింగ్‌లో ఉండగా, వాటి విలువ రూ. 5 కోట్ల 20 లక్షలు ఉంటుంది. మిగతా పనులు 83 వరకు పెండింగ్ పనుల వర్క్ ఆర్డర్‌ల విలువ రూ. 4 కోట్లు ఉంటుందని తెలిసింది. వర్క్ ఆర్డర్‌లు పెండింగ్‌లో ఉన్నప్పటికీ మేడారం జాతర కాంట్రాక్టర్‌కు బిల్లులు ఎలా చెల్లించారనేది ప్రశ్నార్థకంగా ఉంది. వివరాలలోకి వెళితే.., ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని మేడారంలో ప్రతి రెండేళ్ల కోసారి జాతర జరుగుతుంది. ఈ జాతరకు సుమారు 1 కోటి 50 లక్షలు మంది భక్తులు హాజరవుతారు. వీరికి సౌకర్యాలు కల్పించేందుకు అన్ని శాఖల అధికారులు వారి పరిధిలో ప్రభుత్వం కేటాయించిన నిధులను ఖర్చు చేస్తారు. అందులో భాగంగానే ఎంతో కీలకమైన విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వం కేటాయించిన నిధులను ఖర్చు చేసింది.

దీని కోసం గుర్తించి మంజూరు చేసిన పనులను చేపట్టేందుకు మొదట వర్క్ ఆర్డర్ ఇస్తారు. కాంట్రాక్టర్ పనులు చేపట్టేందుకు కావాల్సిన మెటీరియల్‌ను సంబంధిత ఏఈ స్టోర్ రూం నుండి కాంట్రాక్టర్‌కు ఇస్తారు. ఆ మెటీరియల్‌ను వినియోగించి పనులు చేపట్టిన కాంట్రాక్టర్ జాతర ముగిసిన తర్వాత తిరిగి మెటీరియల్‌ను ఏఈకి ఇవ్వాల్సి ఉంటుంది. ఏఈ ఇట్టి మెటీరియల్‌ను తిరిగి స్టోర్ రూం ఇంచార్జికి అందజేయాల్సి ఉంటుంది. వర్క్ ఆర్డర్ పెండింగ్ లేకుండా ఉన్నప్పుడే కాంట్రాక్టర్‌కు పనులకు సంబంధించిన బిల్లులు చెల్లించాల్సి ఉంటుంది. ఈ క్రమంలో నిబంధనలకు విరుద్ధంగా విద్యుత్ ఉన్నతాధికారులు కాంట్రాక్టర్‌కు బిల్లులు చెల్లించినట్లు సమాచారం.

గత నాలుగు మేడారం జాతరలకు సంబంధించిన వర్క్ ఆర్డర్‌లు పెండింగ్‌లో ఉండగా రెండు జిల్లాలకు సంబంధించిన పర్యవేక్షక ఇంజనీర్ పట్టించుకోలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

**ఏఈకి కొమ్ముకాస్తున్న అధికారులు... ?**

పలు అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న ఏఈపై చర్యలు తీసుకోవడంలో విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు నిర్లక్ష్యంగా ఉండటంలో అంతర్యమేమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఒకటి కాదు రెండు కాదు,నాలుగు మేడారం జాతరలకు సంబంధించిన వర్క్ ఆర్డర్‌లు 95 పెండింగ్‌లో ఉండగా, తాడ్వాయి ఏఈ వేణు కుమార్‌కు ములుగు డివిజనల్ ఇంజనీర్ (డీఈ) సుమారు 20 మెమాలు జారీ చేశారు. ఐనప్పటికీ బాధ్యులైన ఏఈ ఏ మాత్రం స్పందించకపోవడం పలు విమర్శలకు దారి తీస్తుంది.

గత నెలలో ములుగు జిల్లాలో చేపట్టిన పొలం బాట కార్యక్రమానికి హాజరైన సీఎండీ వరుణ్ రెడ్డి ములుగు జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన సమీక్షా సమావేశంలో మేడారం వర్క్ ఆర్డర్స్ పెండింగ్ విషయంలో ఏఈ పై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఇంత జరుగుతున్నప్పటికీ సంబంధిత ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవడం లో ఎందుకు జాప్యం చేస్తున్నారని విమర్శిస్తున్నారు.

**తోటి ఉద్యోగులతో కొరవడిన సఖ్యత...**

**ఉన్నతాధికారులను లెక్కచేయని వైనం...**

విధులపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఏఈ వేణు కుమార్ తోటి ఉద్యోగులతో సఖ్యత కొరవడిందని పలువురు పేర్కొన్నారు. తన పై అధికారుల ఆదేశాలను పట్టించుకోక వారిని సైతం లెక్కచేయకుండా వ్యవహరిస్తారని తెలిసింది. తన కింద పనిచేసే ఉద్యోగులను పట్టించుకోకుండా వారిని వేధింపులకు గురిచేసినట్లు సమాచారం. ఉద్యోగులకు న్యాయంగా రావాల్సిన టీ.ఏ బిల్లులు కట్టింగ్ చేయడం, పేయిడ్ హాలిడేస్ కు సంబంధించిన వివరాలను సకాలంలో సబ్మిట్ చేయకపోవడంతో కింది స్థాయిలో పనిచేసే విద్యుత్‌శాఖ ఉద్యోగులు నష్టపోతున్నారు. ఇటీవల జరిగిన మేడారం జాతరలో సిబ్బందికి సరైన భోజనం పెట్టక లక్షలు బిల్లులు కాజేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. డిపార్ట్‌మెంట్ ఫోన్ ను సైతం ఎత్తకుండా వినియోగదారులను, సిబ్బందిని ఇబ్బందిపెట్టే తీరు పలు విమర్శలకు దారి తీస్తుంది.

**బదిలీ అయినా తాడ్వాయిని విడువని ఏఈ...**

తాడ్వాయి విద్యుత్ ఏఈ వేణు కుమార్ ఆరేళ్లుగా ఒకే చోట పనిచేస్తూ పాతుకుపోయారు. తాడ్వాయి మండలంలో విధులు నిర్వర్తిస్తూ తమ ఇష్టా రాజ్యంగా వ్యవహరిస్తున్నారు. గత సంవత్సరం సాధారణ బదిలీల్లో ములుగు డివిజనల్ ఆఫీస్‌కు కమర్షియల్ ఏఈగా బదిలీ అయినప్పటికీ జాయిన్ కాకుండా తిరిగి తాడ్వాయిలోనే ఏఈగా విధులు నిర్వర్తిస్తున్నారు. నిబంధనల ప్రకారం బదిలీ జరుగగా, బదిలీ జరిగిన చోటుకు వెళ్లి జాయిన్ కావాల్సి ఉండగా సదరు ఏఈ జాయిన్ కాకపోవడంతో ఆ పోస్టులో వేరే ఏఈ జాయిన్ అయ్యారు. ఇతడు మాత్రం తిరిగి తాడ్వాయి ఏఈగానే కొనసాగుతున్నారు.

# స్థానిక పోరు ఆలస్యం కానుందా..!

మొదటి పేజీ తరువాయి

ఇప్పటికే స్థానిక సంస్థలకు అధికారులను స్పెషల్ ఆఫీసర్లుగా నియమించడంతో పాలన గ్రామంలో పరిపాలన గాడితప్పినట్లయింది. రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం మంజూరి చేసే నిధులు వాపసు పోతుండటం, గతంలో గ్రామాల్లో చేసిన పనులకు బిల్లులు రాకపోవడంతో కొందరు సర్పంచ్‌లు బిఆర్‌ఎస్ పాలనలో ఆత్మహత్యలకు పాల్పడ్డ సంఘటనలు తెలిసిందే. సమాజంలో 60 శాతం పైగా ఉన్న బీసీ వర్గాలకు గత బీఆర్‌ఎస్ పది సంవత్సరాల పాలనలో కేవలం 23 శాతం మాత్రమే రిజర్వేషన్లతో పంచాయతి ఎన్నికలు రెండు పర్యాయాలు జరిపించడంతో బీసీ వర్గాలు రాజకీయంగా చాలా నష్టపోతుందని బీసీ సమాజం అంతా రాష్ట్ర ప్రభుత్వంపై గుర్రుమీద ఉన్న విషయం విధితమే. 2023 డిసెంబర్‌కు ముందు సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో బీసీ కుల గణనను చేపడుతామని 42 లేదా 33 శాతం స్థానిక పోరులో రిజర్వేషన్లు కల్పిస్తామని ఓ వైపు మాట ఇవ్వగా ఇప్పట్లో అధికారులు మాత్రం కుల గణన చేపడితే కనీసం ఆరు నెలలు పట్టవచ్చుననే అభిప్రాయాలను ప్రభుత్వానికి చెప్పడంతో రాష్ట్ర ప్రభుత్వం సందిగ్ధంలో పడింది. అసలు స్థానిక ఎన్నికలు ఎప్పుడు ఉంటాయో తెలియని అయోమయ పరిస్థితుల్లో తెలంగాణ రాష్ట్రంలోని ఆయా పార్టీల నేతలు ద్వితీయ శ్రేణి నాయకులు ప్రభుత్వ ద్వంద ప్రకటణలపై బగ్గుమంటున్నాయి. బీసీ వర్గాలు మాత్రం తమకు అన్యాయం జరుగుతుందని కుల గణణ చేపట్టాలని ముక్తకంఠంతో ప్రభుత్వానికి ఒత్తిడి చేస్తున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం స్థానిక పంచాయతీ పోరుపై స్పష్టత ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర ప్రజలు కోరుతున్నారు. మరి ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాల్సిందే.

# రామప్ప శిల్ప కళావైభవం అద్భుతమన్న

## మంత్రి జూపల్లి కృష్ణారావు

## లక్నవరంలో పర్యాటకులకి మెరుగైన సౌకర్యాలకు కృషి చేస్తామన్న మంత్రి సీతక్క

**ములుగు జిల్లా, ఆగస్టు 20 ప్రభాతవార్త :**

ములుగు జిల్లాలోని పర్యాటక ప్రాంతాలతో పాటు రాష్ట్రంలోని అన్ని పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులను కేటాయిస్తుందని, జిల్లాలోని కాకతీయుల కట్టడాలు అన్ని వర్గాల ప్రజలను ఆకట్టుకుంటున్నాయని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. రానున్న రోజులలో ములుగు జిల్లా పర్యాటక ప్రాంతంగా మారిపోతుందని అభిప్రాయపడ్డారు.

మంగళవారం రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ-శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజులతో కలిసి వెంకటాపూర్ మండలంలోని ప్రపంచ ప్రసిద్ధిగాంచిన శ్రీ రామలింగేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మంత్రికి పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికి వేద ఆశీర్వచనం చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ఎనిమిది వందల సంవత్సరాల క్రితం నిర్మించిన రామప్ప ఆలయం నేటికి చెక్కు చెదరకుండా ఉందని, అప్పటి కాకతీయుల మేదస్సుతో భారీ రాయిని వినియోగించి శిల్పాలను చెక్కి అద్భుతంగా మలిచారని ఇలాంటి కట్టడాలు నేటి సమయంలో కట్టడం ఎవరి తరం కాదన్నారు. ఈ ప్రాంతంలో పర్యటించే పర్యాటకులకు కనీస వసతులు కల్పించాలన్న ఉద్దేశ్యంతో చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇక్కడి పర్యాటక ప్రాంతాలను జాతీయ అంతర్జాతీయ గుర్తింపు పొందడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

**పర్యాటకాల ఖిల్లా.. ములుగు జిల్లా మంత్రి సీతక్క...**

మంత్రి సీతక్క మాట్లాడుతూ 90 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టాలని జిల్లా యంత్రాంగం ద్వారా మంత్రికి నివేదిక సమర్పించడం జరిగిందని, 14 సంవత్సరాల క్రితం లక్నవరంలో ఉయ్యాల వంతెన ఏర్పాటు చేయడంతో పర్యాటకులను అత్యధికంగా ఆకర్షిస్తుందని అదే తరఖాలో రామప్ప సరస్సులో ఉయ్యాల వంతెన ఏర్పాటు చేయాలని మంత్రిని కోరారు. రామప్ప ప్రాంతంలో ప్రసాద్ పథకం ద్వారా పనులు కొనసాగుతున్నాయని, గోదావరి పరివాహక ప్రాంతాలలో ప్రతేక్య ఏర్పాటు చేస్తే పర్యాటకులను ఆకర్షించే అవకాశం ఉందని అన్నారు. జిల్లాలోని రామప్ప, లక్కవరం సరస్సులు ఉండగా, మేడారంలోని శ్రీ సమ్మక్కసారలమ్మ ప్రాంతంలో స్మృతి వనం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని వివరించారు. రామప్పలో పర్యాటకులకు అన్ని వసతులు కల్పించడంతో పాటు రిజర్వాయర్‌ను అన్ని హంగులతో అభివృద్ధి చేస్తామని అన్నారు. ములుగు జిల్లాల్లో అందమైన అడవులు, పర్యాటక ప్రాంతాలు, జలపాతాలు, గోదావరి పరివాహక ప్రాంతాల చుట్టూ ఉన్న కట్టడాలను మరింత అభివృద్ధి చేసి పర్యాటకులను ఆకర్షించే విధంగా పర్యాటక శాఖను అద్భుతంగా తీర్చిదిద్దుతామని అన్నారు

**లక్కవరంలో పర్యాటకులకి మెరుగైన సౌకర్యాలకు కృషి..**

గోవిందరావుపేట మండలం బస్సాపూర్ గ్రామంలోని లక్కవరం చెరువును రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, నీటి సరఫరా శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్కతో కలిసి సందర్శించి, బోటింగ్ చేశారు. లక్కవరం ఐలాండ్‌లోని ఉడెన్ కాటేజీలను పరిశీలించారు. పర్యాటకుల వసతుల గురించి అధికారులు మంత్రికి వివరించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ పర్యాటకులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పనకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ అభివృద్ధి సంస్థ ఛైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, పర్యాటక శాఖ అభివృద్ధి సంస్థ ఎండి ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్., ఎస్పీ శబరీష్, డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్, ఆర్డీఓ కే.సత్యపాల్ రెడ్డి, కేంద్ర, రాష్ట్ర పురావస్తు శాఖ అధికారులు, జిల్లా మండల అధికారులు పాల్గొన్నారు.





# గూడూరులో రాజీవ్‌గాంధీ జయంతి

*గూడూరు, ఆగస్టు 20, ప్రభాతవార్త*

కాంగ్రెస్‌పార్టీ మండలశాఖ ఆధ్వర్యంలో దివంగత భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను మంగళవారం గూడూరులో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అతి పిన్న వయసులోనే దేశ ప్రధాని పదవిని చేపటిన్ట వ్యక్తిగా రాజీవ్‌గాంధీ దేశానికి అందించిన సేవలను ఈ సందర్భంగా నాయకులు కొనియాడారు. దేశంలో ఐటి రంగాన్ని పరిచయం చేసిన ఘనత రాజీవ్‌గాంధీకే దక్కుతుందన్నారు. సమాచార విప్లవ పితామహుడిగా రాజీవ్‌గాంధీకి దేశంలో పేరుందని, విదేశి విధానంలో చురుకైన పాత్ర పోషించాడన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల



అధ్యక్షుడు చిట్టె వెంకటేశ్వర్లు, వర్కింగ్ ప్రసిడెంట్ బీరం శ్రీపాల్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి వాంకుడోతు కొమ్మాలు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బొల్లికొండ మధులతో పాటు నాయకులు యాకయ్య, శంకర్, లక్ష్మీనారాయణ, శ్రీను, రమేష్, నాగరాజు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.




# జర్నలిస్టుల సమస్యల పరిష్కారంకై ఐజెయు కృషి

## టియుడబ్ల్యుజె జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్

*గూడూరు, ఆగస్టు 20, ప్రభాతవార్త*



జిల్లాలోని జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కొరకు టియుడబ్ల్యుజె(ఐజెయు) కృషి చేస్తున్నదని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు చిత్తనూరి శ్రీనివాస్ అన్నారు. గూడూరు, కొత్తగూడ మండలాల్లో మంగళవారం జిల్లా కార్యదర్శి గాడిపెల్లి శ్రీహరి, స్టేట్‌కౌన్సిల్ సభ్యుడు గంధసిరి రవిలతో కలిసి పర్యటించారు. తొలుత గూడూరు మండల టియుడబ్ల్యుజె మండల కార్యవర్గ సమావేశంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ జర్నలిస్టులు ఐకమత్యంగా ఉంటూ సమస్యల పరిష్కారం కొరకు నిర్వహించే కార్యక్రమాలకు కలసి రావాలన్నారు. ప్రధానంగా ఎజెన్సీ ప్రాంతంలోని జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల్లో ఇళ్ల స్థలాల సమస్య పరిష్కారం కావాల్సి ఉందని, త్వరలో అన్ని ఎజెన్సీ మండలాల కమిటీల సంయుక్త ఆధ్వర్యంలో మంత్రి సీతక్కను, జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రాలు అందజేసే కార్యక్రమానికి రూపకల్పన చేయనున్నట్లు తెలిపారు. గూడూరు మండల కమిటీ ఏర్పాటైన అతి స్వల్ప వ్యవధిలోనే ప్రథమ మహాసభ నిర్వహించేందుకు కార్యాచరణకు పూనుకోవడం అభినందనీయమన్నారు. రాష్ట్ర కమిటీ ప్రతినిధులు కూడా ఇందులో భాగస్వాములను చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలోని ఇంకా కొన్ని మండలాల్లో టియుడబ్ల్యుజె కమిటీలు వేయాల్సి ఉందని, త్వరలో అవి కూడా పూర్తి చేస్తామన్నారు. మండల కమిటీ సభ్యులందరూ ఎవరికి వారు తమ భాధ్యతగా ప్రథమ సభను విజయవంతం చేసే దిశగా కృషి చేయాలన్నారు. ఇదిలా ఉండగా కొత్తగూడ కమిటీ ఉపాధ్యక్షుడు గోగు విజయ్‌కుమార్ తండ్రి ఇటీవల మృతి చెందగా అక్కడి కమిటీ అధ్యక్షుడు సల్మాన్‌తో పాటు కమిటీ సభ్యులతో కలిసి విజయ్‌కుమార్ సోదరులను పరామర్శించి బియ్యం, ఆర్థిక సాయమందించినట్లు శ్రీనివాస్ తెలిపారు. మార్గమధ్యంలోని గుంజేడు ముసలమ్మతల్లి ఆలయానికి వెళ్లి అమ్మవారిని దర్శించుకొని మొక్కుకకున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో మండలశాఖ అధ్యక్షుడు గుర్రపు యాకాంబ్రం, జిల్లా ఉపాధ్యక్షులు ముక్తవరం సత్యనారాయణ, కోరె పాపయ్య, కమిటీ ప్రతినిధులు కన్న వెంకటేశ్వర్లు, బోడ రాజు, దేసు నరేష్, కుందూరు కరుణాకర్‌రెడ్డి, భీమగాని యాదగిరి, భూక్య నర్సింహ, గంధసిరి రవీందర్, పానుగంటి అజయ్‌కుమార్, బూర్గు నవనీత్‌కుమార్, సదువాల వీరస్వామి, పొన్నం రాకేష్, బానోతు నర్సింహ, బోడ గణేష్ పాల్గొన్నారు.

# రక్తదానం ఒకరికి ప్రాణదానం చేస్తుంది

## రూరల్ సిఐ సర్వయ్య

*కేసముద్రం, ఆగస్టు 20, ప్రభాతవార్త*



మనం చేసే రక్తదానం ఆపదలో ఉన్న ఓ వ్యక్తికి ప్రాణదానం చేస్తుందని, ప్రాణాపాయ స్థితిలోనే రక్తం యొక్క ప్రాధాన్యత తెలుస్తుందని మహబూబాబాద్ రూరల్ సిఐ సర్వయ్య అన్నారు. కేసముద్రంలోని హరిహర గార్డెన్స్‌లో మంగళవారం లయన్స్‌క్లబ్ మండలశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ రక్తదాన శిబిరం ద్వారా 50 యూనిట్లు రక్తం చేకరించడం, ఆ స్థాయిలో రక్తదానం చేసేందుకు యువకులు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన వారికి సిఐతో పాటు ముఖ్య అతిథుల చేతుల మీదుగా సర్టిఫికెట్లు ప్రధానం చేసారు. లయన్స్‌క్లబ్ సభ్యుడు మడిపెద్ది వెంకటేష్ జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ రక్తదాన శిబిరంలో తహసిల్దార్ దామోదర్, ఎస్ఐ మురళీధర్‌రాజు, క్లబ్ అధ్యక్షుడు మామిడి అశోక్, రెడ్‌క్రాస్ సంస్థ జిల్లా కోషాధికారి ఎం వెంకట్‌రెడ్డి, డాక్టర్ హితిష్‌కుమార్, క్లబ్ ప్రతినిధులు ఆర్ నవీన్‌రెడ్డి, సత్యనారాయణ, యాకాంతంగౌడ్, శ్రీరాములు, యాకుబ్‌రెడ్డి, కృష్ణారెడ్డి, సమ్మిరెడ్డి, కరుణాకర్, ప్రేమ్‌కుమార్, శ్రీహరి, భాస్కర్, నాగేశ్వరచారి, శ్రీకాంత్, అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజిప్రధాని రాజీవ్‌గాంధి జయంతి వేడుకలు

*గార్ల, ఆగస్టు20 ప్రభాతవార్త:*



ఆధునిక భావాలు, నిర్ణయాత్మక శక్తి కలిగి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంగా కలిగిన దేశంగా ప్రపంచంలో సుస్థిరంగా నిలిపిన మాజి ప్రధానమంత్రి భారతరత్న స్వర్గీయ రాజీవ్‌గాంధి జయంతి వేడుకలను మండలంలో మండల కాంగ్రేస్ పార్టి ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రాజీవ్ గాంధి జయంతి సందర్బంగా మంగళవారం మండల కేంద్రంలోని సీతంపేట వెళ్ళే రహదారి మార్గంలో, తిర్లాపురం గ్రామంలో ఉన్న రాజీవ్‌గాంధి విగ్రహాలకి సీనియర్ నాయకులు రావూరి వెంకట్రామయ్య, ఓబిసి సెల్ రాష్ట్ర ఉపాద్యక్షులు ఎడ్ల అప్పయ్య, మండల కాంగ్రేస్ పార్టి వర్కింగ్ ప్రసిడెంట్ తాళ్ళపల్లి కృష్ణగౌడ్, జిల్లా నాయకులు గుండా వెంకటరెడ్డి, మాజీ ఎంపిపి, ముల్కనూరు ఎంపిటిసి మాళోత్ వెంకట్‌లాల్, స్త్రీశక్తి జాతీయ అవార్డు గ్రహిత శంషాద్‌బేగం, రాజీవ్‌గాంధజ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతు అతిపిన్న వయస్సులోనే దేశప్రధానిగా బాధ్యతలు చేపట్టి దేశాన్ని సంకేతిక, ఇంటర్‌నెట్, అన్ని రంగాల్లో అభివృద్దికి కృషిచేసి 21వ శతాబ్దంలోకి దేశాన్ని తీసికెళ్ళి దేశప్రజల మన్ననలు పొంది స్థిరస్థాయిలో నిలిచిన మహనీయుడని అన్నారు. పేదరిక, నిరుద్యోగ నిర్మూలన కోసం ఎన్నోసంస్కరణలు చేపట్టి చేసిన కృషి భారతజాతి ఎన్నటికి మరువబోమని అన్నారు. అంతేకాకుండా ఆనాడు కాంగ్రేస్ అద్యక్షుడిగా పార్టి బాధ్యతలను తన భుజస్కందాలపై వేసుకొని సామర్ధ్యాన్ని, సమన్వయ స్పూర్తితో పార్టి బలోపేతానికి ఎంతగానో కృషి చేశారని పెర్కొన్నారు. ఈకార్యక్రమంలో పార్టి సీనియర్ నాయకులు, మాజీఎంపిపి బాణోత్ అర్జున, కొనకంచి రామకృష్ణ, కొనతం సత్యనారాయణరెడ్డి, రావూరి మోహన్‌రావు, నాయకులు దీకొండరాము, జర్పుల పృధ్వీరాజ్‌నాయక్, బాణోత్ హథీరాంనాయక్, యూత్ నాయకులు యాకూబ్‌పాష, వెంకటేష్, పిల్లలమర్రి వీరస్వామి, వీరునాయక్, భూక్యనందు, రాముడు, ఎం.రాముడు, బి.పాండుకుమార్, మెకానిక్‌పాష, బాణోత్ రమేష్, గుగులోత్ రమేష్, ముత్తయ్య, తదితరులున్నారు.

# నేటి బంద్‌కు సహకరించాలి

*గూడూరు, ఆగస్టు 20, ప్రభాతవార్త*

దళిత సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 21న చేపడుతున్న దేశ వ్యాప్త బంద్‌ను మహబూబాబాద్ జిల్లాలో విజయవంతం చేసేందుకు అన్ని వర్గాలు సహకరించాలని మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జం రమేష్ విజ్ఞప్తి చేసారు. బంద్ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా విద్యా సంస్థలు, వ్యాపార, పారిశ్రామిక సంస్థలు, ఆర్టీసి కార్మికులు, ఆటో డ్రైవర్లు, చిరు వ్యాపారులు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొని సహకరించాలని కోరారు.

# నేల రాలిన మక్క పంట పరిశీలన

*కొత్తగూడ ఆగస్టు 20 ప్రభాతవార్త*



మండంలోని రేణ్యతండాలో ఆదివారం రాత్రి గాలివాన బభత్సానికి మొక్కజొన్న పూర్తిగా దెబ్బతినడంతో సాధిరెడ్డిపల్లి క్లస్టర్ వ్యవసాయ విస్తీరణ అధికారి ఎ అరవింద్ పరిశీలించడం జరిగిందని అన్నారు. పంట నష్టపోయిన రైతుల వ్యవసాయ క్షేత్రాలను సందిర్శించి వివరాలను నమోదు చేయడం జరిగిందని అన్నారు.

# పెండింగ్ లో ఉన్న రోడ్ల పనులు పూర్తి చేయాలి

*కొత్తగూడ ఆగస్టు 20 ప్రభాతవార్త*



మండలంలో పెండింగ్లో ఉన్న రహదారులు పనులను త్వరతిగతిన పూర్తిచేయాలని బిజేపి జిల్లా నాయకులు వాసం సారయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలో అసంపూర్తిగా ఉన్న పలురోడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో రోడ్ల స్థితి అతి దారుణంగా ఉందని మంజూరు అయిన పనులు కొంత మేరకే చేసి చేతులు దులుపుకున్నారని ఆరోపించారు. ఆధికారులు స్పందించి పూర్తిస్థాయిలో రహదారుల పనులు చేపట్టాలని కోరారు. అంతే కాకుండా మండల కేంద్రం నుండి మహబూబాబాద్ జిల్లా కు వెళ్లే రహదారి, మరియు నర్సంపేట పట్టణానికి వెళ్లే రహదారులను డబుల్ రోడ్డు వేయాలని డిమాండ్ చేశారు. మంత్రి సీతక్క చొరువ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజేపి సీనియర్ నాయకులు జాడి సారయ్య, వాసం మునిందర్, శిరబోయిన యాకయ్య, బానోత్ హరిలాల్, శరత్ ూ పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టి పూర్వవైభవానికి ఐక్యంగా కృషి చేయాలి

*గార్ల, ఆగస్టు20 ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టి పూర్వవైభవానికి మండల గ్రామస్థాయి నుండి పార్టి బలోపేతానికి ప్రతిఒక్కరం సమన్వయంతో ఐక్యంగా కృషి చేయాలని ఉమ్మడి రాష్ట్రంలో పార్టి వ్యవస్థాపకులు, మాజీముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు వీరఅభిమాని, పార్టి సీనియర్ నాయకులు మేడేపల్లి దశరథ్ కోరారు. తెలుగుదేశం పార్టి వ్యవస్థాపక సభ్యుడిగా 1982 నుండి పార్టిలో కొనసాగుతు, ఆనాడు మాజీముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు పటేల్ పట్వారీ వ్యవస్థను రద్దుచేసి నిరుపేదల కోసం చౌకదుకాణాలలో 2రూపాయలకే కిలోబియ్యం, చేనేత చీరలు ఎన్నోసంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజల హృదయాల్లో నిలిచిపోయిన మహనీయుడు ఎన్‌టిఆర్ అని అన్నారు. టిడిపి మద్దతుతోనే రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టి ప్రభుత్వం ఏర్పాట చేయడం జరిగిన విషయం మరవవద్దని, మండల కేంద్రంలోని పార్టి కార్యాలయాన్ని పరిశుభ్రపరిచి పార్టి బలోపేతానికి కృషి చేస్తు స్థానిక ఎన్నికల్లో పార్టి సుస్థీర స్థానాలను నిలుపుకొనుటకు అందరం కలిసి పాటుపడుదామని మండల సీనియర్ నాయకులను కోరారు.

# కోటగుళ్ల అభివృద్ధికి ప్రభుత్వం నిధులు కేటాయించాలి

**-ఆలయ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో వినతి**

**-మంత్రులకు, ఎంపీ ఎమ్మెల్యేలకు ఘన సన్మానం**



గణపురం, ఆగస్టు 20, (ప్రభాతవార్త)
గణపసముద్రం సరస్సుతో పాటు గణపేశ్వరాలయం కోటగుళ్ల అభివృద్ధికి నిధులు కేటాయించాలని మంత్రులు జూపల్లి కృష్ణారావు మంత్రి సీతక్కలతో పాటు ఎంపీ కడియం కావ్య భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజులకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆలయ చిత్రపటాలను వారికి బహుకరించారు. ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం నిధులు కేటాయించాలని వారిని విజ్ఞప్తి చేశారు. కోటగుళ్ల పరిరక్షణ కమిటీ వినతికి వారు సానుకూలంగా స్పందించి త్వరలో ఆలయ పునర్నిర్మాణానికి, గణపసముద్రం సరస్సు అభివృద్ధికి నిధులు కేటాయించేందుకు జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆధ్వర్యంలో సమీక్ష నిర్వహిస్తామని హామీ ఇచ్చారు.

## వసీంఖాన్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

చిట్యాల, ఆగస్టు 20, (ప్రభాతవార్త)



సూర్యాపేట ప్రభుత్వ హాస్పిటల్‌లో కంప్యూటర్ ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్న వసీంఖాన్ ఆదివారం ఆత్మహత్య చేసుకొని మృతి చెందడని కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం మండల కేంద్రంలోని సివిల్ ఆస్పత్రి ఉద్యోగులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కటుకూరి నరేందర్ మాట్లాడుతూ గత మూడు నెలలుగా ప్రభుత్వం వేతనాలు అందించకపోవడం మూలంగా పూట గడవక వసీం ఖాన్ అనే ఉద్యోగి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఆరోపించారు. వసీంఖాన్ కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలిచి, అతని కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇప్పించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగులందరికి ప్రతినెల 5వ తేదినా వేతనాలు చెల్లించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగులు డాక్టర్ వివేక్, హెడ్ నర్స్ విజయకుమారి, రాష్ట్ర కార్యదర్శి కిషోర్, కవిత, రాజమౌళి, కృష్ణ, స్వామి, రమణ, కోమల, రాజేష్, రాజన్న, స్టాఫ్ నర్సులు సిబ్బంది పాల్గొన్నారు.

## భారత్ బంద్‌ను విజయవంతం చేయాలి

**-మాల మహానాడు జిల్లా యూత్ అధ్యక్షుడు భామండ్లపెల్లి అశోక్**

భూపాలపల్లి రూరల్, ఆగస్టు 20, (ప్రభాతవార్త)



ఎస్సీ ఉప వర్గీకరణ చేసుకునే వెసులుబాటును రాష్ట్రాలు కల్పిస్తూ ఆగస్టు 1న సుప్రీంకోర్టు ఏడుగురి ధర్మాసనం ఇచ్చిన తీర్పును నిరసిస్తూ కోర్టు నిర్ణయాలలో రాజకీయ జోక్యంను వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా ఉన్న దళిత సంఘాల భారత్ బంద్ పిలుపు మేరకు ఆగస్టు 21న జరిగే బందుకు వ్యాపార వాణిజ్య రంగాలు మరియు విద్యా సంస్థలు, కార్మిక సంఘాలు, ప్రైవేట్ ఉద్యోగస్తులు సహకరించాలని ఈ సందర్భంగా మాల మహానాడు జయశంకర్ భూపాలపల్లి జిల్లా యూత్ అధ్యక్షులు భామండ్లపెల్లి అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు.

## విద్యుత్ లైన్ ఇన్స్పెక్టర్‌గా పెద్దపల్లి మహేష్

కాటారం, ఆగస్టు 20, (ప్రభాతవార్త)



కాటారం మండలకేంద్రంలోని ఆదర్శనగర్ కాలనీకి చెందిన పెద్దపల్లి మహేష్ విద్యుత్ శాఖలో గత 23సంవత్సరాల నుండి విధులు నిర్వహిస్తున్నడు. లైన్‌మెన్ హోదా నుండి లైన్ ఇన్స్పెక్టర్ హోదాకి పదోన్నతి పొందాడు. ఈమేరకు సోమవారం సంబంధిత అధికారుల నుండి ఆర్డర్ కాపీ తీసుకొని పలిమెల మండలంలో రిపోర్ట్ చేసినట్లు తెలిపారు. దీంతో ఆదర్శనగర్ కాలనీ వాసులు మహేష్‌ను అభినందిస్తు శుభాకాంక్షలు తెలియజేశారు.

## గురుకుల ఆశ్రమ పాఠశాలల్లో వైద్య ఆరోగ్య శిబిరాలు

**-వ్యక్తిగత పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన**

కాటారం, ఆగస్టు 20, (ప్రభాతవార్త)



కాటారం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలో గల బాలికల గురుకుల పాఠశాలలో ఉచిత ఆరోగ్య వైద్య శిబిరాలు, ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాలలో డ్రైడేలు, ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని కల్పించారు. టిటిడబ్ల్యుఏహెచ్ఎస్ మేడిపల్లి, టిటిడబ్ల్యుయుఆర్‌జేసీ కాటారం గురుకుల బాలికల ఆశ్రమ పాఠశాలలో స్థానిక వైద్యాధికారిణీ డాక్టర్ మంతెన మౌనిక ఆధ్వర్యంలో బాలికలకు ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాలు నిర్వహించారు. శిబిరాలలో బాలికలకు ఆరోగ్య పరీక్షలలో జ్వరపరీక్షలు, కంటి పరీక్షలు, రక్తహీనత పరీక్షలు నిర్వహించి బాలికలకు మందులు పంపిణీ చేశారు. డాక్టర్ మౌనిక బాలికలకు వ్యక్తిగత పరిశుభ్రత గురించి హ్యాండ్ వాష్ల గురించి అవగాహన కల్పించారు. దోమల దినోత్సవం సందర్భంగా కాటారం, గారెపల్లితో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో డ్రైడే నిర్వహించారు. దోమల వలన కలిగే వ్యాధుల గురించి తెలియజేశారు. దోమను చూస్తే చిన్నగా 2:5మిల్లీ గ్రాములే ఉంటుందని కానీ కుడితే మాత్రం ప్రాణాలే పోతాయన్నారు. దోమల వలన వచ్చే వ్యాధుల గురించి రోనాల్డ్‌రస్ ఆగష్టు 20 1897లో ఆడ అనాఫిలిస్ దోమ కుడితే మలేరియా జ్వరం వస్తుందని కనుక్కున్నట్లు తెలిపారు. డెంగ్యూ జ్వరం ఎడిస్ ఈజిప్టై దోమల వలన వస్తుందని, చికెన్ గున్యా జ్వరం కూడా దోమల వలను వస్తుందని, అన్ని రకాల దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నుండి మనం రక్షింపబడాలంటే ఒకటే మార్గం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మన ఇంటిచుట్టూ ఉన్నటువంటి పరిసరాలు కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని, క్రమం తప్పకుండా వారానికి రెండు రోజులు శుక్రవారం, మంగళవారం డ్రైడేలు పాటించాలనే అవగాహనతో ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. జ్వరం వచ్చిన వెంటనే ఆరోగ్య కార్యకర్తలు గానీ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సంప్రదించాలని, దోమ లార్వాను నిర్మూలిద్దాం, దోమలు పుట్టకుండా చేద్దాం అని దోమల ద్వారా వచ్చే వ్యాధులను నివారిద్దాం అని డాక్టర్ మౌనిక ప్రజలకు అవగాహన కల్పించారు. ఆరోగ్య శిబిరాలలో డాక్టర్ మౌనిక, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నిర్మల, ఆరోగ్య విస్తరణాధికారి తిరుపతి రెడ్డి, ఎంఎల్‌హెచ్‌పిలు తిరుపతి, గీత, ప్రియాంక, ఆప్తాలమిక్ ఆఫీసర్ టి.సత్యనారాయణ, ఆర్‌బిఎస్‌కె వైద్య సిబ్బంది డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ సుజాత,, హెల్త్ అసిస్టెంట్లు కాపర్తి రాజు, తేజావత్ సమ్మయ్య, ఏఎన్ఎంలు లక్ష్మి, మనోరమ,జమున, శ్యామల, ఆశాలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పొంచి ఉన్న ప్రమాదం..

**-విద్యుత్ అధికారులు జర పట్టించుకోండి..!**

మహాముత్తారం, ఆగష్టు 20, (ప్రభాతవార్త)



మహాముత్తారం మండలంలోని బోర్లగూడెం గ్రామంలో మినీ ట్రాన్స్‌ఫార్మర్ విద్యుత్ ఫీడర్ కింది భాగంలో బిగించడంతో ప్రమాదం పొంచి ఉంది. రోడ్డుకు ఆనుకొని ఉండడంతో ప్రయాణీకులకు, ప్రజలకు, మూగజీవాలు ప్రమాదాల భారినపడే అవకాశం నెలకొని ఉందని గ్రామస్తులు తెలిపారు. కావున విద్యుత్ అధికారులు వెంటనే స్పందించి విద్యుత్ ఫీడర్‌ను విద్యుత్ స్థంభంపై బిగించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.




కాటారం,కాళేశ్వరం, మల్హర్‌రావు, మహాముత్తారం

## కాటారంలో బంద్ విజయవంతం

**-బంద్‌కు సహకరించిన వారికి కృతజ్ఞతలు**

**-బిజెపి మండల అధ్యక్షుడు బండం మల్లారెడ్డి**

కాటారం, ఆగష్టు 20, (ప్రభాతవార్త)




బంగ్లాదేశ్‌లో ఉన్న మైనార్టీ హిందువులపై మరణకాండకు వ్యతిరేఖంగా మంగళవారం బిజెపి కాటారం మండల శాఖ ఆధ్వర్యంలో బంద్‌కు పిలుపునిచ్చారు. ఇట్టి బంద్‌కు కాటారం మండలకేంద్రంలోని వ్యాపార, వాణిజ్య సముదాయాలు, విద్యాసంస్థలు, కూరగాయలు, పండ్ల దుకాణాలతో పాటు ఇతరత్రా అన్ని షాపులు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొని సహకరించాయి. దీంతో కాటారంలో సంపూర్ణ బంద్ ఏర్పడింది. ఈసందర్భంగా బిజెపి కాటారం మండల అధ్యక్షుడు బండం మల్లారెడ్డి ఆధ్వర్యంలో బంగ్లాదేశ్‌లో హిందువులపై దహనఖండకు వ్యతిరేఖంగా అంబేద్కర్ సెంటర్‌లో బిజెపి శ్రేణులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం జిల్లా నాయకులు బొమ్మన భాస్కర్ రెడ్డి, దుర్గం తిరుపతి మాట్లాడుతూ..బంగ్లాదేశ్‌లో హిందువులపై జరిగిన మరణకాండను పూర్తిగా ఖండించడం జరుగుతుందన్నారు. అలాగే కాంగ్రెస్ నాయకులు హిందువులకు మద్దతుగా మాట్లాడకపోవడంపై కాంగ్రెస్ కపటనాటకాన్ని హిందువులు గ్రహించాలన్నారు. హిందువులు నిజాన్ని గ్రహించి హిందువులంతా ఐక్యతగా ఉండాలని అన్నారు. బంద్‌కు సహకరించిన అన్ని వ్యాపార వాణిజ్య వర్గాలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు బండం మల్లారెడ్డి, జిల్లా నాయకులు బొమ్మన భాస్కర్ రెడ్డి, దుర్గం తిరుపతి, బిజెపి మండల నాయకులు జిల్లా శ్రీశైలం, మంత్రి సునీల్, బొంతల రవీందర్, బొడ్డు శివ, పాడి నరేష్, కంకణాల మల్లారెడ్డి, వేముల లింగయ్య, దోలి అర్జయ్య, బొడ్డు ఆశయ్య, చీర్ల బాపురెడ్డి, చీర్ల తిరుపతి రెడ్డి, గోగుల రాజేష్, గాలి సారయ్య, నీలాల అరుణ్, ఆత్మకూరి రమేష్, పెంట మధు, వేముల రాధాకృష్ణ, ఆత్మూరి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి భారత్ బంద్‌ను విజయవంతం చేయండి

**-దాసరి దశరథం, భూపెల్లి రాజు పిలుపు**

కాటారం, ఆగష్టు 20, (ప్రభాతవార్త)



ఎస్సీ వర్గీకరణను నిరసిస్తూ నేడు జరిగే భారత్ బంద్‌ను వజయవంతం చేయాలని మాల మహానాడు సీనియర్ రాష్ట్ర నాయకులు దాసరి దశరథం,, జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు భూపెల్లి రాజు మంగళవారం పిలుపునిచ్చారు. సుప్రీంకోర్టు శాస్త్రీయత లేకుండా ఇష్టానుసారంగా వర్గీకరణపై తీర్పు చెప్పడం, ఉపవర్గీకరణ చేసే వెసులుబాటును రాష్ట్రాలకు కలిగించడానికి తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇట్టి బంద్‌కు మాల కులాలు, మాల ఉపకులాలు, వివిధ పార్టీలలో ఉన్న రాజకీయ నాయకులు, విద్య, వాణిజ్య రంగాలు భారత్ బంద్‌ను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సంకె రామ్మూర్తి, అరిగల అశోక్, భూపెల్లి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## తరతరాల అణచివేతను ఎదురించాలి

### -ఐఎల్‌పీఏ నాయకులు సాయిని నరేందర్

*జనగామ టౌన్, ఆగస్టు 20 ప్రభాతవార్త :*



సమాజ హితం కోసం తరతరాలుగా సేవచేస్తున్న బీసీలను ఈ దేశ పాలకులు అన్నిరంగాల్లో అణచి వేస్తున్నారని ఇండియన్ లీగల్ ప్రొఫెసనల్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు సాయిని నరేందర్ అన్నారు. జనగామ జిల్లాకేంద్రంలోని జిల్లా కోర్టు బార్ అసోసియేషన్‌లో జనగామ బార్ అధ్యక్షులు ఎలగందుల చంద్రరుషి అధ్యక్షతన మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన సదస్సు వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీసీ సమస్యలపై ఈనెల 25న హైదరాబాద్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ ఫైన్‌ఆర్ట్స్ ఆడిటోరియంలో జరుగు ఓబీసీ న్యాయవాదుల రాష్ట్ర సదస్సులో న్యాయవాదులు పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ కోసం తెలంగాణ న్యాయవాదులు పోరాటం చేసినట్లుగా బీసీల విముక్తికోసం బీసీ న్యాయవాదులు పోరాడాలని పిలుపునిచ్చారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు చంద్రరుషి మాట్లాడుతూ బీసీ సమాజాన్ని చైతన్యం చేసి హక్కుల సాధనకోసం దేశంలోనే మొదటిసారి జరుగుతున్న ఓబీసీ న్యాయవాదుల సదస్సుకు న్యాయవాదులు పెద్దఎత్తున హాజరు కావాలని విజ్ఞప్తిచేశారు. కార్యక్రమంలో ఐఎల్‌పీఏ రాష్ట్ర నాయకులు మాధవకృష్ణ, సిక్కొల్ల భిక్షమయ్య, పూస మల్లేశ్, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నక్క సిద్దులు, ఉపాధ్యక్షులు బాలకిషన్, కోశాధికారి చెరకు చంద్రశేఖర్, క్రీడాకార్యదర్శి పసునూరి మురళి, ఇసి మెంబర్ మధుసూదన్, న్యాయవాదులు మంచాల రవీందర్, గాజుల రవీందర్, సిద్దిరాములు, హరీష్, స్వప్న, జ్యోత్స్న, ఉమాదేవి, నరసింహ, రవికుమార్, పానుగంటి శ్రీనివాస్, కోటశంకర్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## సీతంపేటలో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

*హసన్ పర్తి, ఆగస్టు 20, ప్రభాతవార్త:*



భారతదేశ మాజీ ప్రధానమంత్రి దివంగత నేత రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను హసన్ పర్తి మండలంలోని సీతంపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఘనంగా నిర్వహించుకున్నారు. గ్రామంలో ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, మండల పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తంగళ్ళపల్లి తిరుపతి మాట్లాడుతూ.. నేతి భారతదేశ అభివృద్ధి ముఖచిత్రాన్ని 35 సంత్సరాల క్రితమే ఊహించి ప్రణాళికలు రచించిన గొప్ప మేధావి రాజీవ్ గాంధీ అని కొనియాడారు. గ్రామ పార్టీ అధ్యక్షుడు జాడి రాజీవ్ గాంధీ, పిఎసిఎస్ మాజీ చైర్మన్ తోకల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో హసన్ పర్తి మాజీ సర్పంచ్ పుల్లా రవీందర్, మాజీ ఉపసర్పంచ్ బల్సుకురి శ్రీనివాస్, యూత్ నాయకులు సౌరం చరణ్ తేజ్, జగన్, పెంబర్తి మాజీ సర్పంచ్ జోరిక పూల, రామంచ దయాకర్, స్వాతి, చిర్ల విజయ్ కుమార్, బొక్క సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలకు కాలుతున్న ట్రాన్స్ ఫార్మర్లు

*ప్రభాతవార్త ఎల్కతుర్తి:*



మండలంలోని దామెర గ్రామములో మంగళవారం రాత్రి భారీ వర్షానికి కేపసిటర్ 15కేవీ కాలుచుండగా గ్రామానికి చెందిన జూనియర్ లైన్మెన్ హెల్పర్ చీర్లంచ సతీష్ వృత్తిలో భాగంగా ప్రమాదం అంచునా ఉన్న లెక్కచేయకుండా మరమ్మతులు చేపట్టి ఔరా అనిపించుకున్నారరు. వర్షంలో కూడా వారి పనితనాన్ని మెచ్చుకొని గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ అధికారుల పనితనం కత్తిమీద సామే అయినా చెయ్యక తప్పదు. లైన్మెన్ బాలరాజు, చిర్లంచ సతీష్, కారట్లపల్లి గణేష్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ వర్షకాలమును దృష్టిలో ఉంచుకొని ప్రతి పోలుకు బుగ్గాలు ఏర్పాటు చెయ్యాలని ప్రజలు, యువకులు పత్రిక ద్వారా సంబంధిత అధికారులకు తెలియజేశారు.

## సీఐని కలిసిన ప్రెస్ క్లబ్ సభ్యులు

*హసన్ పర్తి, ఆగస్టు 20, ప్రభాతవార్త:*



హసన్ పర్తి మండల మీడియా పాయింట్(ప్రెస్ క్లబ) నూతన కమిటీ మంగళవారం స్థానిక సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వంటే చేరాలును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సిఐ చేరాలు ప్రెస్ క్లబ్ సభ్యులతో సుమారు గంటసేపు మండలంలోని వివిధ గ్రామాల పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా మండలంలో నిర్వహిస్తున్న మత్తు పదార్థాల విక్రయం, యువత చెడు మార్గంలో ప్రయాణించకుండా నిరోధించడంలో పాత్రికేయులు సహకరించాలని కోరారు. సమాజంలో చెడు ఏ రూపంలో ఉన్న తొలగించుటకు పోలీస్ వ్యవస్థ ఎప్పుడు ముందు వరుసలో ఉంటుందని, అందుకే ఏ సమయంలోనైనా తమ విధులను వినియోగించుకోవాలని ఆయన సూచించారు. సీఐని కలిసిన వారిలో మీడియా పాయింట్ అధ్యక్షుడు ఎలుక రాజు సదానందం, ప్రధాన కార్యదర్శి గోలే రవీందర్, కోశాధికారి తాళ్లపల్లి సాయికుమార్, కార్యవర్గ సభ్యులు కనుకుంట్ల సతీష్, గడ్డం సంపత్, కాందారి అనిల్ ఉన్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

*హసన్ పర్తి, ఆగస్టు 20, ప్రభాతవార్త:*

హసన్ పర్తి మండలంలోని సిద్దాపురం గ్రామానికి చెందిన బొక్క చిరంజీవి(30) ఎంజీఎంలో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందినట్లు స్థానిక ఎస్సై దేవేందర్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం సిద్దాపురం గ్రామానికి చెందిన బొక్క చిరంజీవి, దేవన్నపేటకు చెందిన రాధికను వివాహం చేసుకున్న తర్వాత వారికి ఇద్దరు కుమారులు కలిగారు. అనంతరం చిరంజీవి తాగుడుకు బానిస కావడంతో కుటుంబంలో గొడవలు మొదలయ్యాయి. దాంతో రాధిక తన పుట్టినిల్లు అయిన దేవన్నపేటకు చేరుకుంది. దీంతో మానసికంగా మరింత కలత చెందిన చిరంజీవి ఈనెల 12న తన ఇంటి వద్ద ఉన్న గడ్డి మందును తాగడంతో ప్రాణాపాయస్థితిలోనికి వెళ్ళాడు. చిరంజీవి కుటుంబ సభ్యులు హుటాహుటిన నగరంలోని ఎంజీఎం ఆసుపత్రిలో చేర్చారు. చికిత్స పొందుతున్న చిరంజీవి సోమవారం మృతి చెందినట్లు సిఐ దేవేందర్ తెలిపారు.

## సొసైటిలో ఖాతా లేదు

### అప్పు తీసుకున్నట్లు రిజిస్టర్‌లో ఉంది

### -ఈ సంఘటనతో హవాక్కయిన రైతు

*నల్లబెల్లి, ఆగస్టు 20, ప్రభాతవార్త*



నల్లబెల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో తన భార్యకు సభ్యత్వం ఖాతా లేదని అయినప్పటికి ఆమె పేరుతో అప్పు ఉండటాన్ని గమణించిన రైతు హవాక్కయిన సంఘటన మండలంలోని మామిండ్ల వీరయ్యపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. బాధిత రైతు కథనం ప్రకారం గ్రామానికి చెందిన అనుముల కుమారస్వామి భార్య అనుముల రమ పేరుతో నల్లబెల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సభ్యత్వం, ఖాతా లేనప్పటికి ఆమె పేరుతో గత నాలుగు సంవత్సరాల క్రితం అప్పు తీసుకున్నట్లు ఉండటంతో పాటు ప్రస్తుతం రూపాయలు 1,30,896 ఉన్నట్లుగా కనిపించడంతో ఆ బాధిత రైతులు హవాక్కయ్యారు. దీనిపై సంబంధిత సహకార సంఘం కార్యాలయానికి వెళ్లి సిబ్బందిని అడిగితే స్పందించక పోవడం బాదాకరమని ఆ రైతు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అప్పుతో పాటు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం అందించిన రుణమాఫీ సైతం అందకపోవడంపై బాధిత దంపతులు ఆందోళనకు గురయ్యారు. దీనిపై తక్షణమే సంబంధిత ఉన్నతాధికారులు విచారణ చేపట్టి తమకు న్యాయం చేయడంతో పాటు ఇలాంటి సంఘటనలకు పాల్పడిన సిబ్బందిపై చర్యలు తీసుకొని తమకు రావాల్సిన రుణమాఫీతో పాటు వారి పేరుతో తీసుకున్న అప్పటి రుణాన్ని నేటి వరకు వడ్డీతో సహా చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టి తమలాంటి బాధితుల, రైతుల సమస్యను వెంటనే పరిష్కరించి వారి పేరుతో ఉన్న రుణాలను వారికి చెందే విధంగా చూడాలని బాధిత రైతు దంపతులు కోరారు.




## ప్రశ్నించే తత్వంతో శాస్త్రీయ అభిరుచి సాధ్యం

*ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 20 ప్రభాతవార్త :*



ప్రశ్నించే తత్వంతో శాస్త్రీయ అభిరుచి సాధ్యం అని కేయూ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయ రసాయన శాస్త్ర విభాగ సెమినార్‌హాల్‌లో విభాగ అధిపతి ఆచార్య టి.సవితా జ్యోత్స్న అధ్యక్షతన జనవిజ్ఞాన వేదిక హన్మకొండ కమిటీ, కేయూ రసాయనశాస్త్ర విభాగం సంయుక్తంగా నిర్వహించిన నేషనల్ సైంటిఫిక్ టెంపర్‌డే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులు, పరిశోధకులు, అధ్యాపకులనుద్దేశించి ప్రసంగించారు. కార్యక్రమంలో గౌరవ అతిథి తెలంగాణ జనవిజ్ఞాన వేదికసెక్రటరీ విశ్రాంత ఎన్ఐటీ ఆచార్యులు ఆచార్య కె.లక్ష్మారెడ్డి, జనవిజ్ఞాన వేదిక హన్మకొండ అధ్యక్షులు కె.పురుషోత్తం, సైన్స్ విభాగాల డీన్ ఆచార్య జి.హనుమంతు, కాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బి.సురేష్‌లాల్, పాఠ్యప్రణాళిక అధ్యక్షురాలు ఆచార్య ఎస్.జ్యోతి మాట్లాడారు. కార్యక్రమంలో బోధన బోధనేతర, ఉద్యోగులు, విద్యార్థులచే పర్యావరణ ప్రతిజ్ఞ చేయించారు.

## కేయూ రసాయనశాస్త్ర విభాగ పరిశోధకుడు భూక్య భద్రూ కు డాక్టరేట్

*ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 20 ప్రభాతవార్త :*



కేయూ రసాయనశాస్త్ర విభాగ పరిశోధకుడు భూక్య భద్రూ కు విశ్వవిద్యాలయ ఇన్‌చార్జి పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య మహమ్మద్ ముస్తఫా డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ భద్రు భూక్యా "స్టడీస్ ఆన్ సింథసిస్ అండ్ బయోలాజికల్ యాక్టివిటీస్ ఆఫ్ నోవల్ ఫ్యూజ్డ్ పిరిడైన్ హెటిరోసైకిల్స్ అండ్ డెవలప్‌మెంట్ ఆఫ్ న్యూ సింథటిక్ మెథడాలజీస్" అనే అంశంపై విభాగ ఆచార్యులు ఆచార్య జి.హనుమంతు పర్యవేక్షణలో పూర్తిచేశారు. కొంకపాక గ్రామం, పర్వతగిరి మండలం, వరంగల్ జిల్లాకు చెందిన డాక్టర్ భద్రు ప్రస్తుతం నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో రసాయన శాస్త్ర అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. పలువురు బోధనా బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు డాక్టర్ భద్రు భూక్యను అభినందించారు.

## రాయపర్తిలో ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు

*రాయపర్తి, ఆగస్టు 20 ప్రభాతవార్త :*



మాజీ ప్రధాని, భారతదేశానికి ఐటీని పరిచయం చేసిన మహోన్నతమైన వ్యక్తి స్వర్గీయ రాజీవ్‌గాంధీ అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హమ్యానాయక్ అన్నారు. రాజీవ్‌గాంధీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారతదేశానికి ఐటీని పరిచయం చేసిన మహోన్నతమైన వ్యక్తి స్వర్గీయ రాజీవ్‌గాంధీ అని, అతికొద్ది కాలంలోనైనా రాజీవ్‌గాంధీ సేవలు దేశానికి చిరస్మరనీయ గుర్తింపుగా ఉన్నాయని కొనియాడారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు గబ్బెట బాబు, భూక్య సమ్మయ్య, డీజె శ్రీను, దేదవత రామ, ఉల్లిగనరసయ్య, పాల్వంచ కోటేశ్వర్, కంట రాజు, రాయపర్తి పట్టణ ప్రధాన కార్యదర్శి సోడెపు శ్రీనివాస్, యూత్ అధ్యక్షులు కోతి కళ్యాణ్, పిరాణి ప్రవీణ్ పాల్గొన్నారు.

# కెవిపీఎస్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య పనులు

గ్రామంలోని సమస్యల పరిష్కరించాలి

భూపాల్‌నగర్‌లో వీధి లైట్లు ఏర్పాటు చేయాలి

కేవిపిఎస్ అధ్యక్షులు జన్ను దేవెందర్, నాయకులు

మాడుగుల జగదీష్, కార్యదర్శి జన్ను అన్మమయ్య

**ములుగు, ఆగస్టు 20, ప్రభాతవార్త :** ములుగు మండలంలోని భూపాల్‌నగర్ (పందికుంట) గ్రామంలో కుల వివక్ష పోరాట సంఘం నాయకులు జన్ను దేవెందర్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య చర్యలు తీసుకున్నారు. గ్రామంలో నీరు నిలువ ఉన్న చోట్లను గుర్తించి బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో అనేక సమస్యలు ఉన్నాయని, రోడ్ల వెంట చెత్త ఉండటం, మునిగంటి రమాదేవి ఇంటి నుంది చిన్న రాయమల్లు ఇంటి వరకు సందులో రోడ్డు బాగా లేకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఇండ్ల చుట్టూ బురద నీరు ఉండటంతో దోమలు విపరీతంగా పెరిగి వ్యాధులు ప్రబలుతున్నాయని అన్నారు. కెవిపిఎస్ ఆధ్వర్యంలో భూపాల్ నగర్ గ్రామంలో బ్లీచింగ్ పౌడర్ చల్లడం గానీ మరియు గడ్డి మందు కొట్టడం జరుగుతుందని అన్నారు. కేవిపిఎస్ ఆధ్వర్యంలో గ్రామానికి



ఎంపీఓ వచ్చినప్పటి నుండి 10 సమస్యలు పరిష్కారం అయ్యాయని, ఇంకా మిగిలిపోయిన సమస్యలను కూడా పరిష్కరించాలని ఆయన కోరారు. గ్రామంలో వీధిలైట్లు ఏర్పాటు చేయాలని గ్రామస్థాయి నాయకులు మాడుగుల జగదీష్, కార్యదర్శి జన్ను అన్నమయ్య తెలిపారు. భూపాల్ నగర్ గ్రామంలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# సేవాలాల్ ఉద్యోగుల సంఘం జిల్లా కమిటీ ఎన్నిక

అధ్యక్షులుగా పోరిక సునీల్ కుమార్

ప్రధాన కార్యదర్శిగా కుమార్ పాడియా



**ములుగు, ఆగస్టు 20, ప్రభాతవార్త :** ములుగు జిల్లా కేంద్రంలో సేవాలాల్ ములుగు జిల్లా ఉద్యోగస్తుల కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ములుగు పట్టణానికి చెందిన ఇద్దరు ఉద్యోగస్తులను అధ్యక్ష ప్రధాన కార్యదర్శిగా నియమించారు. జిల్లా అధ్యక్షునిగీ పోరిక సునీల్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా కుమార్ పాడియా లను ఎన్నుకున్నారు. వీరిద్దరికి ఉద్యోగస్తుల సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు అంగోతు రాంబాబు నియామక పత్రం అందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ ఆశయం కోసం సమానత్వం, సమన్యాయం, స్వయంపాలన అనే నినాదంతో గగిరిజనులకు భారత రాజ్యాంగం కల్పించిన హక్కుల మరియు లంబాడీ బంజారా సాంప్రదాయ సంస్కృతి పరిరక్షణే ధ్యేయంగా సామాజిక రాజకీయ పరివర్తకులుగా బహుజనుల మార్గదర్శకులు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ఆశయం కోసం జాతి ఉన్నతి కోసం పాటుపడాలని జాతి కోసం ఎవరైతే కష్టపడతారో తిరిగి జాతి కూడా మనకు తోడు ఉంటుందని, రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల సంఘం అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, గౌరవ అధ్యక్షులు ప్రేమ్ చందర్ నాయక్, రాష్ట్ర కార్యదర్శి భూక్య జంపన్న నాయక్, విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షులు సంతోష్ నాయక్, సేవాలాల్ సేన ములుగు జిల్లా అధ్యక్షులు జరుపుల పవన్ నాయక్, చంటి పాడియా, రమేష్, శ్రీనివాస్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆరోగ్య సంరక్షణ కేంద్రాన్ని పరిశీలించిన డిఎంఅండ్‌హెచ్‌ఓ

*ములుగు, ఆగస్టు 20, ప్రభాతవార్త :*

ప్రతి మహిళల ఆరోగ్య సరంక్షణ కోసం నిర్వహించే ఆరోగ్య మహిళా క్లినిక్ ని వెంకటాపూర్ ను ములుగు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. అల్లెం అప్పయ్య, మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఇప్పటి వరకు వెంకటాపూర్‌లో ఎంత మంది మహిళలను వారిలో నుండి ఎంతమందిని వివిధ ఆరోగ్య సమస్యల కోసం పై ఆసుపత్రులకు రెఫర్ చేశారని డా. రిషితను అడుగగా ఇప్పటి వరకు 4,180 మంది స్త్రీలను పరీక్షించి 145 మందిని జనరల్ ఆసుపత్రికి పంపడం జరిగిందని తెలిపారు. డా. అల్లెం అప్పయ్య మాట్లాడుతూ ఆరోగ్య మహిళా క్లినిక్ వచ్చిన మహిళలతో తమ యొక్క ఆరోగ్య మహిళా క్లినిక్ వచ్చిన మహిళల తో తమ యొక్క ఆరోగ్య సమస్యలను స్త్రీ డాక్టర్‌తో చెప్పుకొని తగిన వైద్యం పొందాల్సిందిగా కోరారు. జిల్లా వ్యాప్తంగా కూడా 16227 మంది స్త్రీలను పరీక్షించి వారిలో 500 పైగా వివిధ స్పెషలిస్ట్ సేవల కోసం ములుగు,



వరంగల్ పంపించడం జరిగిందని తెలియజేశారు. తర్వాత ప్రస్తుతం వర్షాకాలంలో సంభవించే మలేరియా, డెంగ్యూ, పస్కలు, టైఫాయిడ్ వంటి వ్యాధులు రాకుండా ఏ విధంగా పరిరక్షించుకోవాలో కూడా ఓపిక వచ్చిన ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డా. రిషిత, డా. అనిత, స్టాఫ్ నర్స్ మున్నమ్మ, ఏఎన్ఎం లు, ల్యాబ్ టెక్నిషియన్ కృష్ణ మరియు ఆశావర్కర్లు పాల్గొన్నారు.

# మున్నూరుకాపు సంఘం భద్రాచలం కో ఆర్డినేటర్ దనపనేని మౌన దీక్ష

రాజకీయ ప్రాతినిధ్యం పెంచాలి.

*ములుగు క్రైమ్, ప్రభాతవార్త :*



మున్నూరు కాపు భద్రాచలం నియోజకవర్గం కోఆర్డినేటర్ దనపనేని వేంకటేశ్వర్లు, తన సతీమణితో కలిసి వెంకటాపురం మండల కేంద్రంలోని తన స్వగృహంలో మంగళవారం మౌన దీక్ష చేపట్టారు. తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండా దేవయ్య పటేల్ సూచన మేరకు ఈ దీక్ష చేపట్టినట్టు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మున్నూరుకాపు కార్పొరేషన్ నిధుల కమిటీని తక్షణమే ఏర్పాటు చేయాలన్నారు. ప్రతతి ఏటా రాష్ట్ర బడ్జెట్లో మూడు వేల కోట్లు, ఐదేళ్లుగాను 15 వేల కోట్లు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జనాభా ప్రాతిపదికన రాజకీయ ప్రాతినిధ్యం పెంచాలని పేర్కొన్నారు. మున్నూరు కాపు సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉండాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో ఇరవై నాలుగు శాతం ఉన్న మున్నూరు కాపులకు రెండు మంత్రి పదవులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరినారు.




# వెంకటాపూర్ వ్యవసాయ అధికారిణిగా మడూరి శైలజ

రుణమాఫీ రాని రైతులకు సహాయ కేంద్రం

మండల వ్యవసాయాధికారిని మడూరి శైలజ



**వెంకటాపూర్, ఆగస్టు 20, ప్రభాతవార్త :** ములుగు జిల్లా వెంకటాపూర్ మండల వ్యవసాయాధికారిణిగా మడూరి శైలజ విధుల్లో చేరారు. గతంలో ఇక్కడ పనిచేసిన మండల వ్యవసాయాధికారిణి ఎం. కళ్యాణి బదిలీపై వెళ్లగా నూతన అధికారిగా శైలజ రెండు రోజుల క్రితం విధుల్లో చేరారు. మండలంలోని పాలంపేట రైతు వేదిక లో రైతు నేస్తం కార్యక్రమంలో పాల్గొని రైతు బందు, రుణ మాఫీ పై ఉన్న సమస్యలను రైతులకు వివరించడం జరిగింది. ఈ నెల 21న వెంకటాపూర్ రైతు వేదికలో రుణ మాఫీ రాని రైతులకు సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని, దీనిని రైతుల వినియోగించుకోవాలని ఎంఏఓ కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తగా వచ్చిన పాలంపేట ఏఈఓ పోలెపాక సునీల్ కుమార్, అలాగే నల్లగుంట రైతు వేదిక ఏఈఓ ఆర్. మహి పవన్ విధుల్లో చేరినట్లు ఏఓ శైలజ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలంపేట రైతు వేదిక పరిధిలోని రైతులు పాల్గొన్నారు.



# గురుకుల ఉన్నత పాఠశాలలో కంటి పరీక్షలు

విద్యార్థులు కండ్లను పరీక్షించుకోవాలి

డీఎంఅండ్‌హెచ్‌ఓ డా. అల్లెం అప్పయ్య



**ములుగు, ఆగస్టు 20, ప్రభాతవార్త :** ఉన్నత చదువులు చదివే విద్యార్థినీ విద్యార్థులు తమ కళ్లను పరీక్షించుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి డా. అల్లెం అప్పయ్య అన్నారు. విద్యార్థుల కంటి సమస్యల నివారణ కోసం రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సల్ ఐ స్క్రీనింగ్ ఆర్‌బిఎస్‌కే టీమ్స్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. రణధీర్ ఆధ్వర్యంలో రెండవ దఫా పరీక్షలు మంగళవారం సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల ములుగు లో నిర్వహిస్తుండగా డా. అప్పయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డా. అప్పయ్య మాట్లాడుతూ మంగళవారం 8వ, 9వ తరగతులకు చెందిన 177 బాలికలను పరీక్షించగా 66 మందికి రిఫ్రాక్టరీ ఎర్రర్స్ ఉన్నట్లు గుర్తించడం జరిగింది. సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగ్యూ వ్యాధులు ప్రబలుతున్నాయని విద్యార్థులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. డా. అల్లెం అప్పయ్య బయటికి వెళ్తున్న క్రమంలో విద్యార్థినీ తల్లి వచ్చి తమ బిడ్డకు కడుపు నొప్పి వస్తుందని కాస్త పరీక్షించి వెళ్లాలని కోరగానే ఆయన వెంటనే స్పందించి తిరిగి పాఠశాలకు వెళ్లి బ్లెస్సీ అనే అమ్మాయిని పరీక్షించి తగిన మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆప్తాల్మాజిస్ట్ డా. తిరుపతి, ఏఎన్ఎం పూల్ బంద్, ఆర్‌బిఎస్‌కే డా. మల్లికార్జున్, గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీలు పాల్గొన్నారు.

# గిరిజనుడు పై రెవెన్యూ శాఖ వేదింపులు

ఎట్టి ప్రకాష్ ఆత్మహత్య యత్నానికి కారకులైనా రెవిన్యూ

అధికారులపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

ఏఎన్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహామూర్తి

***ఏటూరునాగారం, ఐటీడీఏ, ఆగస్టు 20, ప్రభాతవార్త :***

ప్రజా ప్రభుత్వంలో ఆదివాసీలపైన ఆదివాసీ చట్టాలపైన అధికారుల మూక దాడులు అధికం అయాయని ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి మంగళవారం ఒక ప్రకటనలో ఘాటుగా విరమర్శించారు. ప్రజా ప్రభుత్వంలో ప్రభుత్వ అధికారుల పాశవిక పోకడలు అప్రజాస్వామికంగా ఉన్నాయని ఆయన ధ్వజం మెత్తారు. ఏటూరునాగారం మండల కేంద్రంలోని గిరిజనుడైన ఎట్టి ప్రకాష్ నివాసాన్ని తొలగించాలని దౌర్జన్యానికి పాల్పడ్డ రెవిన్యూ అధికారుల పైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టాలని ప్రభాత్వాన్ని డిమాండ్ చేశారు. రెవిన్యూ అధికారుల ఒత్తిడి కారణంగానే ఎట్టి ప్రకాష్ ఆత్మహత్యయత్నానికి పాల్పడినట్టు ఆయన పేర్కొన్నారు. ఏటూరునాగారం మండల కేంద్రంలో ఏజెన్సీ చట్టాలకు వ్యతిరేఖంగా ప్రభుత్వ భూముల్లో బహుళ అంతస్తుల నిర్మాణాలు చేసి, వడ్డీ వ్యాపారాలు చేస్తూ ఉంటే రెవిన్యూ అధికారులు నిద్ర పోతున్నారా అని ప్రశ్నించారు. ఏజెన్సీ చట్టాలను అమలు చేయకపోగా అక్రమార్కులకు అండగా నిల బడతున్న అధికారులను న్యాయ స్తానాల్లో నిలబెట్టే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. ప్రభుత్వ భూముల అక్రమణలతో పాటు, ఎల్టిఆర్ చట్టాన్ని ఉల్లంఘించి గిరిజనేతరులు కోట్ల రూపాయలు పెట్టి ఏజెన్సీ ప్రాంతంలో క్రయ విక్రయాలు చేస్తూ రియల్ దందాకు పాల్పడుతూ ఉంటే రెవిన్యూ అధికారులు కరెన్సీ కట్టల మూటలకు అమ్ముడు



పోతున్నారు. షెడ్యూల్డ్ ప్రాంతంలో అసలైన భూ యజమానులు ఆదివాసీలు మాత్రమే అన్నారు. ఏక రూప పరిపాలన అధికారం కలిగిన ప్రాజెక్ట్ అధికారి పనిచేస్తున్న కార్యాలయం ముందే గిరిజ నేతరులు ఎల్డిఆర్ చట్టాన్ని ఉల్లంఘిస్తూ ఉన్నఎటువంటి చర్యలు లేకపోవడం చూస్తే ప్రాజెక్ట్ అధికారిణి తీరు గిరిజన చట్టాలకు వ్యతిరేకం అని అర్థం అవు తోందన్నారు. జిల్లాలో ముఖ్య మంత్రి పదవిలో కొనసాగుతూ ఇప్పటి వరకు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ని ఎందుకు నియమించ లేదో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ఆదివాసీల పైన అక్రమ కేసులు పెట్టకుండా జిల్లా మంత్రి చూడాలని కోరినారు. ఎల్డిఆర్ కోర్టు నడవక పోవడంతో అన్యాక్రాంతం అయిన ఆదివాసీల భూములకు న్యాయపరమైన రక్షణ కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. పదేళ్ల నియంత పాలన తర్వాత ప్రజాపాలన వచ్చిందన్న ఆదివాసీల ఆశలు ఆవిరి అయిపోతున్నట్లు తెలియజేశారు. రాజ్యాంగ బంధమైన స్వతంత్ర సంస్థలు అయిపోతున్నట్లు తెలియజేశారు. రాజ్యాంగ బంధమైన స్వతంత్ర సంస్థలు అయిన రాష్ట్ర ఎస్టీ కమిషన్, తెలంగాణ రాష్ట్ర గిరిజన సలహా మండలి ఏర్పాటు సత్వరమే జరగాలని అన్నారు.

ఏటూరునాగారం వార్త
మంగపేట, తాడువాయి, వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం

## కలకత్తా వైద్యురాలలి మృతిపై నిరసన ర్యాలీ

***గోవిందరావుపేట, ఆగస్టు 20 ప్రభాతవార్త :***



కలకత్తాలో మహిళా జూనియర్ డాక్టర్ మోమితపై హత్యాచారం చేసి హత్యకు కారకులైన దోషులను కఠినంగా శిక్షించాలి అంటూ మంగళవారం పసర 163వ జాతీయ రహదారి పై చౌరస్తాలో ఆర్డిటి సంస్థ ఆధ్వర్యంలో అత్యాచార ఘటనకు పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలి, ఉరికంభం ఎక్కించాలని ఆర్డిటి హెల్త్ వర్కర్స్ సి.హెచ్.డబ్ల్యు. గవర్నమెంట్ ఎ.యన్.యం.లు, ఆశా వర్కర్స్, ఆర్.డి.టి., రమేష్ బాబు, ఎటియల్ సంజీవ కుమార్, సిఒ రామకృష్ణ, స్వరూప, రాంబాబు, సిబ్బంది రమేష్, జనార్ధన్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ర్యాలీలో పాల్గొని మానవహారం నిర్వహించారు. దోషులను కఠినంగా శిక్షించాలని ముక్తకంఠంతో కోరారు.

# సీతక్క పౌండేషన్ ఆధ్వర్యంలో మెగా వైధ్య శిభిరం

వైధ్య శిభిరాన్ని ప్రారంభించిన యువజన నాయకుడు సూర్య

ప్రజల నుండి అనూహ్య స్పందన

**మంగపేట ఆగస్టు20, ప్రభాతవార్త** సీతక్క పౌండేషన్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిభిరాన్ని మంగళవారం యూత్ కాంగ్రేస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనసరి సూర్య ప్రారంభించారు. మండల ప్రజలు పెద్ద ఎత్తున చేరుని వైధ్య శిభిరంలో పాల్గోన్నారు. ముఖ్య అతిధిగా హాజరయ్యారు.మంగళవారం ములుగు జిల్లా మంగపేట మండల కేంద్రంలో సీతక్క పౌ ండేషన్ ఆధ్వర్యం లో ఉచిత మెగా వైధ్య శిభిరాన్ని నిర్వహించారు. ఈవైధ్య శిభిరంలో ఫాధర్ కొలంబో ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, మెడికేర్ జనరల్ డైరెక్టర్ చిప్పప్పరెడ్డి బృంధం ఆధ్వర్యంలో, టైఫాయిడ్, మలేరియా, కిడ్నీ, లివర్, గుండె, కాళ్ళ నోప్పులు మెదలగు పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందించారు. సుమారు 9వందల మంది వరకు వైధ్య శిభిరాన్ని హాజరై వైధ్య పరీక్షలు చేయించుకున్నారు. ఈవైధ్య శిభిరంలో ప్రజలు మాట్లాడుతూ సీతక్క ఇప్పుడే కాదు ఎప్పుడైనా ప్రజల కోసమే పని చేస్తున్నారని అన్నారు. పట్టణ కేంద్రంలో ఉన్న కార్పోరేట్ వైధ్యశాలలకు వెళ్ళితే లేని పోని రోగాలు ఉన్నాయని ఎక్కువ డబ్బులు తీసుకుంటున్నారని. కానీ ఇలాంటి ఉచిత వైధ్య శిభిరాలు క్యాంపులు పెట్టి పేద ప్రజలకు చాలా ఉపయోగ పడుతున్నాయని



వారు తెలిపారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు మైలా జయరాంరెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి పూజారి సురేంద్రబాబు, జిల్లా యూత్ కాంగ్రేస్ అధ్యక్ష అభ్యర్ధి ఇస్సా ర్ఖాన్, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రి నాగేంద్ర బాబు, జిల్లా కార్యదర్శి మసిరెడ్డి వె ంకట్రెడ్డి, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు పెద్ది నర్సింహారావు, ప్రధాన కార్యదర్శి కాటబోయిన నర్సింహారావు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు చాద మల్లయ్య, ముత్తినేని ఆది నారాయణ, హిదయతుల్లా, చౌళం వెంకటేశ్వర్లు, మురుకుట్ల నరేందర్, కారుబోతుల నర్సయ్య, ఎంపెల్లి సమ్మయ్య, జంగం బానుచందర్, కుర్సం రమేష్, చెట్టుపల్లి ముకుంధం, బాడిశ ఆదినారాయణ, ఎస్కె. హుస్సేన్, తాతినేని హరిక్రిష్ణ, పగిడిపల్లి వెంకటేశ్వర్లు, కోమురం బాలన్న పాల్గోన్నారు.

## మంగపేట మండలంలో రాజీవ్‌గాంధీ జయంతి

హాజరై కేక్ కట్ చేసిన యువజన నాయకుడు సూర్య

ఐటీ రంగానికి పునాది వేసిన మహానీయుడు



**మంగపేట ఆగస్టు20, ప్రభాతవార్త** మంగపేట మండల కేంద్రంలో స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మండల పార్టీ అధ్యక్షులు మైలా జయరాంరెడ్డి అధ్యక్షతన ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ముఖ్య అతిధిగా తెలంగాణా రాష్ట్ర యూత్ కాంగ్రేస్ ప్రధాన కార్యదర్శి ధనసరి సూర్య హాజరై కేక్ కట్ చేశారు.భారతదేశంలో ఐటీని అభివృద్ధి చేయాలని ఆలోచనతో ఐటీ రంగానికి పునాధులు వేసిన మహానీయుడు మాజీ ప్రధాన మంత్రి రాజీవ్‌గాంధీ అని ధనసరి సూర య అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశం నూతన ఒరవడికి నాంధి పలకాలని, దేశంలో ఐటీ రంగం అభివృద్ధి చెందాలని ముందు చూపు ఆలోచన చేసిన ఐటీ రంగానికి పునాది వేసిన రాజీవ్ గాంధీ సేవలను సూర్య కొనియాడారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కేక్ కట్ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు, పార్టీ అభిమానులు, కార్యకర్తలు, యువజన నాయకులు తదితరులు పాల్గోన్నారు.

## 21 నుండి 23 వరకు దివ్యాంగుల శిబిరం

**ములుగు, ఆగస్టు 20, ప్రభాతవార్త :** ములుగు జిల్లా మరియు ములుగు నియోజకవర్గంలో దివ్యాంగుల సహాయ ఉపకరణాల కోసం అలింకో వారిచే అర్హులైన దివ్యాంగుల ఎంపిక మరియు నమోదు శిబిరం ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ ఆధ్వర్యంలో ఈ నెల 21 నుండి 23వ తేదీ వరకు నిర్వహిస్తున్నారు. ఈ నెల 21న బుధవారం రోజున ఉదయం 10 గంటల నుండి గిరిజన భవన్ బండారుపల్లి రోడ్డు ములుగులో దరఖాస్తులు స్వీకరించ బడునని నిర్వాహకులు తెలిపారు. 22న గురువారం రోజున ఉదయం 10 గంటల నుండి పసర గ్రామ పంచాయతీ కార్యాలయం లో దరఖాస్తు లు స్వీకరిస్తారని పేర్కొన్నారు. ఈ నెల 23 రోజున ఏటూరు నాగారం లో గరిజన భవన్ లో దరఖాస్తులు స్వీకరిస్తారని నిర్వాహకులు తెలిపారు.ఈ శిబిరాలలో వివిధ రకాలైన వైకాల్యాలలో అర్హులైన దివ్యాంగు లను గుర్తించి వారికి అవసరమైన అవసరమైన సహాయ ఉపకరణాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. అంతేకాకుండా జిల్లాలోని అంధులైన బాల బాలికలు పాఠశాలల్లో, కళాశాలల్లో చదువుతున్న వారు వారి వైకల్యం 40 శాతం పైన ఉన్నటువంటి వారికి స్మార్ట్ ఫోన్‌లను కూడా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ ఎంపిక నమోదు శిబిరానికి అర్హులైన వారు 3 పాస్‌పోర్టు సైజ్ ఫొటోలు, సదరం సర్టిఫికేట్, ఆదాయ ధ్రువీకరణ పత్రతం, ఆధార్ కార్డు కాపీలు, యుడిఐడి కార్డు, అంధులైన బాలలు చదువుతున్నటువంటి పాఠశాల లేదా కళాశాల నుండి బోనఫైడ్ సర్టిఫికేట్ తీసుకోవాలనిహాజరు కావాలని పేర్కొన్నారు. వివరాల కోసం 9550135694, 9849390877 సెల్ నెంబర్‌ల ద్వారా సంప్రదించాలని కోరారు.

## 5వ బెటాలియన్లో అడిషన్ డిజీపీ పర్యటన

***ములుగు క్రైమ్, ఆగస్టు 20 ప్రభాతవార్త :***



చల్వాయి 5వ బెటాలియన్‌లో తెలంగాణ స్పెషల్ పోలీస్ అడిషన్ డీజీపి సంజయ్ కుమార్ జైన్ సందర్శించారు. బెటాలియన్లో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి కమాండంట్ అలెక్స్‌ను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం డిజిపి మాట్లాడుతూ బెటాలియన్ అభివృద్ధికి ప్రభుత్వం నుండి నిధులు కేటాయింపులలో పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయుటకు తనవంతు కృషి చేస్తానని సిబ్బంది సంక్షేమానికి కావాల్సి న ప్రోజల్స్ పంపిస్తే నిధుల సంక్షేమ నిధి నుండి వెంటనే మంజూరి చేస్తానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ములుగు ఎస్పీ శభరీష్, ఓఎస్డి జి.మహేష్ బాబా సాహెబ్ అడిషనల్ కమాండంట్ ఎన్.పెద్దబాబు, అసిస్టెంట్ కమాండట్ అనిల్ కుమార్, వేణుగోపాల్ రెడ్డి, ములుగు డిఎస్పీ రవీందర్, ఆర్.ఐ. జి. కార్తీక్, శ్రీనివాసచారీ, అన్నయ్య, రాంప్రసాద్ ఆర్ఎస్సైలు, బెటాలియన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక లారీల రద్దీతో స్తంభించిన రాకపోకలు

***ములుగు క్రైమ్(వెంకటాపురం) ప్రభాతవార్త:***

ఇసుక లారీల రద్దీతో నిత్యం వందలాదిమంది ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. వెంకటాపురం మండలం కొండాపురం, సూరవీడు ఇసుక లారీల రద్దీతో ప్రధాన రహదారిపై రాకపోకలు స్తంభించాయి. భారీ వర్షాల కారణంగా ఏజెన్సీ ప్రాంతంలో రోడ్లు గుంతల మయంగా మారాయి. ప్రజలు భయంతో ప్రయాణించాల్సి న పరిస్థితి నెలకొంది. ఇసుక లారీల అతివేగానికి ప్రజలు భయం భయంగా ప్రయాణాన్ని సాగిస్తున్నారు. సూరవీడు, కొండాపురం నుండి వెంకటాపురం వైపుకు వస్తున్న ఇసుక లారీల అతివేగానికి ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతుందని ప్రయాణికులు పేర్కొంటున్నారు. వెంకటాపురం నుండి భద్రాచలం వెళ్ళే ప్రయాణికులకి ఇసుక లారీల ట్రాఫిక్ సమస్య ప్రతిరోజు నెలకొంది. ప్రతిరోజు భద్రాచలం నుండి వెంకటాపురంకు 4సార్లు తిరిగే బస్సులు ఇసుక లారీల దెబ్బతో ఒక్కసారి తిరిగే పరిస్థితి నెలకొంది. ట్రాఫిక్ సమస్య త్వరగతిన పరిష్కరించాలని మండల ప్రజలు వేడుకుంటున్నారు.

# తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా



**జనగామ టౌన్, ఆగస్టు 20 ప్రభాతవార్త :**
జిల్లా ప్రజలకు తాగునీటికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత అధికారులు తగిన జాగ్రత్త చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా ఆదేశించారు. మంగళవారం జిల్లాలోని చీటకోడూరు రిజర్వాయర్‌ను జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా రిజర్వాయర్‌లోని నీటిమట్టం పెరుగుదల వివరాలను సంబంధిత నీటిపారుదల అధికారులను అడిగి తెలుసుకున్నారు. అశ్వరావుపల్లి రిజర్వాయర్ నుంచి చీటకోడూరు రిజర్వాయర్‌కు సరైన విధంగా నీటిపంపిణీ జరుగుతుందని, రోజుకు ఐదుసెంటీమీటర్ల చొప్పున నీటిమట్టం పెరుగుతుందని, జిల్లా ప్రజలకు తాగునీటికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. తాగునీటి సరఫరా ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, నీటిపారుదల శాఖ ఈఈ మంగీలాల, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ ఆదర్శపాఠశాల పనులు నాణ్యతతో చేపట్టాలి

### అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్



**జనగామ టౌన్, ఆగస్టు 20 ప్రభాతవార్త :**
పాఠశాలల అభివృద్ధికి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా చేదుతున్న పనులు నాణ్యతతో ఉండాలని అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ అన్నారు. మంగళవారం జనగామ మండలం ఓబుల్‌కేశ్వాపూర్ గ్రామపంచాయతీలోని జిల్లాపరిషత్ హైస్కూల్‌లో చేపదుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పనులను సంబంధిత అధికారులతో సందర్శించి పర్యవేక్షించారు. అనంతరం పెద్దరామచర్ల గ్రామంలోను, మున్సిపాలిటీ పరిధిలో ఉన్న అంబేద్కర్ నగర్ అంగన్‌వాడీ కేంద్రాలకు వేస్తున్న పెయింటింగ్‌పనులను పరిశీలించారు. చిత్రాలు ఆకర్షణీయంగా కనిపించాలని, ఆకట్టుకునేలా చిత్రీకరణ చేపట్టి పనులు త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి కె.రాము, జిల్లా మహిళా శిశు సంక్షేమశాఖ అధికారిణి జయంతి, సీడీపీవో రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## దోమల నివారణకు చర్యలు చేపట్టాలి

### జెడ్పి సీఈవో పి.నర్మద



**మరిపెడ, ఆగస్టు 20, ప్రభాతవార్త**
పారిశుధ్య పనులు వేగవంతం చేసి దోమల నివారణ చర్యలు చేపట్టాలని జెడ్పిసీఈవో పి.నర్మద అధికారులను ఆదేశించారు. మంగళవారం మరిపెడ మండలంలోని ఆనేపురం ఉమ్మడి గ్రామ పంచాయతీ పరిధిలో పర్యటించారు.

సైడ్‌కాల్వల పూడికతీత తీయించాలని, పిచ్చిమొక్కలు తొలగించి దోమల నివారణ కోసం ఫాగింగ్ చేయాలని, గ్రామాల్లో వీదిలైట్లు వెలిగేలా చూడాలని స్థానిక కార్యదర్శులకు సూచించారు. జిల్లావ్యాప్తంగా వైరల్ జ్వరాలు వస్తున్న నేపథ్యంలో గ్రామపంచాయతీ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. మెడికల్, హెల్త్‌సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది కలసి తండాలు వివిధ కాలనీలు తిరుగాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో విజయ, పంచాయతీ కార్యదర్శులు రామోజి, వీరన్న, సూరానాయక్, కారోబార్లు, మల్టీపర్పస్ వర్కర్లు ఉన్నారు.

**ఓటరు లిస్టును సిద్ధం చేయాలి:**
అదేవిధంగా జిల్లాలో వివిధ గ్రామపంచాయతీలలో ఉన్న ఓటర్ లిస్టును ఒక్కసారి పరిశీలించాలన్నారు. అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులకు లిస్టు తనిఖీ చేసి సరిచేసుకోవాలని తెలిపారు. ఓటర్‌లిస్ట్ మొత్తాన్ని ఒడపోసి తప్పు,ఒప్పులు ఉంటే సరిచేసి స్థానిక బిఎల్‌వోల సహకారంతో వార్డుల వారిగా లిస్ట్ ఉండే విధంగా పంచాయతీ కార్యదర్శులు ఓటరు లిస్టును తయారుచేయాలని కార్యాలయ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఎంపిడివో విజయ, సూపరింటెండెంట్ యాకుబ్‌పాషా, రమేష్‌బాబు తదితరులు ఉన్నారు.

# రోడ్డెక్కిన రైతన్నలు..!

### చేసింది గోరంత.. ప్రకటనల ఖర్చు కొండంత

### సంబరాలు చేసుకోవడం సిగ్గుచేటు

### మద్దతుగా నిలిచిన మాజీమంత్రి దయాకర్‌రావు




**దేవరుప్పుల, ఆగస్టు 20 ప్రభాతవార్త :**
రుణమాఫీ కాకముందే రుణమాఫీ అయిపోయిందని కాంగ్రెస్‌పార్టీ సంబరాలు చేసుకోవడం సిగ్గుచేటని బీఆర్‌ఎస్‌పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఎద్దేవా చేశారు. దేవరుప్పుల మండలం సింగరాజుపల్లి గ్రామంలోఉన్న ఏపీజీవీబీ ఆవరణలో రైతులు తమకు రుణమాఫీ కాలేదని మంగళవారం పెద్దఎత్తున రైతన్నలు రోడ్డెక్కి ధర్నా చేపట్టారు. రైతులకు మద్దతుగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ధర్నాలో పాల్గొన్నారు. ఈసందర్భంగా మాజీ మంత్రి దయాకర్‌రావు మాట్లాడుతూ మొదట రైతు రుణమాఫీకి 49,500కోట్లు అవసరం అనిచెప్పి మళ్లీ మాట మార్చి కేబినెట్లో 31వేల కోట్లుసరిపోతాయని చెప్పి మళ్లీ మాట మార్చి బడ్జెట్‌లో కేటాయించింది కేవలం 26వేల కోట్లు మాత్రమే ఇందులోకూడా మూడు విడతల వారిగా చివరగా చేసిన రుణమాఫీ కేవలం 17వేల కోట్లు మాత్రమేనని, ఈవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం మాటిమాటికి మాట మార్చి రైతులను మోసం చేస్తుందన్నారు. రుణమాఫీ కాక ఆందోళనలో ఉన్న లక్షలాదిమంది రైతులకు తాము తమ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన రైతుకు ఈ ప్రభుత్వం నుంచి రైతులపట్ల చిన్నచూపు చూస్తూనే ఉందని, పాలకుర్తి నియోజకవర్గంలో కనీసం పంట పండించుకునేందుకు రైతులకు సాగునీరు కూడా అందించలేని దుస్థితిలో ఈ ప్రభుత్వం ఉందన్నారు. వెంటనే ప్రభుత్వం దిగివచ్చి పూర్తిగా రుణమాఫీ చేసి అలాగే రైతులకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. కనీసం నలభై శాతంకూడా రుణమాఫీ కాకముందే అంతా అయిపోయిందని సంబరాలు చేసుకోవడం సిగ్గుచేటన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రుణమాఫీ కావాల్సిన రైతులు 47లక్షల మంది ఉంటే కేవలం 22లక్షల మందికి మాత్రమే రుణమాఫీ చేసి రుణమాఫీ అయిపోయింది అని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. రైతు రుణమాఫీకి ఈ ప్రభుత్వం చేసింది గోరంత అయితే ప్రకటనలకు ఖర్చుమాత్రం కొండంత చేసిందన్నారు. ప్రతీ రైతుకు న్యాయం జరిగేంత వరకు ఈ పోరాటం ఆగదని, ప్రతీ రైతుకు రుణమాఫీ చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో మండల బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, మహిళా రైతులు పాల్గొన్నారు.

## ఎల్ఆర్ఎస్‌పై క్షేత్రస్థాయి పరిశీలన



**మహబూబాబాద్, ఆగస్టు 20, ప్రభాతవార్త**
ఎల్ఆర్ఎస్‌లో దరఖాస్తు చేసుకున్న వారి దరఖాస్తులను పరిశీలించి అర్హత ఉన్న వారికి రెగ్యులరైజ్ చేస్తామని జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్‌వత్సల్‌టోప్పో అన్నారు. మంగళవారం జిల్లాకేంద్రంలోని పిఎస్‌ఆర్ గార్డెన్ సమీపంలో ఎల్‌ఆర్‌ఎస్ కింద దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను పరిశీలించారు. ప్రభుత్వ నిబంధనల మేరకే ఎల్‌ఆర్‌ఎస్ ప్రక్రియ కింద దరఖాస్తు చేసుకున్న వారికి సంబంధిత రెవెన్యూ, మున్సిపల్, ఇరిగేషన్ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హత గల వారికి అనుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు.

ప్రభుత్వ సూచనల మేరకు పెండింగ్‌లో ఉన్న ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులను పరిశీలనకు సంబందిత అధికారులతో కలసి క్షేత్రస్థాయిలో పర్యటనలు చేశామన్నారు. అన్ని విభాగాల అధికారులను టీంలుగా విభజించి జిల్లాలో నాలుగు మున్సిపల్ ఏరియాలలో జిల్లా వ్యాప్తంగా ఎల్‌ఆర్‌ఎస్‌ను పరిశీలించి క్రమబద్దీకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్, తహశీల్దారు భగవాన్‌రెడ్డి, టిపిఒ, ఇరిగేషన్ అధికారులు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు



### ఎమ్మెల్యే భూక్య మురళినాయక్

**మహబూబాబాద్, ఆగస్టు 20, ప్రభాతవార్త**
భారత మాజీ ప్రధాని, దివంగత రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను మంగళవారం స్థానిక డిసిసి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ హాజరై రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 40సంవత్సరాల వయస్సులో ప్రధాని అయిన రాజీవ్‌గాంధీ అతిచిన్న వయస్సులో ప్రధాని పదవి అదిరోహించిన వారని అన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల పురోభివృద్ధిపై అనేక కార్యక్రమాలు నిర్వహించారని, భారత దేశానికి ఐటి రంగాన్ని తీసుకొచ్చిన మహనీయుడని కొనియాడారు. విదేశ విదానంలో చురుకైనా పాత్ర పోషించాడన్నారు. రాజీవ్‌గాంధీ 1991లో ఎన్నికల ర్యాలీలో తమిళ తీవ్రవాదులు ఎల్‌టిటిఇ వారు మానవ బాంబు రూపంలో మే 21న జరిగిన దాడిలో మృతిచెందినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చుక్కల ఉదయ్‌చందర్, పట్టణ అధ్యక్షుడు ఘనపురం అంజయ్య, గుగులోతు వెంకట్‌నాయక్, వెంకన్న, ఎం.డి హరుణ్, దేవ్‌సింగ్, మహేందర్‌రెడ్డి, బట్టు శ్రీను, సత్యమనోరమ, విజయలక్ష్మి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి



నగర మేయర్ గుండు సుధారాణి

**26 ఆగస్టు 2020** వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారికే వర్తిస్తుంది.

అనంతరం జరిగే అక్రమ లేఅవుట్‌లకు ఎటువంటి నిర్మాణ అనుమతులు ఇవ్వబడవు

జీడబ్ల్యూఎంసి ప్రధాన కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు

క్షేత్రస్థాయి పరిశీలనకు **12** ప్రత్యేక బృందాలు

టౌన్ ప్లానింగ్ అధికారులతో మేయర్ సమావేశం

**పోచమ్మ మైదాన్ కార్పోరేషన్, ప్రభాతవార్త :** ఎల్ఆర్ఎస్ (ల్యాండ్ రెగ్యులేషన్ స్కీమ్) అవకాశాన్ని నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నగర మేయర్ గుండు సుధారాణి కోరారు. మంగళవారం ప్రధాన కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ అధికారులతో జరిగిన సమావేశంలో మేయర్ పాల్గొన్నారు.

**ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ...**

ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం 26 ఆగస్టు 2020 తేదీలోగా రిజిస్టర్ అయి ఎల్ఆర్ఎస్ కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారికే ఈ పథకం వర్తిస్తుందని, కటాఫ్ డేట్ 26ఆగస్టు 2020 తర్వాత జరిగే అనధికార లేఅవుట్‌లకు , ప్లాట్‌లకు ఎలాంటి నిర్మాణ అనుమతులు జారీ చేయబడవని అన్నారు. 26.08.2020 కంటే ముందు రిజిస్ట్రేషన్ చేసుకొని ఎల్ఆర్ఎస్ ఆన్‌లైన్లో దరఖాస్తు చేసుకొన్న డాక్యుమెంట్స్ దరఖఖాస్తుల స్క్రూటిని ప్రక్రియ జరుగుతున్నదని, అసంపూర్తిగా దరఖాస్తు చేసుకున్నవారు సంబంధిత ధ్రువ పత్రాలు, లింక్ డాక్యుమెంట్స్ పూర్తిస్థాయిలో సమర్పించుటకు అవకాశం కలిపించడం జరిగిందని అన్నారు. గ్రేటర్ వరంగల్ నగర పరిధిలో 85 వేలకు పైగా ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారానికి క్షేత్ర స్థాయిలో పరిశీలకు 12 బృందాలను బృందానికి ముగ్గురు చొప్పున నియమించడం జరిగిందని తెలిపారు. ఎల్ఆర్ఎస్ ప్రకియ ద్వారా ప్రభుత్వ భూములు నష్టం కలిగి వద్దని అదేవిధంగా నీటి వనరులు, కాలువలు, చెరువుల ఆక్రమణలకు జరగకుండా చూడాలన్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల స్క్రూటిని కట్టుదిట్టంగా సకాలంలో పూర్తి చేయాలని అన్నారు. అనుమానాల నివృత్తి కోసం బల్దియా ప్రధాన కార్యాలయంలో హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేయడం జరుగుతుందని మేయర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి సిపి రవీంద్ర రేడెకర్, డిప్యూటీ కమిషనర్లు కృష్ణారెడ్డి, రవీందర్, లీగల్ ఆఫీసర్ శ్రీనివాస్, ఎసిపి శ్రీనివాసంరెడ్డి, ఖాలీలుద్దీన్, ఇంచార్జి ఏసీపిలు ఈర్షద్, రజిత,టిపిఎస్‌లు, పాల్గొన్నారు.

# వీధి వ్యాపారుల దుకాణాలను కూల్చివేసిన అధికారులు

పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే నన్నపునేని

పేదల జోలికి వస్తే ప్రజలే తగిన బుద్ధి చెబుతారు

**పోచమ్మ మైదాన్ కార్పోరేషన్, ఆగస్టు 20, ప్రభాతవార్త :** వరంగల్ నగరంలోని పోచమ్మ మైదాన్ ప్రాంత పరిధిలో గత కొన్ని సంవత్సరాలుగా రోడ్డు పక్కన వీధి వ్యాపారులు తమ చిరు వ్యాపారాలు చేసుకొని జీవనం కొనసాగిస్తున్నారు. కాగా మంగళవారం బల్దియా సంబంధిత టాస్క్ ఫోర్స్ ఆధ్వర్యంలో డిఆర్ఎఫ్ బృందం వారిచే తెల్లవారుజామున చిరువ్యాపారాలు చేసుకుంటున్న దాదాపు 12 మంది డబ్బాలను అక్రమంగా కూల్చి వేతలు కొనసాగాయి. చివరికి 45 ఏళ్లుగా వ్యాపారం చేసుకుంటున్న ఓ వికలాంగుడని కూడా చూడకుండా అతని వ్యాపారం చేసుకుంటున్న ఓ వికలాంగుడని కూడా చూడకుండా అతని వ్యాపారాన్ని తొలగించడంతో వికలాంగుని సోదరుడు రోడ్డున పడ్డాడు. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర వరంగల్ తొలి మేయర్, మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్ పోచమ్మ మైదాన్ ప్రాంతానికి వెళ్లి బాధితులను పరామర్శించి మీకు అన్ని విధాలుగా ఎల్లప్పుడు అండగా ఉంటానని తన వంతు సహాయం అందిస్తానని వారికి భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి రాగానే పేదల కోసం కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందన్న ఈ ప్రభుత్వం పేదల గుడిసోల పై నిరుపేదల బతుకులను రోడ్డున పడేస్తున్నారని ఇదా పేదల ప్రభుత్వమని మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ప్రశ్నించారు. పేదల జోలికి వస్తే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.





# పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేస్తాం

అద్భుత శిల్పకళా వైభవం కోటగుళ్ళు

ఆలయాలు పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి నిధులు కేటాయిస్తాం....

మైలారం సున్నపు గుహల ఛాయచిత్రాల పరిశీలన

కోటగుళ్లలో స్వామివారికి ప్రత్యేక పూజలు

**గణపురం, ఆగస్టు 20, ప్రభాతవార్త**

కోటగుళ్ళ శిల్ప కళా వైభవం ఎంతో గొప్పదని కాకతీయులు గణప సముద్రం సరస్సును ఎంతో అద్భుతంగా నిర్మించారని రాష్ట్ర పర్యాటక ఎక్సైజ్, సాంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్యలు అన్నారు.మంగళవారం గణపురం మండలంలోని కోటగుళ్ళను, గణపసముద్రం సరస్సును మంత్రులతో కలిసి భూపాలపల్లి, వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, నాగరాజులు పరిశీలించారు. మొదట ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో మంత్రులను ఎమ్మెల్యేలను ఎంపీని శాలువాలు ఆలయ చిత్రపటాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ మన రాష్ట్రంలో గోల్కొండ నాగార్జునసాగర్ ఏకశిల పార్కు వేయి స్తంభాల గుడి, టైగర్ ప్రాజెక్టు, కిన్నెరసానితో పాటు అందమైన అటవీ సంపద ఉన్న రాష్ట్రమని ఆయన పేర్కొన్నారు. ఎన్నో పూరాతన కట్టడాలు, అద్భుతమైన కళాసంపద, చారిత్రాత్మక కట్టడాలు మన రాష్ట్రంలో ఉన్నాయని, పర్యాటక ప్రాంతంగా మన రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధిని సాధించేందుకు కృషి చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ప్రతి 15 రోజులకు ఒక జిల్లాలో పర్యటిస్తూ పర్యాటక ప్రాంతాలను గుర్తిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. మైలారం గుహలను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. 17వ శతాబ్దపు నాటి నిర్మాణం కోటగుళ్లని, చాలా గొప్ప కట్టడం అని అపురూప కలా సంపదకు నిలయం భూపాలపల్లి జిల్లా అని పేర్కొన్నారు. కోటగుళ్ల నిర్మాణం రాతిని అపురూపంగా మలిచి సందరమైన కట్టడాన్ని నిర్మించారని ఆయన తెలిపారు. కోటగుళ్ళ అభివృద్ధికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆధ్వర్యంలో సమీక్ష నిర్వహించి అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేస్తామన్నారు. అపురూప పర్యాటక కేంద్రాలు మన రాష్ట్రంలో ఉన్నాయని ప్రజలు వయోభేదం లేకుండా పర్యాటక ప్రాంతాలను వీక్షించి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఆస్వాదించాలని ఆయన పేర్కొన్నారు. టూరిజం ఎంతో అభివృద్ధి చెందితే తద్వారా మన ప్రాంత యువతకు ఉపాధి కల్పన జరుగుతుందని అన్నారు. జిల్లాలోని దర్శనీయ స్థలాలకు ఆర్టీసీ సంస్థ ద్వారా రవాణా సౌకర్యం కల్పిస్తామని, మహిళలకు ఉచిత రవాణా ఉన్నందున భక్తులు పర్యాటకులు అధిక సంఖ్యలో ఆకర్షించడానికి అవకాశం ఉంటుందని త్వరలోనే ఆర్టీసీ అధికారులతో సమావేశం నిర్వహిస్తామని పేర్కొన్నారు. టూరిజం అభివృద్ధి చేయడం ద్వారా రాష్ట్ర ఆదాయం పెరిగి ప్రజల అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు వినియోగించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక సంస్థ చైర్మన్ రమేష్ రెడ్డి, ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ప్రకాష్ రెడ్డి, టూరిజం ఎండి ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తదితరులు పాల్గొన్నారు.



# వరంగల్ వార్త

## వ్యక్తి ప్రాణాలు కాపాడిన ఇన్స్‌పెక్టర్ తుమ్మ గోపి

ఇన్స్‌పెక్టర్ సాహసాన్ని అభినందించిన స్థానిక ప్రజలు





**పోచమ్మ మైదాన్ కార్పోరేషన్, ఆగస్టు 20, ప్రభాతవార్త :** వరంగల్ నగర పరిధిలోని రైల్వే ట్రాక్ ప్రక్కన ఉన్న లోతైన గుంతలో ఓ గుర్తు తెలియని వ్యక్తి రెండు రోజుల క్రితం పడి ప్రాణాలతో పోరాడుతున్నాడని కొంత మంది స్థానికులు డయల్ 100కు సమాచారం రాగా వెంటనే బిసి 2 ఏరియాలో విధులు నిర్వహిస్తున్న మహ్మద్ హఫీజ్ పాషా మట్టెవాడ సిఐ తుమ్మ గోపికి తెలపడంతో ఆయన హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకోగా దాదాపు 9 అడుగుల లోతు ఉన్న నీటి గుంతలో పడిఉన్న వ్యక్తి ప్రాణాలు కాపాడి మానవత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న స్థానిక ప్రజలు శభాష్ పోలీస్ అని ఇన్స్‌పెక్టర్ గోపిని ప్రశంసిస్తూ మీరు ఒక వ్యక్తికి పునర్జన్మ ఇచ్చారని ఇన్స్‌పెక్టర్ తుమ్మ గోపితో పాటు బ్లూ కోర్ట్ కానిస్టేబుల్స్, సిబ్బందిని అభినందించారు.

## రాజీవ్ గాంధీ విగ్రహానికి నివాళులు అర్పించిన మేయర్

**పోచమ్మ మైదాన్ కార్పోరేషన్, ఆగస్టు 20, ప్రభాతవార్త :**



మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా మంగళవారం ఎంజీఎం చౌరస్తాలోని రాజీవ్ గాంధీ విగ్రహానికినగర మేయర్ గుండు సుధారాణి పూలమాల వేసి నివాళులరినపంచారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంఎల్సి పుల్లాన్ల పద్మావతి భాస్కర్, స్థానిక డివిజన్ కార్పొరేటర్ దేవరకొండ విజయలక్ష్మి సురేందర్,పోలేపాక మధు పాల్గొన్నారు.

## లారీ డ్రైవర్‌కు జైలు శిక్ష

**తొర్రూరు,ఆగస్టు 20,ప్రభాతవార్త**

ఆటోని ఢీ కొట్టి నలుగురి మరణానికి కారణమైన గోదావరిఖనికి చెందిన లారీ డ్రైవర్ కందుల రమేష్‌కు తొర్రూరు జూనియర్ సివిల్ జడ్జి మట్ట సరిత రెండు సంవత్సరాల జైలు శిక్ష పదివేల రూపాయల జరిమానాను విధిస్తూ మంగళవారం తీర్పునిచ్చారు.తొర్రూరు ఎస్సై జి ఉపేందర్ తెలిపిన వివరాల ప్రకారం 2013 సంవత్సరంలో మాటేడు గ్రామ సమీపంలో పోలేపల్లి క్రాస్‌రోడ్ వద్ద అతివేగంగా లారీ నడుపుతూ ఆటోలో ప్రయాణిస్తున్న ప్రయాణికులలో నలుగురు అక్కడికక్కడే మృతి చెందగా మరి కొంతమందికి గాయాలయ్యాయి.సదరు లారీ డ్రైవర్‌పై నెల్లికుదురు మండలం బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామానికి చెందిన నలమాస మహేష్ దరఖాస్తు చేయగా అప్పటి ఎస్సై సిహెచ్ కర్ణాకర్ రావు ఆర్ వెంకటేశ్వర్లు కేసు నమోదు చేశారని తెలిపారు.అప్పటి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్ రాజు కేసు దర్యాప్తు చేసి కోర్టులో చార్జిషిట్ ఫైల్ చేయగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ డి గణేష్ ఆనంద్ కేసు వాదించారు.కేసు పూర్వపరాలను పరిశీలించి తొర్రూరు జూనియర్ సివిల్ జడ్జి తీర్పునిచ్చారు.కోర్టులో సాక్షదాయాలను సకాలంలో ప్రవేశపెట్టిన కోర్టు కానిస్టేబుల్ జెల్ల సతీష్ ను డిఎస్పి సురేష్ సిఐ కె జగదీష్ ఎస్సై ఉపేందర్ లు ఈ సందర్భంగా అభినందించారు.

## చేనేత - టెక్స్‌టైల్ టెక్నాలజీ డిప్లమో కోర్సులో ప్రవేశానికి ఆహ్వానం

*జనగామ టౌన్, ఆగస్టు 18 (ప్రభాతవార్త) :*



చేనేత, టెక్స్‌టైల్ టెక్నాలజీ డిప్లమో కోర్సులో మూడుసంవత్సరాల కోర్సుకు ప్రవేశం కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా మంజూరైన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్స్ టెక్నాలజీ (ఐఐహెచ్‌టీ) హైదరాబాద్ లో మొదటి సంవత్సరం (2024-25)కు గాను 60సీట్లకు చేనేత-టెక్స్‌టైల్ టెక్నాలజీ డిప్లమో కోర్సులో మూడుసంవత్సరాల కోర్సుకు ప్రవేశంకోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. దరఖాస్తు దారులు పదవ తరగతి లేదా తత్సమాన పరీక్షలో ఉత్తీర్ణులై ఉండవలెనని తెలిపారు. దరఖాస్తుల స్వీకరణ తేదీని ఈనెల 31వరకు పూర్తి చేసి దరఖాస్తులను కమిషనర్ (చేనేత:జౌళి) శాఖ కార్యాలయం, చేనేత భవనం, 3వ అంతస్తు, నాంపల్లి, హైదరాబాద్-500001. లేదా సహాయ సంచాలకులు (చేనేత: జౌళి) శాఖ కార్యాలయం, జనగామ-506167 వారి కార్యాలయంలో సమర్పించాలన్నారు. ఇతర వివరాలకు దరఖాస్తు పొందుటకు వెబ్‌సైట్‌ను సంప్రదించాలని, మరిన్ని వివరాలకు ఓఎస్‌డీ హిమజాకుమార్ సెల్: 9030079242 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

## అపూర్వం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

*జనగామ టౌన్, ఆగస్టు 20 (ప్రభాతవార్త) :*



జిల్లాకేంద్రంలోని అత్రి మహర్షి గురుకుల పాఠశాల 1999-2000 టెన్త్ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంను శ్రీఫంక్షన్‌హాల్‌లో ఎంతో అపూర్వంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ.నర్సి రెడ్డి, ఉపాధ్యాయులు రవికాంత్, శ్రీరామ్, గోర్‌సింగ్, వాణి, కళావతిలను శాలువాలతో సత్కరించారు. అనంతరం పూర్వ విద్యార్థులు ఇరవైనాలుగు సంవత్సరాల అనంతరం కలుసుకోవడంతో ఒకరినొకరు వారి గత జ్ఞాపకాలను గుర్తుచేసుకుని ఆనందం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థిని విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## రుణమాఫీపై బీఆర్ఎస్ కన్నెర్ర

*పాలకుర్తి, ఆగస్టు 20 (ప్రభాతవార్త) :*

పాలకుర్తి మండలకేంద్రంలో మాజీ మంత్రి దయాకర్‌రావు ఆదేశాల మేరకు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పసునూరి నవీన్ ఆధ్వర్యంలో రైతులకు మద్దతుగా చౌరస్తాలో నిరసన తెలిపి రైతు వేదిక క్లస్టర్‌లో అధికారులకు వినతిపత్రం అందచేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నమ్మించి రైతులను నట్టేటా ముంచిందని, అర్హులైన రైతులకు వెంటనే రుణమాఫీ చేయాలని, రైతులకు ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ తక్షణమే చేయాలన్నారు. కార్యక్రమంలో మాచర్ల ఎల్లయ్య, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పుస్కూరి శ్రీనివాసరావు, మాజీ జడ్పీటీసీ నల్ల నాగిరెడ్డినడ, మాజీ ఎంపీపీ బొబ్బల అశోక్‌రెడ్డి, పాము శ్రీనివాస్, ధరావత్ యాకూబ్, కడుదల కరుణాకర్‌రెడ్డి, గుగ్గిళ్ల యాకయ్య, లావుడ్య దేవానాయక్, తిమ్మారావు, కళింగరావు, యాకయ్య, దేవేందర్, మహేందర్, ఉపేందర్, వెంకన్న, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధీ జయంతి

*బచ్చన్నపేట, ఆగస్టు 20 (ప్రభాతవార్త) :*



మండలకేంద్రంలో కాంగ్రెస్‌పార్టీ కార్యాలయం వద్ద జనగామ డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, మండల అధ్యక్షుడు నూకల బాల్‌రెడ్డి ఆదేశాల మేరకు కార్యకర్తలు, నాయకులు స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ మాసపేట రవీందర్‌రెడ్డి, మండల సీనియర్‌నాయకులు ఎండి.మసూద్, అల్వాల రాధా ఎల్లయ్య, మండల యువ నాయకుడు జిల్లా సందీప్, నారాయణరెడ్డి, శ్రీనివాస్, నర్సింగరావు, వేముల వెంకట్, ఆగయ్య, బాలరాజు, సందెల రాము, హరికృష్ణ, భద్రయ్య, స్వామి, మహిపాల్‌రెడ్డి, భాస్కర్, కొండబాబు, వెంకటేశ్, భాస్కర్, కనకరాజు, కరుణాకర్, వేణు, వందన, బాలమణి, నీల కృష్ణవేణి పాల్గొన్నారు.

## రెన్యువల్‌కోసం సదరంక్యాంపులో స్లాట్‌బుకింగ్ చేసుకోవాలి

*జనగామ టౌన్, ఆగస్టు 20 (ప్రభాతవార్త) :*

దివ్యాంగులు రెన్యువల్ కొరకు సదరం క్యాంపులో స్లాట్ బుకింగ్ చేసుకోవాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎన్.వసంత తెలిపారు. రెన్యువల్ ఆర్థోపెడిక్ 10, మానసిక వికలాంగుల రెన్యువల్ (ఎంఐ)3, (ఎంఆర్)రెన్యువల్ 4, కొత్తవారు 8ఖాళీలు ఉన్నట్లు తెలిపారు. వికలాంగులు కొత్తవారికి మీ-సేవలో స్లాట్ బుకింగ్ నిరంతర ప్రక్రియఅని, అందుబాటులో ఉన్న మీ-సేవా కేంద్రాలలో స్లాట్ బుకింగ్ ప్రతీరోజు ఉంటుందన్నారు. అర్హులైన వికలాంగులు సమీపంలోని మీ-సేవా కేంద్రాలలో స్లాట్ బుక్‌చేసుకోవాలని కోరారు.

## ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు

*పాలకుర్తి, ఆగస్టు 20 (ప్రభాతవార్త) :*



మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ స్ఫూర్తితో తెలంగాణలో సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలన కొనసాగుతుందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ అన్నారు. ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు పాలకుర్తి మండలకేంద్రంలో స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మండలకేంద్రంలో గల రాజీవ్‌గాంధీ విగ్రహానికి పార్టీ మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆస్పత్రుల్లో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. మండలకేంద్రంలోని కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో రాజీవ్‌గాంధీ జయంతి సందర్భంగా కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో గుగ్గిళ్ల ఆదినారాయణ, భైరవ్, జలగంకుమార్, గంగు కృష్ణమూర్తినత, చిలువేరు కృష్ణమూర్తి, గోనె మహేందర్‌రెడ్డి, కమ్మగాని నాగయ్య,పన్నీరు వెంకన్న, కారుపోతుల శ్రీనివాస్, యాకసోమయ్య, రమేస్; బొమ్మగాని భాస్కర్, రమేష్; సలీం, ఐలేష్; హరీష్; భాస్కర్‌నాయక్, మణెమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కొలకత్తా ఆస్పత్రి ఘటనపై నిరసన ర్యాలీ

*దేవరుప్పుల, ఆగస్టు 20 (ప్రభాతవార్త) :*

పీజీ వైద్యురాలుపై జరిగిన హత్యాచార ఘటనను నిరసిస్తూ దేవరుప్పుల మండలం ధర్మాపురం గ్రామంలో మంగళవారం చౌరస్తాలో జైభీమ్ యూత్ ఆధ్వర్యంలో జడ్పీ స్కూల్ విద్యార్థులు పాల్గొని నిందితులను కఠినంగా శిక్షించాలని నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తంచేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా వైద్యులకు రక్షణ కల్పించాలని బాధిత కుటుంబానికి న్యాయంచేసి నిందితులకు కఠినశిక్ష పడేలా చూడాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో జైభీమ్ యూత్‌సభ్యులు ప్రశాంత్, ప్రవీణ్, విజయ్, ప్రదీప్, అనిల్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పుల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## పంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

*బచ్చన్నపేట, ఆగస్టు 20 (ప్రభాతవార్త) :*



గ్రామాల్లో పారిశుధ్య పనులు మొదలుకుని అన్నిరకాల అభివృద్ధి కార్యక్రమాల్లో కీలకంగా పనిచేస్తున్న పంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని పంచాయతీ కార్మికుల జేఏసీ జిల్లా నాయకుడు కొమురవెల్లి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీ కార్మికులకు ఇచ్చిన అన్నిరకాల హామీలను గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో కార్మికులకు న్యాయం చేయాలన్నారు. కార్యక్రమంలో తాళ్లప్రభాకర్, ఎండి.అన్వర్, నాగయ్య, బాబు రాజు, అశోక్, కిష్టయ్య, ఎల్లవ్వ, లలిత, శ్యామల, నర్సయ్య పాల్గొన్నారు.

## కోతుల దాడిలో ఉపాధ్యాయురాలికి గాయాలు

*బచ్చన్నపేట, ఆగస్టు 20 (ప్రభాతవార్త) :*



మండలంలోని బండనాగారం యుపీఎస్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వహిస్తున్న సుజాత పాఠశాలలోని ఆవరణలో ఉండగా ఒక్కసారిగా కోతుల గుంపు వచ్చి దాడిచేయడంతో ఉపాధ్యాయురాలు సుజాత కిందపడడంతో చేయి విరిగి గాయాలపాలైంది. దీంతో అక్కడే ఉన్న ఉపాధ్యాయులు ఆస్పత్రికి తరలించారు. అనంతరం ప్రధానోపాధ్యాయురాలు సిద్దయ్య మాట్లాడుతూ స్కూల్ ఆవరణలో కోతుల బెడద ఎక్కువైందని, విద్యార్థులకు, ఉపాధ్యాయులను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయని తెలిపారు. స్కూలు ఆవరణలో కూడా చెట్లు విపరీతగా పెరగడంకూడా ఒక కారణం అన్నారు.

## రుణమాఫీ వినతుల స్వీకరణ పర్యవేక్షణ

*ప్రభాతవార్త ప్రతినిధి,జనగామ :*



రైతులు రుణమాఫీపై స్వీకరిస్తున్న వినతులను జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా ఆదేశాల మేరకు జిల్లా వ్యవసాయ అధికారి వినోద్‌కుమార్ రఘునాథపల్లి మండలంలోని వ్యవసాయ శాఖ కార్యాలయాన్ని సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా రైతులతో మాట్లాడారు. రైతులకు భరోసా ఇస్తూ ప్రతీ మండలంలో ఒక వ్యవసాయశాఖ అధికారిని నియమించడం జరిగిందని, రైతులు కలిసి తమ సమస్యను పూర్తిగా వివరించాలన్నారు. రుణమాఫీలోని సాంకేతిక సమస్యలు పరిశీలిస్తున్నామని, అందువలన రుణమాఫీ రాలేదని ఆందోళన చెందరాదని ధైర్యం చెప్పారు. ప్రతీ రైతుయొక్క సమస్యను పరిష్కరించే వరకు రుణమాఫీ ప్రక్రియ కొనసాగుతుందన్నారు.

## విద్యార్థుల నైపుణ్యం పెంపొందించాలి

*దుగ్గొండి, ఆగస్టు 20, (ప్రభాతవార్త*

విద్యార్థుల నైపుణ్యం పెంపొందించే విధంగా చేయాలని ప్రధానోపాధ్యాయుడు ఎలగొండ రామస్వామి అన్నారు. దుగ్గొండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం నూతన ఆలోచనల ఆవిష్కరణ పెట్టే పోస్టుబాక్సును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల నూతన ఆలోచన విధానంను కల్పించే విధంగా చేయాలన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు మేదస్సు ను పెంచే విధంగా చేయాలన్నారు. సైన్స్‌లో ఒకరోజు ఆలోచనలే రేపటి నిజమైన ఆవిష్కరణలు కావచ్చునని తెలియజేశారు. పలు అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం సుశీల, విజయలక్ష్మి, ఎస్‌కే.అహ్మద్, ఎంఎ అజీజ్, రజిని, జుమ్మిలాల్, అరుణ, సంధ్యారాణి, మహేష్, మధుసూదన్, పీడీ ఐలయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు

నర్సంపేట, ఆగస్టు 20, ప్రభాతవార్త

స్వర్గీయ మాజీప్రధాన మంత్రి రాజీవ్‌గాంధీ జయంతి సందర్భంగా నర్సంపేట స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి తక్కళ్లపల్లి రవీందర్‌రావు రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్యగౌడ్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతి, మాజీ వైస్ ఎంపిపి చింతల సాంబరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి కాట ప్రభాకర్, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నూనె పద్మ, పట్టణ కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు ముత్తినేని వెంకన్న, మాజీ సర్పంచ్ చిలువేరు రజిని భారతి, జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ పద్మబాయి, పట్టణ కాంగ్రెస్ కార్యదర్శులు నాడెం నాగేశ్వర్లు, మోటం రవికుమార్, పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి బిట్ల మనోహర్, వజినపల్లి శారద, తదితరులు పాల్గొన్నారు.

**చెన్నారావుపేటలో...**

దేశ మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు చెన్నారావుపేటలో మంగళవారం ఘనంగా చెన్నారావుపేటలో మంగళవారం ఘనంగా జరిగాయి రాజీవ్‌గాంధీ 80వ జయంతి సందర్భంగా మండల ఉపాధ్యక్షులు నన్నెబోయిన రమేష్‌యాదవ్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు తాళ్లపెల్లి నర్సయ్యగౌడ్, జిల్లా కార్యదర్శి మొగిళి వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపిపి కేతిడి వీరారెడ్డి, మండల ప్రధాన



కార్యదర్శి, మంచాల సదయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్లు సిద్దెన రమేష్, తప్పెట రమేష్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు సంపత్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి ఆవుల రాములు, ఈర్యనాయక్, బొంత శ్రీను, మార్కెట్ డైరెక్టర్ కోరె కుమారస్వామి, కుండె కుమారస్వామి, మాజీ సర్పంచ్ మేకల నర్సయ్య, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి హరీష్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు రూపిక శ్రావణ్‌కుమార్, మెంతుల రమేష్ తోట రాము, చెవ్వ వెంకన్న, కందిక ప్రవీణ్‌కుమార్, మైనార్టీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి షేక్ కయాజ్, యువజన కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు లక్క రాజు, తదితరులు పాల్గొన్నారు.

**నెక్కొండలో...**

మండల కేంద్రంలోని రాజీవ్‌గాంధీ జయంతి సందర్భంగా స్వర్గీయ రాజీవ్‌గాంధీ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి కేక్ కట్ చేసి నివాల్లర్పించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ మాట్లాడుతూ భారతదేశ సాంకేతిక పరిజ్ఞానాకి నాంది పలికి, అణగారిన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపిన గొప్ప నాయకుడు, యువతకు స్ఫూర్తి ప్రధాత, దేశ సేవకు జీవితాన్ని దారపోసి భారతమాత ఒడిలో తుదిశ్వాస వదిలిన విషయాన్ని గుర్తిచేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్వి రావుల హరీష్‌రెడ్డి జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి రాచొండ రఘు, రామాలయ కమటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొల్లి సుబ్బారెడ్డి, చల్ల శ్రీపాల్‌రెడ్డి, ఈదునూరి సాయికృష్ణ, పొలిశెట్టి భాను, ప్రకాష్, ఈదునూరి దిలీప్, రామారపు రాము, ఆవుల శ్రీను, దూదిమెట్ల కొమురయ్య, రావుల రాజు, షబ్బీర్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

**దుగ్గొండిలో...**

స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండలంలోని గిర్నిబావి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను ఘనంగా మంగళవారం నిర్వహించారు. ముందుగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఆయన మాట్లాడుతూ బడుగు బలహీణ వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రతి నిరుపేదను ఆదుకున్నారన్నారు. గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే విధంగా ప్రతి కార్యకర్త నిరంతరం కృషి చేయాలన్నారు. పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు పార్టీలో మంచి గుర్తింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఒలిగె నర్సింగరావు, పెండ్లి వెంకటేశ్వర్లు, కొత్తకొండ చంద్రమౌళి, ఆవుల నర్సింహారెడ్డి, నల్ల యాదవరెడ్డి, బొమ్మినేని భరత్‌రెడ్డి, శివాజీ, కొత్తకొండ రవివర్మ, నాగరాజు, ప్రశాంత్, బోగి సాంబయ్య, మునుకుంట్ల రమేష్, మునికుంట్ల నాగరాజు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.




**నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం**

## ఆంక్షలు లేకుండా రుణమాఫీని అమలు చేయాలి

**-మాజీ ఎమ్మెల్యే పెద్దిసుదర్శన్‌రెడ్డి**

నర్సంపేట, ఆగస్టు 20, ప్రభాతవార్త



ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులందరికి రుణమాఫీ చేయాలని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో 40 శాతం మంది రైతన్నలకు కూడా రుణమాఫీ అందలేదని ముఖ్యమంత్రి రుణమాఫీ పూర్తయిందని మాటలు చెప్తుంటే మంత్రులు మనిషికో మాట చెబుతూ రైతన్నలకు అయోమయానికి గురి చేస్తున్నారు. అనేక ఆంక్షలు పెట్టి రైతన్నలను మోసం చేసనందుకు రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ పిలుపు మేరకు ఎలాంటి ఆంక్షలు లేకుండా రాష్ట్రంలోని రైతులందరికి రెండు లక్షల రుణమాఫీ చేయాలని కోరుతూ నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాలలో ధర్నా కార్యక్రమం నిర్వహించాలని ఆయన కోరారు.

## బాధిత కుటుంబాలకు సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కుల పంపిణి

చెన్నారావుపేట, ఆగస్టు 20, ప్రభాతవార్త



చెన్నారావుపేట మండల కేంద్రంలో సుమారు 3లక్షల యాభైవేల పైగా సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు బాధిత కుటుంబాలకు మంగళవారం అందించారు. చింతకాలయ వినోద, చింతకాయల మొగిళి గుంజె సారమ్మ, ఎడ్ల రమేష్, తదితర బాధిత కుటుంబాలకు అందించి మనోధైర్యాన్ని కల్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు తాళ్లపల్లి నర్సయ్యగౌడ్, మండల ఉపాధ్యక్షులు నన్నెబోయిన రమేష్‌యాదవ్, మార్కెట్ డైరెక్టర్ కోరె కుమారస్వామి, మాజీ సర్పంచ్ మేకల నర్సయ్య, మాజీ ఎంపిటిసి ఈర్యానాయక్, చెవ్వ సంపత్, బొంత శ్రీను, కుండె కుమారస్వామి, మెంతుల రమేష్, జయందర్‌రెడ్డి, జోరు వీరయ్య, ప్రతాప్‌రెడ్డి, వెంకన్న, తోట రాము, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు కందిక ప్రవీణ్‌కుమార్, యువజన కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు లక్కరాజు, మారెల్లి కుమారస్వామి, క్రాంతి, కుండె రవి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కుల పంపిణి చేసిన కౌన్సిలర్

నర్సంపేట, ఆగస్టు 20, ప్రభాతవార్త



పట్టణంలోని 23వ డివిజన్లో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి మాదాసి రవి ఆధ్వర్యంలో చెక్కుల పంపిణి చేపట్టారు. ఇట్టి కార్యక్రమంలో పెద్దపల్లి శ్రీను, సంగెపు తేజ, మహిళా నాయకురాలు నకినబోయిన అమల, కోమటి సరోజన, సునీత, పాల్గొన్నారు. చెక్కులు తీసుకున్న వారు కాంగ్రెస్ పార్టీకి కృతజ్ఞతలు తెలిపారు.

## బహిష్కరణకు గురిచేసిన వారిని కఠినంగా శిక్షించాలి

నల్లబెల్లి, ఆగస్టు 20, ప్రభాతవార్త

నిజామాబాద్ జిల్లాలో రజకులను సాంఘీక బహిష్కరణకు గురి చేసిన వ్యక్తులపై తక్షణమే చర్యలు తీసుకొని చట్టరిత్యా శిక్షించాలని రజక సంఘం మండల ప్రధాన కార్యదర్శి రాపాల లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని బస్టాండు కూడలిలో గల అంబేద్కర్ విగ్రహం ముందు నల్లబ్యాడ్జీలు ధరించి రజక సంఘం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాలోని జాక్రంపల్లి గ్రామంలో రజక కులస్తులను కొంత మంది చిన్నచూపు చూడటమే కాకుండా వారిని అవమానపరిచే విధంగా సాంఘీక బహిష్కరణకు గురి చేయడం బాదాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రజకులపై అనుచిత వాఖ్యలు చేసి సాంఘీక బహిష్కరణకు గురిచేసిన వ్యక్తులపై కేసు నమోదు చేయడంతో పాటు అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. సాంఘీక బహిష్కరణకు గురైన రజక సోదరులను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవడంతో పాటు ఇలాంటి సంఘటనలు మరోమారు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన చట్టాలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల కమిటీ సభ్యులు కొత్తపల్లి అశోక్, వైనాల జంపయ్య, గ్రామ ఉపాధ్యక్షులు వైనాల పెద్దవీరస్వామి, రాయరాకుల రాజేష్, రజక యువజన సంఘం నాయకులు వైనాల మధు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ యూత్ స్పోర్ట్స్ మీట్‌కు ఎంపికైన గిరిజన విద్యార్థి ఉదయ్

**-అభినందించిన ఎమ్మెల్యే దొంతి**



నర్సంపేట, ఆగస్టు 20, ప్రభాతవార్త

ఇటీవల గోవాలో గిరిజన జాతీయ స్థాయి యూత్ స్పోర్ట్స్ అండ్ ఎడ్యూకేషన్ గేమ్ ఛాంపియన్ పోటీల్లో నర్సంపేట మండలం ఇప్పల్‌తండాకు చెందిన గిరిజన విద్యార్థి దారావత్ ఉదయ్ అంతర్జాతీయ స్థాయి లాంగ్ జంప్ పోటీలకు ఎంపికైన సందర్భంగా విషయాన్ని తెలుసుకున్న నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి జిల్లా కాంగ్రెస్ సహాయ కార్యదర్శి కాంపెల్లి విజేందర్‌రెడ్డి ద్వారా ధరావత్ ఉదయ్‌ని వారి స్వగృహానికి పిలిపించుకొని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాట్లాడుతూ నర్సంపేట మండలం ఉప్పల్‌తండా గ్రామానికి చెందిన ధరావత్ ఉదయ్ బాసర ఐఐటి కాలేజిలో చదువుతూ అంతర్జాతీయ స్థాయిలో లాంగ్‌జంప్ పోటీల్లో నియోజకవర్గానికి బంగారు పథకాన్ని సాధించడం చాలా సంతోషకరమని సెప్టెంబర్ 1 నుండి 6 వరకు జరిగే ఇంటర్నేషనల్ యూత్ గేమ్స్ ఛాంపియన్షిప్ నేపాల్ దేశంలోని పోకారా పట్టణంలో నేషనల్ యూత్ స్పోర్ట్స్ అండ్ ఎడ్యూకేషన్ ఫెడరేషన్ ఇండియా తరుపున పాల్గొనబోతున్న ఉదయ్‌కి 10వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించి నేపాల్‌లో జరిగే పోటీలకు వెళ్లేందుకు నా పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇప్పల్‌తండా గ్రామ పార్టీ అధ్యక్షులు మైబు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు

భూపాలపల్లి, ఆగస్టు20, ప్రభాతవార్త
భారత దేశ మాజీ ప్రధాని, స్వర్గీయ రాజీవ్‌గాంధీ ఎన్నో సంక్షేమ పథకాలను తీసుకొచ్చి బడుగు, బలహీన వర్గాలకు పెద్దపీట వేసిన ఘనత ఆయనకు దక్కుతుందని భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణరావు అన్నారు. భూపాలపల్లి పట్టణంలో రాజీవ్‌గాంధీ 80వ జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహం వద్ద పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంఎల్ఎ ముఖ్య అతిథిగా హాజరై పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి



స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ రాజీవ్‌గాంధీ హయాంలో ఐటీ రంగంలో పెను మార్పులు తీసుకవచ్చి ఎంతో అభివృద్ధి చేయటం జరిగిందన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పోరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్‌రెడ్డి, పిసిసి మెంబర్ చల్లూరి మధు, నాయకులు చల్లూరి సమ్మయ్య, ముంజాల రవీందర్, కుర్మిళ్ల శ్రీనివాస్, దాట్ల శ్రీనివాస్, పిప్పాల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

గణపురం, ఆగస్టు 20, ప్రభాతవార్త
మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు ఒరుగంటి కృష్ణ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాజీవ్ గాంధీ వేడుక సందర్భంగా విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్ పాల్గొని మాట్లాడుతూ రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. దేశ ప్రధానిగా రాజీవ్ గాంధీ చేసిన సేవలనే ఆయన కొనియాడారు. స్థానిక సంస్థల్లో మహిళలకు 33% రిజర్వేషన్లు తీసుకొచ్చేందుకు ఆయన ఎంతగానో కృషి చేసారని, వయోజన ఓటు హక్కును 21 ఏండ్ల నుండి 18 ఎండ్లకి తగ్గించిన ఘనత శ్రీ రాజీవ్ గాంధీ గారిదని అన్నారు. టెలికాం, కంప్యూటరైజన్ రంగాలలో రాజీవ్ గాంధీ విశేష



కృషి చేసారని, సాంకేతిక రంగ అభివృద్ధికి పాటుపడ్డారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన రాజీవ్ గాంధీ ఆశయాలకు అనుగుణంగా ఉందని, ఆ మహనీయుని ఆశయాల సాధనకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని అన్నారు. పిఎసిఎస్ చైర్మన్ కన్నెబోయిన కుమార్ యాదవ్, భూపాలపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్కూరు శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ గుర్రం సదానందం గౌడ్, బీసీ సెల్ జిల్లా నాయకులు నేరెళ్ల రాజు, భూపాలపల్లి యువజన కాంగ్రెస్ నాయకులు పోశాల మహేష్ గౌడ్, మైనార్టీ నాయకులు జానీ, సీనియర్ నాయకులు కొప్పూరు శ్రీనివాస్, గడ్డం బిక్షపతి, పసునూటి శంకర్, మాజీ వార్డు సభ్యులు గంధం ఓథాకర్ రాజు నాయకులు మాదాసు వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# రూ. 2లక్షల రుణమాఫీ కాని రైతులు రైతు వేదికకు పరుగులు

**-ఇక్కడ స్టేటస్ మాత్రమే చూడబడును: వ్యవసాయ అధికారులు జవాబు**

**-దిక్కుతోచని స్థితిలో రైతన్నలు**

చిట్యాల, ఆగస్టు 20, ప్రభాతవార్త
మూడవ విడతలో రూ. 2 లక్షల వరకు రుణమాఫీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే, అనేక సాకుల నేపథ్యంలో ప్రభుత్వ అర్హులైన రైతుల వివరాలను ప్రకటించింది. అయితే వందలాది మంది రైతులకు రుణమాఫీ కాకపోవడంతో రైతన్నలు సమాచారం కోసం రైతు వేదికలకు పరుగులు తీసి సమస్యలను వ్యవసాయ అధికారులకు విన్నవించారు. వ్యవసాయ అధికారులు తమకు ప్రభుత్వం నుండి ఏలాంటి సమాచారం లేదని, కేవలం రైతుల ఆధార్ కార్డుల ఆధారంగా స్టేటస్‌లను చూసి బ్యాంకులలోకి వెళ్లాలని, చావుకబురు చల్లగా చెబుతూ దాటవేయడంతో రైతన్నలు నిరాశతో వెనుతిరుగుతున్నారు. వివరాల్లోకి వెళితే రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు మొదట లక్షలోపు, రెండో విడతలో రూ. 1.50 లక్షల వరకు, మూడో విడతలో రూ. 2 లక్షల వరకు ఉన్న రైతుల బ్యాంకు రుణాలను మాఫీ చేసి రైతులను రుణ విముక్తులన్ని చేస్తామని హామీలు ఇచ్చి అమలు పరుస్తుంది. రూ. 1.50 లక్షల వరకు అప్పు ఉన్న రైతులకు రుణాలు మాఫీ చేసి తిరిగి రుణాలను చెల్లించారు. ఇప్పటివరకు



బాగానే ఉన్నా రూ. రెండు లక్షల రుణాల మాఫీ విషయంలో అనేక ఒడుదొడుకులు పర్యవసనాల కారణంగా వేలాది మంది రైతుల రుణాలు మాఫీ కాలేదు. అయితే ప్రభుత్వం ముందుగా ప్రకటించిన విషయంలో అనేక లోటుపాట్లు ఉన్నట్లు రైతులు ఆరోపిస్తున్నారు. రేషన్ కార్డు (ఫుడ్ సెక్యూరిటీ కార్డు) ఆధారంగా రుణాల మాఫీ చేయబడుతాయని ప్రకటించి, అనంతరం రేషన్ కార్డు పరిగణలోకి తీసుకోవడం లేదని, అర్హులైన అందరికి రుణాలు చెల్లిస్తామని ప్రకటించింది. ఈ విషయం విన్న రైతులు ఎగిరి గంతేశారు. రూ. 1.50 లక్షల రుణాలు మాఫీ అనంతరం ప్రభుత్వం ఈనెల 15న రూ. రెండు లక్షల రుణాలు ఉన్న అర్హులైన రైతుల జాబితాను విడుదల చేసింది. రేషన్ కార్డుల ఆధారంగా రుణాలు పొందిన రైతుల వివరాలను ప్రకటించడంలో లోపాభూయిష్టత కనిపించడంతో వేలాది మంది రైతులు నిరుత్సాహానికి గురయ్యారు. కొత్త రేషన్ కార్డులు రాకపోవడం, భార్యభర్తల భూములపై రుణాలు ఉండటం వల్ల చాలమంది రైతులను ప్రభుత్వం అనర్హులుగా గుర్తించి రుణమాఫీ లిస్టులో వారి పేర్లను ప్రకటించకపోవడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. అయితే పూర్తి వివరాలు వ్యవసాయ శాఖ అధికారుల వద్ద ఇటు బ్యాంకు అధికారుల వద్ద ఏలాంటి సమాచారం లేకపోవడంతో రైతులు లబోదిబోమంటున్నారు. ఈ విషయం పసిగట్టిన ప్రతిపక్షాలు రైతులకు బాసటగా నిలుస్తూ, ప్రభుత్వంపై విరుచుకుపడుతున్నారు. రూ. రెండు లక్షల రుణాలకు పైబడి ఉన్న రైతులకు సంబంధించి, ప్రభుత్వం ఏలాంటి ప్రకటన జారీ చేయకపోవడం వల్ల రైతులు చిక్కుల్లో పడ్డారు. ఒకే కార్డు ఆధారంగా రుణాలు మాఫీ చేసినట్లుగా తెలుస్తుంది. అయితే రెండు లక్షల రుణాలు పైబడి ఉన్న రైతుల జాబితాను ప్రభుత్వం ప్రకటించి, ఇందుకు సంబంధించిన మార్గదర్శకాలను జారీ చేయవలసిన అవసరం ఉందని అధికారులు అంటున్నారు. మూడు విడతలు పూర్తి అయిన తర్వాత ఇక తమకు రుణమాఫీ కాబోయేమోనని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రుణమాఫీ కానీ వారు వ్యవసాయ అధికారులక గానీ, జిల్లా కలెక్టర్‌కు గానీ ఫిర్యాదులు అందజేయాలని ప్రభుత్వం ఇటీవల తెలిపిన విషయం నేపథ్యంలో అందుకు సంబంధించిన మార్గదర్శకాలు వెలువడకపోవడం వల్ల అనేకమంది రైతులు ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు. రుణమాఫీ కానీ రైతుల కోసం ప్రభుత్వం వారం రోజుల్లో ప్రకటన జారీ చేయడం జరిగిందని అధికారులు కంటితుడుపు చర్యగా రైతులను మభ్యపెడుతూ వెళ్లగొడుతున్నారని పలువురు రైతులు ప్రభాతవార్తతో తమగోడును వెల్లబుచ్చారు.

---

జయశంకర్ వార్త

జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హర్‌రావు, రేగొండ

## కేటికే 5వ గనిని సందర్శించిన మైనింగ్ అధికారి

భూపాలపల్లి, ఆగస్టు20, ప్రభాతవార్త



భూపాలపల్లి ఏరియాలోని కేటికే 5వ గనిని మంగళవారం డిడిఎంఎస్ (ఎలక్ట్రికల్) ఎస్‌కే నాగుల్ మీరా సందర్శించారు. గని ఆవరణలో సీఎండీ ఆదేశాల మేరకు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ ఆఫ్ ఏజంట్ కే వెంకటరమణ, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ జివిల్ ప్రసాద్, గ్రూప్ ఇంజనీర్ సారంగపాణి, యాక్టింగ్ మేనేజర్ ఆర్ చంద్రశేఖర్‌రావు, ఫిట్ ఇంజనీర్ కే రమేష్, పానెల్ ఇంచార్జిలు అభిషేక్, లోకేష్, శ్రీధర్, వర్క్‌మెన్ ఇన్స్‌పెక్టర్ రవీందర్, యూనియన్ నాయకులు దోర్నాల తిరుపతి, గట్టు రాజు తదితరులు పాల్గొన్నారు.

## టీఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులుగా రాజ్‌కుమార్ ఎన్నిక పట్ల హర్షం

భూపాలపల్లి, ఆగస్టు20, ప్రభాతార్త



తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా వల్లకాటి రాజ్‌కుమార్ గెలుపొందటం పట్ల జయశంకర్ భూపాలపల్లి జిల్లా కన్వీనర్ ఎలగొండ రాజేంద్రప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత గత కొన్నేళ్లుగా రాష్ట్రంలో పద్మశాలి సంఘాలు సుప్త చేతనావస్థలో ఉండి ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా జాతి అస్తిత్వం కోల్పోయే పరిస్థితులలో ఉన్నప్పుడు ఏకసంఘంగా ఉండాలని ప్రముఖ పారిశ్రామికవేత్త, పద్మశాలి ముద్దుబిడ్డ, దివంగత రామా శ్రీనివాస్ తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘంను రిజిష్ట్రేషన్ చేయించి, ప్రభుత్వ గుర్తింపు సాధించి రాష్ట్ర వ్యాప్తంగా సభ్యత్వ నమోదు చేపట్టి ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలకు నాంది పలకటం జరిగిందన్నారు. ఈనెల 18న తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాలకు చెందిన పద్మశాలి ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోగా వల్లకాటి రాజ్‌కుమార్ 13401 ఓట్ల మెజార్టీతో విజయం సాధించటం జరిగిందన్నారు. ఆయన నేతృత్వంలో తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం మరింత ముందుకు పోవటంతో పాటు పద్మశాలి కులస్తులు అభ్యున్నతికి కృషి చేస్తారని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో కో కన్వీనర్ అడ్డగట్ల శ్రీధర్, సభ్యులు క్యాతం అనిల్‌కుమార్, నిమ్మల దశరథం, శేఖర్‌నానిలతో పాటు జిల్లా నాయకులు తౌటం ప్రభాకర్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## నూతన మేనేజర్‌కు సన్మానం

భూపాలపల్లి, ఆగస్టు20, ప్రభాతార్త
భూపాలపల్లి ఏరియా కేటికే 1వ గని మేనేజర్‌గా తిరుపతి బదిలీపై రాగా మంగళవారం తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ బడితెల సమ్మయ్య ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ వైస్ ప్రసిడెంట్ నల్లబెల్లి సదానందం, ఫిట్ సెక్రటరీ అన్నాడి మల్లారెడ్డి, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ తాండ్ర మొగిలి, నాయకులు రాజు, శంకర్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.



# భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

మహబూబాబాద్,ఆగస్టు20,ప్రభాతవార్త

రానున్న ఐదు రోజులు భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర రెవెన్యూ,సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం హైద్రాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా భారి వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జిల్లాస్థాయి అధికారులు అప్రమత్తంగా ఉండి ప్రాణ, ఆస్థినష్టం జరుగకుండా చూసుకోవాలన్నారు.



రాష్ట్రవ్యాప్తంగా ఎల్ఆర్ఎస్, ధరణి ధరఖాస్తులు అధికశాతం పెండింగ్‌లో ఉన్నాయని వాటిని పరిశీలించి అర్హత గల ధరఖాస్తులను ప్రభుత్వ నిబంధనల మేరకు ఆమోదించాలన్నారు. రెవెన్యూ, ఎల్ఆర్ఎస్‌లకు సంబందించి జిల్లాలకు ప్రత్యేక అధికారులను నియమించాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో అధికారులు అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేవలు అందించాలని కోరారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అధనపు కలెక్టర్‌లు లెనిన్‌వత్స ల్‌టోప్పో, డేవిడ్, ఆర్డీవోలు అలివేలు, నర్సింహరావు, డిపిఓ హరిప్రసాద్, ఈఈ బీమ్లనాయక్, తహశీల్దార్లు భగవాన్‌రెడ్డి, భద్రకాళి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మార్కెటింగ్‌శాఖ డైరెక్టర్‌ను కలసిన దడవై సంఘం

మహబూబాబాద్,ఆగస్టు20,ప్రభాతవార్త



రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ డైరెక్టర్‌గా అధనపు బాధ్యతలు స్వీకరించిన ఐఏఎస్ ఉదయ్‌కుమార్‌ను రాష్ట్ర మార్కెట్ దడవై సంఘం అధ్యక్షుడు సురేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు సమస్యలను విన్నవించగా ఓపికిగా విని న్యాయమైన సమస్యలను కచ్చితంగా పరిష్కరిస్తానని హామి ఇచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## దోమలు ప్రజారోగ్యానికి ప్రధాన శత్రువులు

మహబూబాబాద్,ఆగస్టు20,ప్రభాతవార్త



దోమలు ప్రజారోగ్యానికి ప్రధాన శత్రువులని జిల్లా ఉప మాస్‌మీడియా అధికారి ప్రసాద్ అన్నారు. మంగళవారం ప్రభుత్వ ఫార్మసి కళాశాలలో ఇంచార్జ్ డాక్టర్ కేదారేశ్వరి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1897ఆగస్టు20న సర్ రోనాల్డ్ రాస్ అనే శాస్త్రవేత్త మలేరియా వ్యాది దోమల ద్వారా వ్యాప్తి చెందుతుందని ప్రపంచానికి చాటి చెప్పాడన్నారు. దీంతో ఆగస్టు 20న ప్రపంచ దోమల దినోత్సవంగా జరుపుకుంటామని అన్నారు. దోమలు మురికి నీటిలో నిల్వ ఉంటాయని అవి వ్యాదులకు కారకం అవుతాయని వాటి నిర్మూలనకు చుట్టుప్రక్కల నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రైడే ఫ్రైడే నిర్వహించాలన్నారు. జ్వరం వచ్చిన వారందరు విదిగా ఆరోగ్య కార్యకర్తలచే చికిత్స తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, రవీందర్‌రావు, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్సైని కలసిన కాంగ్రెస్ నాయకులు

కురవి,ఆగస్టు20,ప్రభాతవార్త



మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో విదులు నిర్వహిస్తున్న ఎస్సై సతీష్, ఏఎస్సై వెంకన్నను మంగళవారం కురవి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నారాయణ రాజేంద్ర కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బొకే అందజేసి శాలువాతో సత్కరించారు. ఆయన వెంట ఎస్ఎంసి చైర్మన్ మిర్యాల లక్ష్మయ్య, ఎస్సి సెల్ మండల అధ్యక్షుడు కామిండ్ల వీరన్న, ఆనందం, నాగరాజు, వీరన్న, శ్రీనివాస్, నాగరాజు, వీరన్న, కత్తి వెంకన్న తదితరులు ఉన్నారు.

## అత్యాచార నిందితులను కఠినంగా శిక్షించాలి

-గుగులోతు కిషన్‌నాయక్

మహబూబాబాద్ నెహ్రూ సెంటర్,ఆగస్టు20,ప్రభాతవార్త



కోల్‌కతలోని ఆర్‌జి ఆర్ హాస్పిటల్‌లో ట్రైనింగ్ వైద్యురాలిపై అత్యాచారం చేసి అతికిరాతకంగా హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని తెలంగాణ గిరిజన సామాజిక చైతన్య వేధిక వ్యవస్థాపక అద్యక్షుడు గుగులోతు కిషన్‌నాయక్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక అంబేద్కర్‌సెంటర్‌లో దళిత, గిరిజన ప్రజా సంఘాలతో కలసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కళాశాల ప్రిన్సిపల్ సందీప్‌ఘోష్‌పై హత్యాచార కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఆ రాష్ట్ర అసమర్ధ మహిళ ముఖ్యమంత్రి మమత బెనర్జి తన పదవికి రాజీనామ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కేసును తప్పుదారి పట్టించేందుకు ప్రిన్సిపల్ మొదటగా ఆత్మహత్యగా చిత్రీకరించారని ఈ ఘటనలో కేవలం ఒక్క నిందితున్ని పట్టుకొని చేతులు దులుపుకున్నారని ఆరోపించారు. వెంటనే డాక్టర్ మౌమిత హత్యకు బాద్యులైన వారితో పాటు వారి వెనుక ఉన్న రాజకీయ గుండాలను అదుపులోకి తీసుకొని బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ గుగ్గిళ్ళ పీరయ్య, ఎల్‌హెచ్‌పిఎస్ భీమానాయక్, కెవిపిఎస్ రామ్మూర్తి, మైనార్టీ సంఘం ఎక్బాల్, మోహన్‌నాయక్, మహేందర్, బిక్షపతి, భీమా, మంగిలాల్, వెంకన్న, ఖాదర్‌పాషా, నేతాజి, శ్రీనివాస్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

మరిపెడ,ఆగస్టు20,ప్రభాతవార్త



డోర్నకల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే(మాజి గిరిజన శాఖ మంత్రి) డిఎస్ రెడ్యానాయక్ జన్మదిన వేడుకలను మంగళవారం చిన్నగూడూరు మండలం ఉగ్గంపల్లిలోని మంచ్యాతండాలోని తన నివాసంలో నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యుల మద్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు భారీ కేక్ కట్‌చేసి గజమాలతో ఎమ్మెల్యే దంపతులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి తేజావత్ శారధరవీందర్, మాజి ఎంపిపి గుగులోతు అరుణరాంబాబు, మున్సిపల్ చైర్‌పర్సన్ గుగులోతు సింధూరకుమారి, ఎ1 కాంట్రాక్టర్ అచ్యుతరావు, మాజి ఎంపిపి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫి కాలేదని రైతుల ఆందోళన

బయ్యారం,ఆగస్టు20,ప్రభాతవార్త

మండల రైతులు రుణమాఫి విషయంలో సిఎం రేవంత్‌రెడ్డి స్పందించి చొరవ తీసుకొని రుణమాఫిని సక్రమంగా అమలు చేయాలని మంగళవారం రైతులు మండలకేంద్రంలో రాస్తారోకో నిర్వహించి ఆందోళన చేపట్టారు. బ్యాంకు అధికారులు రైతుల పేర్లు పంపించే విషయంలో అవకతవకలు జరిగి సాంకేతిక సమస్యల వల్ల బయ్యారం మండల రైతుల రుణమాఫి విషయంలో అన్యాయం జరిగిందన్నారు. అదేవిధంగా రేషన్‌కార్డు ప్రకారం రైతు కుటుంబానికి రెండు లక్షల కంటే పైన ఉన్న రుణాలను కట్టాలనే షరతులు కాకుండా రెండు లక్షల వరకు రుణమాఫి చేసి రైతులకు న్యాయం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. రాస్తారోకో విషయం తెలుసుకున్న ఎస్సై తిరుపతి రుణమాఫి కాని రైతులకు నచ్చచెప్పి న్యాయం జరిగేలా చూస్తామని హామి ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు.

# మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల

## దేశానికి రాజీవ్ సేవలు మరువలేనివి

-బడుగుబలహీనులకు బాసటగా నిలిచిన ప్రజానేత రాజీవ్‌గాంధీ

-కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు షేక్.తాజోద్దిన్

-ఘనంగా రాజీవ్‌గాంధీ 80వ జయంతి

మరిపెడ,ఆగస్టు20,ప్రభాతవార్త



భారతదేశ అభివృద్ధిలో, దేశంలో ఐటి రంగం ఏర్పాటు చేసి ప్రపంచ దేశాల నుండి పెట్టుబడులు రప్పించడంలో మాజీ ప్రధాని, దివంగత రాజీవ్‌గాంధీ కృషి ఎనలేనిదని కాంగ్రెస్ మరిపెడ పట్టణ అధ్యక్షుడు షేక్ తాజోద్దిన్ అన్నారు. మంగళవారం రాజీవ్‌గాంధీ 80వ జయంతిని పురస్కరించుకొని మున్సిపల్ కేంద్రంలో రాజీవ్‌గాంధీ విగ్రహానకిఇ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి ఆయన చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. బడుగు బలహీన వర్గాలు, వెనుకబడిన కులాల అభ్యున్నతికి రాజీవ్‌గాంధీ ఎంతో కృషి చేశారన్నారు. దేశంలో విప్లవాత్మక మార్పులతో అన్నివర్గాలను కలుపుకపోతు ముందుకు సాగిన దేశ నేత రాజీవ్‌గాంధీ అని కొనియాడారు. అలాంటి మహానేత విగ్రహం అసెంబ్లీ ప్రాంగాణంలో ఏర్పాటు చేయడం హర్షనీయం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ప్రజా పాలన సాగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రవినాయక్, ఎస్సిసెల్ రజినికాంత్, పట్టణ యూత్ అధ్యక్షుడు నర్సింహరెడ్డి, నాయకులు రంగయ్య, ఉపేందర్, అలువాల ఉపేందర్, ప్రమోద్, లక్ష్మినారాయణ, మహేష్, సాయి, నవీన్, రమేష్, సుధాకర్, వెంకటసాయి, రవి, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## రెండు లక్షల రుణమాఫి రైతులకు సక్రమంగా అమలు చేయాలి

-సిపియం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్

కురవి,ఆగస్టు20,ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రెండు లక్షల రుణమాఫి రైతులందరికి సక్రమంగా వర్తించేవిధంగా చర్యలు తీసుకోవాలని సిపియం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆమెడ నాగయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో 50శాతం కంటే లోపే రెండు లక్షల రుణమాఫి అమలు జరిగిందని, తక్షణమే సంబందిత అధికారులు స్పందించి రైతులందరికి వర్తించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామి మేరకు ఎలాంటి షరతుల్లేకుండా రుణమాఫి అమలు చేయాలన్నారు. అదేవిధంగా కొత్త రుణాలను వెంటనే మంజూరు చేయాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామిల మేరకు నూతన పెన్షన్ విధానం, కొత్త రేసన్‌కార్డులు, తదితర హామిలన్నింటని త్వరితగతిన అమలు చేయాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆకుల రాజు, మండల కార్యదర్శి మలేడి కోటయ్య, ఉప్పలయ్య, మల్సూర్, కృష్ణయ్య, కిషన్, మల్లయ్య, తిరుపతి, రాములు, మల్లయ్య, శ్రీనివాస్, జ్యోతిబసు, వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## భారత్‌బంద్‌ను విజయవంతం చేయాలి

మరిపెడ,ఆగస్టు20,ప్రభాతవార్త

మాలల హక్కుల కోసం తలపెట్టిన భారత్‌బంద్‌ను విజయవంతం చేయాలని మాలల మండల అధ్యక్షుడు గుమ్మిడెల్లి ప్రభాకర్ పార్టీ శ్రేణులను కోరారు. మంగళవారం మున్సిపాలిటి కేంద్రంలోని ఆర్ అండ్ బి అతిధి గృహం ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మాల, మాదిగలంతా ఒక కుటుంబంలా కలసిమెలసి ఉంటున్నామన్నారు. ఏబిసిడి వర్గీకరణతో ఇరు వర్గాల మద్య తగాదాలు పెట్టవద్దన్నారు. కొంతమంది నాయకులు తమ స్వప్రయోజనాలు, రాజకీయ ప్రయోజనాల కోసం సుప్రింకోర్టుకు వెళ్లి ఎబిసిడి వర్గీకరణ చేయించడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నవీన్, వెంకన్న, ఐలమల్లు, వీరమల్లు తదితరులు పాల్గొన్నారు.

## నూతన మండల వ్యవసాయ అధికారిగా యాస్మిన్

నెల్లికుదురు,ఆగష్టు 20, ప్రభాతవార్త



మండలానికి నూతన వ్యవసాయ అధికారిగా షేక్ యాస్మిన్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా 'ప్రభాతవార్త'తో మాట్లాడుతూ.... తాము వ్యవసాయ అధికారుల 2017సం.బ్యాచ్‌కు చెందగా కరీంనగర్ జిల్లాలోని రామడుగు మండల వ్యవసాయ అధికారిగా విధులు నిర్వహిస్తున్న క్రమంలో ప్రస్తుతం బదిలీల్లో భాగంగా నెల్లికుదురు మండల నూతన వ్యవసాయ అధికారిగా బాధ్యతలు స్వీకరించినట్లు తెలిపారు.నిత్యం రైతులకు అందుబాటులో ఉండటంతోపాటు తమ శాఖ ఉద్యోగులు ఏఈఓలను క్లస్టర్ల వారిగా ఆయా రైతు వేదికల్లో అందుబాటులో ఉంచుతూ రైతులకు పంట తెగుళ్ళ నివారణ, సందేహాలు,సలహాలతోపాటు ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం రైతులకు చేస్తున్న రుణమాఫీ విషయంలో సందేహాలను నివృత్తి చేస్తు,ఏదేని కారణాల వలన రుణమాఫీ కాకుండా ఉన్న రైతులనుండి ధరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు తెలిపారు.అదే విదంగా మండలంలోని చిన్ననాగారం క్లస్టర్ ఏఈఓగా ఇస్లావత్ రవి బాధ్యతలు స్వీకరించారన్నారు ఏఈఓలు వల్లంల ప్రవీణ్, ముజాహిద్, మణికంఠ,చందన,కళ్యాణి పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల విద్యార్థుల అవగాహణ అవసరం : డిఎస్పీ

### మహిళల భద్రత,సైబర్ క్రైం,మత్తుపదార్థాలపై విద్యార్థులకు షీ టీం అవగాహణ

నెల్లికుదురు, ఆగష్టు 20, ప్రభాతవార్త



విద్యార్థిని,విద్యార్థులకు మహిళల భద్రత,సైబర్ క్రైం, మత్తుపదార్థాలపై అవగాహణ కలిగి ఉండటం ఎంతో అవసరం అని తొర్రూరు డిఎస్పీ సురేష్ సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని ఫంక్షన్‌హాల్‌లో విద్యార్థులకు షీ టీం వారిచే అవగాహణ కార్యక్రమాను జిల్లా ఎస్పీ సుధీర్ రామ్‌నాద్ కేకన్ ఆదేశాల మేరకు నిర్వహించారు.ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ.... విద్యార్థులు అపరిచిత వ్యక్తులో పోన్‌కాల్‌లోకానీ, వాట్సఫ్‌కాల్‌లో గాని మాట్లాడవద్దని,అపరిచిత వ్యక్తుల నుండి వచ్చిన లింక్‌లను ఓపెన్ చేయొద్దని,మానవ అక్రమ రవాణ లాంటి సంఘటనలు జరిగినప్పుడు 1930,మహిళలు ఆపదలో ఉన్నప్పుడు 100కి కాల్ చేయాలన్నారు.ఆడవాళ్ళు ఒంటరిగా ప్రయాణిస్తున్నప్పుడు ఏదైన సమస్యవస్తే టి..సేఫ్‌యాప్‌ను వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తొర్రూరు సిఐ జగదీష్,స్థానిక ఎస్సై రమేష్‌బాబు,షీ టీంఎస్సై సునంద,షీటిం ఏఎస్ఐ అనందం,మహిళ పోలీసు పార్వతి,భరోసా సిబ్బంది జయశ్రీ,రేణుక తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాధాల నివారణకు గుంతల పూడ్చివేత : సిఐ జగదీష్

నెల్లికుదురు, ఆగష్టు 20, ప్రభాతవార్త



ప్రమాధాలు జరిగే ప్రాంతాన్ని గుర్తించి స్థానిక ఎస్సై రమేష్ బాబు చొరవతో తెప్పించిన మూడు టిప్పర్ల కంకరతో గుంతలను పూడ్చి తాత్కాలిక చర్యలు చేపట్టినట్లు తొర్రూరు సిఐ జగదీష్ తెలిపారు.మండల కేంద్రంలోని భస్టాండ్ ఏరియాలో డివైడర్‌కు సమీపంలో వాహానాల చక్రాలు గుంతల్లో ఇరుక్కుపోయ్యేంత లోతైనా గుంతలేర్పడి వాహన ఛోదకులకు ఇబ్బందిగా మారి,ప్రమాధాలు జరుగడానికి అవకాశంగా ఉన్న రొడ్డుగుంతలను పోలీసులు గురువారం పూడ్చి వేయడంతో వాహన ఛోదకులు ఊపిరిపీల్చుకుంటూ హాయిగా ప్రయాణం కొనసాగిస్తున్నారు.కాగ పోలీసులు చేపట్టిన ఈ కార్యక్రమం పట్ల వాహన చొదకులతోపాటు ప్రజలు అభినందిస్తున్నారు.

## ఎర్రబెల్లిగూడెంలో ఉచిత అరోగ్య శిభిరం

నెల్లికుదురు,ఆగష్టు 20, ప్రభాతవార్త

మండలంలోని ఎర్రబెల్లిగూడెం గ్రామంలో జనవికాసా సేవాసంస్థ ఆధ్వర్యంలో హన్మకొండకు చెందిన లక్ష్మీనర్సింహ అస్పటల్‌వారిచే స్రీవైద్య నిపుణులతో ఉచిత అరోగ్య శిబిరం నిర్వహించి,ఉచితంగా మందులను పంపిణీ చేసినట్లు జనవికాసా సేవాసంస్థ కోఆర్డీనేటర్ ఎం రమ తెలిపారు. హస్పత్రికి చెందిన డాక్టర్ నిఖిత్,సుభాష్,క్రిష్ణవేణి,ప్రసన్న,రాజేష్ బాలవికాస కోఆర్డీనేటర్ సరిత,గ్రామ ప్రజలు,మహిళలు పాల్గొన్నారు.

## ఎస్పైని కలిసిన ఆటో యూనియన్ నాయకులు

నర్సింహులపేట,ఆగష్టు 20, ప్రభాతవార్త



నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై సురేష్‌ను మండలంలోని పడమటిగూడెం గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీకి చెందిన మండల వెంకటేశ్వర ఆటోయూనియన్ నాయకులు ఎస్సైని మర్యాద పూర్వకంగా కలుసుకుని శాలువాతో సన్మానించారు. టిఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపిటిసి రమేష్‌రెడ్డి,యూత్ ప్రధాన కార్యదర్శి శ్రీశైలం, లింగయ్య,యాకన్న ఆటో యూనియన్ నాయకులు రాజు, రమేష్, సరేష్,రవి,శ్రీకాంత్,రామకృష్ణ,యాకయ్య,బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి

నెల్లికుదురు, ఆగష్టు 20, ప్రభాతవార్త



నేటి తరానికి కంప్యుటర్‌ను పరిచయం చేసిన మహానీయులు,స్వర్గీయ మాజీ భాతరప్రధాని రాజీవ్‌గాంధీయే అని పలువురు ముఖ్య కాంగ్రేస్ నేతలు వాఖ్యనించారు. మంగళవారం మండల కేంద్రంలో మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలో భాగంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళ్ళర్పించారు.ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు గుగులోతు బాలాజీ నాయక్,డిసిసి ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి,కిసాన్‌సెల్ కాంగ్రేస్‌పార్టీ రాష్ట్ర కోఆర్డీనేటర్ పెరుమాండ్ల గుట్టయ్య గౌడ్,జిల్లా నాయకులు దాసరి ప్రకాష్,యూత్ కాంగ్రేస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మద్ది రాజేష్,మాజీ సర్పంచ్ నరేష్, అశోక్,సాయి,లచ్చిరాం తదితరులు పాల్గొన్నారు.

నర్సింహులపేట : దేశం కోసం ప్రాణాలు త్యాగచేసిన మహానీయులు స్వర్గీయ మాజీ భాతరప్రధాని రాజీవ్‌గాంధీ అన్ని కాంగ్రేస్ మండల పార్టీ అధ్యక్షులు జినుకల రమేష్ అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని రాజీవ్‌చౌరస్తాలో మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలో భాగంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళ్ళర్పించారు.ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి సోమిరెడ్డి,బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు రాజశేఖర్,ఎస్సీ,ఎస్టీ మైనార్టీ సెల్‌ల మండల అధ్యక్షులు దస్రునాయక్,ఏకె ఖాన్,నాయకులు రఫీ,వాసు,సీతారాం నాయక్, రామకృష్ణ, యాదగిరి,యాకయ్య,మధు,అశోక్,శ్రీనివాస్ పాల్గొన్నారు.

## భారత్ బంద్‌ను విజయవంతం చేయాలి

తొర్రూరు,ఆగష్టు 20,ప్రభాతవార్త



సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై పునఃసమీక్ష చేయాలని డిమాండ్ చేస్తూ నేటి బందుకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని జాతీయ మాల మహానాడు జిల్లా అధికార ప్రతినిధి చిట్టి మల్ల మహేష్ కోరారు.మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అన్నదమ్ములుగ కలిసి ఉన్న దళితులను వారి స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం సీట్ల కోసం వర్గీకరణ పేరుతో విభజన చేయాలని ఆలోచనతో సుప్రీంకోర్టు ద్వారా తీర్పు వచ్చేలా చేయడం సబబు కాదని విమర్శించారు.దీనికి నిరసనగా నేటి బందుకు అన్ని వర్గాల ప్రజలు వ్యాపార సంస్థలు ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగ వాణిజ్య వ్యాపార విద్యాసంస్థలు మద్దతు ఇచ్చి విజయవంతం చేయాలని కోరారు. బీఎస్పీ పాలకుర్తి నియోజకవర్గ అధ్యక్షులు ఇదునూరు ప్రసాద్ మాలమహానాడు మండల అధ్యక్షులు అనపర్తి నగేష్,నాయకులు రాకేష్ శ్రీకాంత్ కిరణ్ రాజు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుక

దంతాలపల్లి,ఆగష్టు 20, ప్రభాతవార్త

దోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ పట్టినరోజు వేడుకను మంగళవారం స్వగృహం ఉగ్గంపల్లి గ్రామంలో పార్టీ నాయకులు,కార్యకర్తల మద్య ఘనంగా నిర్వహించారు.కాగ మండలానికి చెందిన నాయకులు పలువురు మాజీ ఎమ్మెల్యేను కలుసుకుని పుష్పగుచ్చాన్ని అందచేసి,శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు అందచేశారు.ఈ మాజీ జడ్పివైస్ ఛైర్‌పర్సన్ నూకల వెంకటేశ్వర్‌రెడ్డి, మాజీ రైతు సమితి మండల అధ్యక్షులు ఒల్లాద్రీ మల్లారెడ్డి,మండలపార్టీ అధ్యక్షులు ధర్మారపు వేణు,ఎస్సీ సెల్ అధ్యక్షులు మద్దిరాల వీరస్వామి, యూత్‌నాయకులు వీరబోయిన కిషోర్,సోషల్ మీడియా మండల అధ్యక్షులు చిల్లా రామకృష్ణ,నాయకులు గోడిశాల సంజీవరావు, రాచకొండ రామ్మూర్తి,మంగి రాంమ్మూర్తి,చిరగని సుధాకర్‌లతోపాటు పలువురు మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## కుక్కల బెడదను నియంత్రించాలి

తొర్రూరు,ఆగష్టు 20,ప్రభాతవార్త



పట్టణ కేంద్రంలో కుక్కల బెడదను నియంత్రించాలని భారతీయ జనతా యువమోర్చా (బీజేవైం) ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక మున్సిపల్ కమీషనర్ కు వినతి పత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా బీజేవైఎం మానుకోట జిల్లా ప్రధాన కార్యదర్శి కాగు నవీన్ మాట్లాడుతూ పట్టణంలో రోజురోజుకూ కుక్కల బెడద ఎక్కువైందని,పట్టణంలో ఏ వీధిలో చూసిన ఇరవై నుంచి ముప్పై కుక్కలు గుంపులుగా చేరి ప్రజలను ఇబ్బందులు పెడుతున్నాయని,ముఖ్యంగా రాత్రి సమయంలో ఒంటరిగా నడిచి వెళ్ళే వారికి ద్విచక్ర వాహనాలపై వెళ్ళే వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి అని ఆవేదన వ్యక్తం చేశారు.కుక్కల బెడద నుంచి తొర్రూరు పట్టణ ప్రజలను కాపాడాలని కోరారు.కుక్కల నియంత్రణ కోసం ఏర్పాటు చేసిన ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్‌ను వెంటనే వినియోగం లోకి తేవాలి అని కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ తొర్రూరు అర్బన్ ప్రధాన కార్యదర్శి పైండ్ల రాజేష్,అర్బన్ ఉపాధ్యక్షుడు గట్ల భరత్,అర్బన్ కార్యదర్శులు నడిగడ్డ సందీప్,తాటి జగదీష్,బీజేవైఎం అర్బన్ ఉపాధ్యక్షుడు జాలిగామ శోభన్ తదితరులు పాల్గొన్నారు.

## దళితుల భూమిని ఆక్రమించుకోలేదు

దంతాలపల్లి,ఆగష్టు 20, ప్రభాతవార్త



మండలంలోని నిదానపురం గ్రామంలో దళితుల భూమిని ఆక్రమించుకున్నట్లుగా వివిధ పత్రికల్లో వచ్చిన కథనాలతో స్పందించిన తాము ఏలాంటి భూమిని ఆక్రమించుకోలేదని పత్రికల ద్వార తెలుపుతున్నట్లు అగ్రామ మాజీ సర్పంచ్ పెండ్యాల నరేష్ తెలిపారు.ఈ సందర్భంగా మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ....గతంలో రెవిన్యు అధికారులు పల్లెప్రగతిలో భాగంగా నర్సరీ,డంపింగ్ యార్డుకొరకు సర్వే చేసి జిపికి అప్పచెప్పన తరువాతనే అస్థలంలో పనులు మొదలు పెట్టామని,అందుకు సంబందించిన ఆదారాలు చూపుతూ వివరణ అందించారు.గత 5సంవత్సరాలు దళితబిడ్డగా గ్రామసర్పంచిగా సేవలు అందించామని,అస్థలంలో డంపింగ్‌యార్డు, నర్సరీ నిర్మాణం చేయగా,ఏమైన భూమి మిగిలితే తదుపరి గ్రామప్రజల అభిప్రాయం మేరకే దేవాలయం గుడిని నిర్మించాలని తీర్మాణం కూడ చేశామన్నారు.దీనిని కొందరు వ్యక్తులు రాజకీయం చేస్తు పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారు తప్పా..నేను ఏలాంటి భూమిని అక్రమించుకోలేదని,నాపై చేసిన అరోపనలు నిరాధారామైనని,తీవ్రంగా తాము ఖండిస్తున్నామన్నారు.

## మందు డబ్బాతో రైతు నిరసన

ఇనుగుర్తి,ఆగష్టు 20, ప్రభాతవార్త



తహశీల్దార్ కార్యాలయం ముందు మందు డబ్బాతో రైతు నిరసన వ్యక్తం చేసిన సంఘటన మంగళ వారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే....బాదితుడు గుగులోతు పీర్య తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి....వీరారెడ్డిపల్లికి చెందిన తన వ్యవసాయ భూమి 16గుంటలు ఉండగా 1125/2సర్వే నెంబర్లో 16గుంటల పట్టా అయ్యిందని,ఇప్పుడు మాత్రం ఆ 16గుంటలు కూడ ధరణిలో రావడం లేదన్నారు.ఇదే నెంబర్‌పై బొల్లికొండకు చెందిన బానోతు మౌనికకు 32గుంటల భూమిని రెవిన్యు అధికారులు పట్టాచేశారని వాపోయ్యాడు.కాగ గతంలో హైకోర్టునుండి కలెక్టర్ శశాంకకు స్వెతం తన భూమి తనకు సర్వేచేసి పట్టాచేయించాలని నోటీసులు పంపగా సర్వే చేసి పట్టాచేశారు.కానీ పట్టాచేయలేదని ఇప్పటికైనా అధికారులు పట్టించుకోని తన భూమి తనపేరుమీద పట్టాచేయాలని లేని యెడల మరణం తప్ప ఇంకోదారి లేదని వాపోతున్నాడు.

# ఉద్యోగాల పేరుతో మోసం చేసిన నింధితులు అరెస్టు

### వివరాలు వెల్లడించిన ఏసీపీ కిరణ్‌కుమార్

నర్సంపేట, ఆగష్టు 20, ప్రభాతవార్త






పట్టణంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ కొంత మంది ప్రైవేటు వ్యక్తులు డబ్బుల వసూళ్లకు పాల్పడ్డారని సంబంధిత ఏజెన్సీ నిర్వాహకుల ఫిర్యాదు మేరకు నిందితులను అరెస్టు చేసినట్లు స్థానిక ఏసీపీ కిరణ్‌కుమార్ తెలిపారు. మంగళవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణంలో నవోదయ ఏజెన్సీ నిర్వహిస్తున్న పిండి స్వప్న ఫిర్యాదు మేరకు ఉద్యోగాల పేరుతో మోసం చేసిన పరకాల పట్టణం పద్మశాలి కాలనీకి చెందిన కోరండ్ల శివ, మండలంలోని ఇప్పల్‌తండాకు చెందిన ధరావత్ శరత్‌చంద్ర సంగెం మండలం గవిచర్ల గ్రామానికి చెందిన ఎండి ఖాజామైనోద్దీన్‌లను అరెస్టు చేశామని వీరి నుండి రూ.7,350000 నగదు మూడు మొబైల్‌ఫోన్లు, టాటా విస్తాకార్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీరితో పాటు వరంగల్ దేశాయిపేటకు చెందిన అకినపల్లి కవిత అనే నింధితురాలు పరారీలో ఉన్నట్లు తెలిపారు. పై వ్యక్తులు ఈ నెల 16న నాంచారి కుమారస్వామి అనే వ్యక్తికి ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి రూపాయలు పదివేలు తీసుకున్నారని ఏజెన్సీ నిర్వాహకురాలు ఫిర్యాదు చేయగా ఇట్టి విషయమై కూపీలాగడంతో నింధితులు 17 మంది వద్ద రూ.7,350000 వసూలు చేసినట్లు తెలిపారు. వీరిపై కేసు నమోదు చేసి జైలుకు పంపనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సిఐ రమణమూర్తి, సిబ్బంది పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## ఐదవ అంతస్తు లిఫ్టు పైనుండి పడి ఆర్టీసి డ్రైవర్ కుటుంబానికి తీవ్ర గాయాలు

నర్సంపేట, ఆగష్టు 20, ప్రభాతవార్త





రాఖీ పండుగకు ఒక రోజు ముందు ఆర్టీసి నర్సంపేట డిపోకి చెందిన ఓ డ్రైవర్‌తో సహా అతని కుటుంబం ఖమ్మం జిల్లాలోని ఓ అపార్ట్‌మెంట్‌లోని 5వ అంతస్తు లిఫ్ట్‌పై నుండి ప్రమాదవశాత్తు పడి తీవ్ర గాయాల పాలయ్యారు. కేటిడి అశోక్‌రెడ్డికి స్వయాన సోదరుడైన కమలాకర్‌రెడ్డి గృహ ప్రవేశానికి భార్య భవాని, అల్లుడు గంగిడి క్రాంతి కుమార్‌రెడ్డితో కలిసి ఖమ్మం జిల్లాలోని కాలువ ఒడ్డు ప్రాంతానికి ఆదివారం వెళ్లారు. గృహ ప్రవేశం అనంతరం అశోక్‌రెడ్డితో కలిసి ముగ్గురు లిఫ్ట్‌లో కిందకి బయలు దేరారు. అకస్మాత్తుగా ఐదవ అంతస్తు నుండి ప్రమాదవశాత్తు లిఫ్ట్ బలంగా పడిపోడంతో డ్రైవర్ అశోక్‌రెడ్డికి ఎడమకాలు, భార్య భవానికి రెండు కాళ్లు, అల్లుడి క్రాంతి కుమార్‌రెడ్డికి కుడికాలు విరిగి తీవ్ర గాయాలయ్యాయి. లిఫ్టులోనే కూలబడ్డారు అశోక్‌రెడ్డికి కాలు విరగడంతో పాటు వెన్నుపూస 32 బి వద్ద కూడా గాయాలయ్యాయి. దీంతో వారిట్లో రాఖీ పండుగకు ముందే విషాదం నెలకొంది. వెంటనే వారిని అశోక్‌రెడ్డి బంధువులు ఖమ్మంలోని ఓ ప్రైవేటు హాస్పిటల్‌కు చేర్చారు. అక్కడ ప్రథమ చికిత్స అందించిన అనంతరం వారిని ఆర్టీసికి చెందిన సికింద్రాబాద్‌లోని తార్నాక హాస్పిటల్‌కు తరలించారు. ప్రస్తుతం వారికి డాక్టర్లు చికిత్స అందిస్తున్నారు.

## రాజీవ్‌గాంధీ సేవలు మరువలేనివి

### -మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి

పరకాల, ఆగష్టు 20, ప్రభాతవార్త



భారతదేశాన్ని అనేక రంగాల్లో అభివృద్ధి చేసిన ధ్రువతార అసమాన సమాజంగా ఉన్న భారతదేశాన్ని ఒకే తాటిపై నిలిపిన మహోన్నతమైన వ్యక్తి రాజీవ్‌గాంధీ, భారత దేశానికి ఆయన చేసిన సేవలు మరువలేనివని పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి అన్నారు. మంగళవారం పరకాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ 80వ జయంతి సందర్భంగా ముఖ్య అతిథిగా బిక్షపతి పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో పరకాల రూరల్ మండల పార్టీ అధ్యక్షులు కట్టూకూరి దేవేందర్‌రెడ్డి, మాజీ జడ్పిటిసి పాడి కల్పనదేవి, మాజీ ఎంపిపి ఓంటేటి రామ్మూర్తి, మాజీ ఎంపిపి సుకన్య, వెంకటేశ్వర్లు, చిన్నాల గునాథ్, పూజారి సాంబయ్య, కౌన్సిలర్లు మడికొండ సంపత్, నాయకులు శ్రీశైలం, మడికొండ శ్రీను, ఎండి రంజాన్‌అలీ తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి

పరకాల, ఆగష్టు 20, ప్రభాతవార్త




పరకాల పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ పాఠశాల యాజమాన్యం ఫీజుల దోపిడిని అరికట్టాలని ఫీజులను నోటీస్ బోర్డులో పొందుపరచాలని ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు మడికొండ ప్రశాంత్ డిమాండ్ చేశారు. మంగళవారం లిటిల్ ఫ్లవర్ పాఠశాల ఎదుట ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లిటిల్ ఫ్లవర్ పాఠశాల యాజమాన్యం విద్యాశాఖ నిబంధనలను తుంగలో తొక్కి విద్యార్థుల తల్లిదండ్రుల నుండి వేలకు వేలు ఫీజులు అక్రమంగా వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల రక్తమాంసాలతో వ్యాపారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యను దుకాణాల్లో సరుకుల్లాగా కేజీల ప్రకారం అమ్ముకానికి పెట్టారని మండిపడ్డారు. అక్షరాలపై లక్షల వ్యాపారం చేస్తున్న ప్రైవేటు విద్యాసంస్థల పైన విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోకపోవడంలో విఫలమయ్యారన్నారు. నిబంధనలను పాటించని పాఠశాలలపై వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారికి వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిద్దు, శివ, సాయి, మహేషన, హేమంత్, భరణి, వరుణ్, శివ తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనం కేసులో వ్యక్తికి జైలుశిక్షతో పాటు జరిమానా

మరిపెడ, ఆగష్టు20, ప్రభాతవార్త




మంగోలిగూడెం గ్రామానికి చెందిన బానోత్ బాలాజికి తొర్రూరు జూనియర్ సివిల్ జడ్జి మట్ట సరిత మూడు సంవత్సరాల జైలుశిక్షతో పాటు జరిమానా విధించారని మరిపెడ ఎస్సై బొలగాని సతీష్ మంగళవారం తెలి పారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం 2014సంవత్సరంలో మంగోలిగూడెంకు చెందిన గారిపెల్లి నారాయణ తన ఇంటికి తాళం వేసి బంధువుల ఇంటికి వెళ్లగా ఇంట్లో ఎవరు లేని సమయంలో తాళం పగులగొట్టి బంగారు ఆభరణాలు, 60వేలు డబ్బు దొంగలించగా బాధితుని పిర్యాదు మేరకు అప్పటి సిఐ కరుణ సాగర్‌రెడ్డి కేసు నమోదు చేసి కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేయగా సాక్ష్యాదారాలను ప్రవేశపెట్టిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ డి.గణేష్ ఆనంద్, స్వప్నలు వాదించగా పరిశీలించిన తొర్రూరు సివిల్ జడ్జి బానోత్ బాలాజికి మూడు సంవత్సరాల జైలుశిక్షతో పాటు వెయ్యి జరిమానా విదిస్తూ తీర్పు ఇచ్చారు. కోర్టు కానిస్టేబుల్ నారాయణను తొర్రూరు డిఎస్పి సురేష్, సిఐ రాజ్‌కుమార్‌గౌడ్, ఎస్సై సతీష్‌లు అభినందించారు.

# అభివృద్ధి శ్రామికుడు పరకాల ఎమ్మెల్యే

### -పరకాల అభివృద్ధికి మంత్రి అధికారులతో సమీక్ష
### -మంత్రిని పరకాలకు తీసుకొచ్చిన ఘనత రేవూరిదే
### -ఆకస్మిక తనిఖీలతో అధికారులను అప్రమత్తం చేస్తున్న ఎమ్మెల్యే

పరకాల, ఆగష్టు 20, ప్రభాతవార్త



పరకాల అభివృద్ధి శ్రామికుడు పరకాల శాసన సభ్యుడు రేవూరి ప్రకాష్‌రెడ్డి అని మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి అన్నారు. మంగళవారం పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బిక్షపతి మాట్లాడుతూ గత ప్రభుత్వం చేస్తున్న తప్పులు సరిదిద్దుతూ పరకాల అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే ఎంతో గొప్ప వ్యక్తి అని అన్నారు. ఇప్పటికే ప్రతినిధ్యం నియోజకవర్గంలో ఉన్న సమస్యలను గుర్తించి వాటిని త్వరలగా పరిష్కరించే దిశగా సాగుతున్నారని అన్నారు. పరకాలలో ముఖ్యంగా కంటాత్మకూర్ బ్రిడ్జిపై దృష్టి సారించి 2 లైన్లుగా ఉన్న బ్రిడ్జ్ పనులను నాలుగు లైన్లుగా నిర్మించేందుకు కృషి చేస్తున్నారని, పరకాల పట్టణం గత పాలకుల నిర్లక్ష్యం వలన అస్తవ్యస్తంగా ముంపు ప్రాంతాలు శ్రీనివాసకాలనీ, పాతఆంధ్రబ్యాంక్ సెంటర్, భూపాలపల్లి రోడ్డు కనకదుర్గ గుడి ప్రాంతాలను స్వయంగా సమీక్షించి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో అభివృద్ధికై హామి ఇప్పించాడని పట్టణీకరణ సుందరీకరణ కార్యక్రమాలు ఆ కాలనీలో చేసే విధంగా కార్యచరణ ప్రవేశపెట్టాడని అన్నారు. దామెర చెరువు కింద ఉన్న కాలనీలలో ప్రతి సంవత్సరం వర్షపు నీటితో ఆ కాలనీలు అస్తవ్యస్తం అవుతున్నాయని గుర్తించి దానిని పరిష్కార దిశగా సర్వేలు చేయించి డ్రైనేజ్ వ్యవస్థను పొడవు వెడల్పు పెరిగే విధంగా కృషి చేశాడని అన్నారు. గత ఎన్నో సంవత్సరాలుగా పరకాల పట్టణ ప్రజలకు తాగునీటి సమస్య ఒక పెద్ద సమస్య ఉండేదని దానిని పరిష్కరించేందుకు రాష్ట్ర రెవిన్యూ హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో 11 కోట్లకు పైగా నిధులతో పరకాలలో అమృత్ పథకాన్ని ప్రారంభోత్సవం చేసినట్లు తెలిపారు. పరకాలలో షిఫ్ట్ పద్ధతిలో జరుగుతున్న విద్య వ్యవస్థలకు సమూలంగా మార్పు చేసేందుకు ఐదు కోట్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవన నిర్మాణ పనులను ప్రారంభించినట్లు తెలిపారు. ప్రభుత్వ వైద్యశాలను సైతం త్వరగా పూర్తి చేసేందుకు మంత్రితో బడ్జెట్ విడుదల చేయించేందుకు కృషి చేస్తున్న అభివృద్ధికి మారుపాటి మన ఎమ్మెల్యే అని అన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల మండల పార్టీ అధ్యక్షులు కట్కూరి దేవేందర్‌రెడ్డి, మాజీ జడ్పిటిసి పాడి కల్పనాదేవి, మాజీ ఎంపిపి రామ్మూర్తి, మాజీ ఎంపిపి సుకన్య, వెంకటేశ్వర్లు, చిన్నాల గోనాథ్, పూజారి సాంబయ్య, కౌన్సిలర్ మడికొండ సంపత్, నాయకులు శ్రీశైలం, మడికొండ శ్రీను, ఎండి రంజాన్‌అలీ, పబ్బ శ్రీనివాస్, దుబాసి వెంకటస్వామి, ఎండి జాఫర్‌రిజ్వీ, ఎస్సీసెల్ పట్టణ అధ్యక్షుడు బొమ్మగంటి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## వరకట్నం కేసులో ఆరుగురికి జైలుశిక్ష

మరిపెడ, ఆగష్టు20, ప్రభాతవార్త

భూపాలపల్లి గ్రామానికి చెందిన మల్లెల రాజశేఖర్, తన తండ్రి, తల్లి, అన్న, చెల్లి, బావలకు తొర్రూరు జూనియర్ సివిల్ జడ్జి మట్ట సరిత మూడు సంవత్సరాల జైలుశిక్షతో పాటు జరిమానా విధించారని మరిపెడ ఎస్సై బి.సతీష్‌గౌడ్ తెలిపారు. మంగళవారం ఎస్సై వివరాలు వెల్లడిస్తూ 2022లో సీతారాంపురంకు చెందిన ప్రవలికను భూపాలపల్లికి చెందిన మల్లెల రాజశేఖర్‌తో వివాహం జరిగింది. అదనపు కట్నం తీసుకరావాలని కుటుంబ సభ్యులు వేదించగా అట్టి విషయంపై పోలీసులకు పిర్యాదు చేయగా అప్పటి ఎస్సై బిక్షపతి కేసు నమోదు చేశారు. కేసు విచారణ అనంతరం కోర్టులో చార్జీషీట్ దాఖలు చేయగా సాక్ష్యాదారాలను ప్రవేశపెట్టగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ గణేష్ ఆనంద్, స్వప్నలు వాదించగా కేసును పరిశీలించిన జడ్జి మట్ట సరిత మల్లెల రాజశేఖర్, అతని కుటుంబ సభ్యులకు మూడు సంవత్సరాల జైలుశిక్షతో పాటు ఒక్కొక్కరికి రూ.10వేల జరిమానా విదిస్తూ తీర్పునిచ్చారు. కోర్టు కానిస్టేబుల్ నారాయణను తొర్రూరు డిఎస్పి సురేష్, సిఐ రాజుకుమార్‌గౌడ్, ఎస్సై సతీష్‌లు అభినందించారు.

# ప్రకృతి సంపదకు నిలయం తెలంగాణ..

**రేగొండ, ఆగస్టు 20, ప్రభాతవార్త**

పకృతి సంపదకు తెలంగాణ ప్రాంతం నిలయమై ఉందని టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మంగళవారం రేగొండ మండలంలో టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు వరంగల్ ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుతో కలిసి కొడవటంచ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు మంత్రి జూపల్లి కృష్ణారావుకు, వరంగల్ ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు లకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం రూ. 12 కోట్ల 15 లక్షలతో చేపట్టబోయే ఆలయ పునరుద్దరణ పనులకు శంకుస్థాపన చేశారు. మండలంలోని బుగులోని జాతర, పాండవుల గుట్టలను పరిశీలించారు. ఈ సందర్భంగా జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడ సాంస్కృతిక, సాంప్రదాయాలు, ప్రకృతి సంపదలు, గుళ్ల గోపురాలు మన తెలంగాణలోనే ఎక్కువగా ఉన్నాయని అన్నారు. అయినప్పటికి మనకంటే ఎక్కువ ఇతర దేశాల వారు వారానికి రెండు రోజులు టూరిస్ట్ ప్రాంతాలను పర్యటిస్తారని అన్నారు. తెలంగాణలో నివసించే ప్రతి ఒక్కరు కనీసం నెలకు ఒకసారైనా టూరిస్ట్ ప్రాంతాలను పర్యటించి ఆహ్లాదం పొందాలని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా అంతర్జాతీయ ప్రాముఖ్యతను పొందిందని అన్నారు. పాండవుల గుట్టలు, రామప్ప ఆలయం లక్నవరం లాంటి అనేక పర్యటక ప్రాంతాలు మన ప్రాంతంలో ఉన్నాయని అన్నారు. కొడవటంచకు వచ్చే భక్తుల కోసం కాటేజీల నిర్మాణానికి నిధులు కేటాయిస్తామని అన్నారు. హరిత రెస్టారెంట్ నిర్మాణం చేపడతామని తెలిపారు. పాండవుల గుట్టల అభివృద్దికి అటవీశాఖ మంత్రితో చర్చించి పని నిధులు కేటాయిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టూరిజం శాఖ చైర్మన్ ఐత ప్రకాశ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, అడిషనల్

## ఆలయాల అభివృద్ధికి క్రాంగెస్ ప్రభుత్వం కృషి

## కోడవటంచ ఆలయ పనులకు శంకుస్థాపన

## పాండవుల గుట్టల్లో పర్యటించిన మంత్రులు

కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఎన్ఎస్ఆర్ సంస్థల చైర్మన్ నాయినేని సంపత్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ గూటోజు కిష్టయ్య, పిఎసిఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్జన్ రావు, కొడవటంచ ఆలయ చైర్మన్ ముల్కనూరి బిక్షపతి, ఆలయ కార్యనిర్వాహణాధికారి మహేష్, తహసిల్దార్ శ్వేత, ఎంపీడీవో వెంకటేశ్వర్ రావు, సిసిఎఫ్ ప్రభాకర్, డీఎఫ్ఓ వసంత, చెల్పూరు ఇన్చార్జి రేంజర్ నరేష్, సెక్షన్ ఆఫీసర్ గౌతమి, ఫారెస్ట్ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# పొట్టిగుబ్బడి తండాలో తాగునీటి కటకట

## ఖాళీ బిందెలతో నిరసన తెలిపిన మహిళలు



**రఘునాథపల్లి, ఆగస్టు 20 ప్రభాతవార్త :**

మండలంలోని పొట్టిగుబ్బడి తండాలో కొన్నిరోజులుగా తాగునీటి సమస్యతో పాండావాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో విసుగెత్తిన తండావాసులు ఖాళీ బిందెలతో రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఈసందర్భంగా ఎస్టీసెల్ మండల ఉపాధ్యక్షులు గుగులోతు తిరుపతి మాట్లాడుతూ గత మూడు వారాల నుంచి తండాకు తాగునీరు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, తాగునీటిని తెచ్చుకోవడం కోసం వ్యవసాయ బావులవద్దకు వెళ్లి తెచ్చుకోవాల్సిన పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తంచేశారు. తాగునీటి సమస్య ఉందని పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకవెళ్లినా పట్టించుకోలేదని, రాఖీపౌర్ణమి పండుగ రోజుకూడా నీళ్లు రాకపోవడంతో ఇంటికి వచ్చిన బంధువులు, తండావాసులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని, పంచాయతీ కార్యదర్శి అశోక్‌ను నిలదీయడంతో మంగళవారం ట్యాంకర్ ద్వారా నీటిని తీసుకవచ్చి ఇంటికి రెండు బిందెల చొప్పున పోశారన్నారు. పంచాయతీ అధికారల నిర్లక్ష్యంగానే తాగునీటి సమస్య తలెత్తిందని, గ్రామ పంచాయతీలో సరిపడా నిధులులేవని అందుకే గ్రామంలో నీరు అందించలేకపోతున్నామని అధికారులు చెబుతున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తాగునీటి సమస్య తీర్చాలని లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో గుగులోతు లాలి, సోని, బుజ్జి, అంజయ్య, మహేష్, శాంతి, శంకరయ్య, రుక్కమ్మ, తండావాసులు పాల్గొన్నారు.

# వాగు దాటే దారేది..?

## రెండు గ్రామాల మద్య రాకపోకలు బంద్

## నూతన బ్రిడ్జి నిర్మించాలని గ్రామస్తుల వేడుకోలు

**బయ్యారం,ఆగస్టు20,ప్రభాతవార్త**

మండలంలో మారుమూల గ్రామాలైన కాచినపల్లిలో ఉన్న రైతులకు తమ భూములు కొత్తగూడెంలో ఉన్నాయి. ఈ రెండు గ్రామాల మద్యలో వాగు ఉండడంతో వాగు ప్రవహించిన ప్రతిసారి పొలాల వద్దకు వెళ్లాలంటే కర్రల సాయంతో వాగు దాటాల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ వాగుపై బ్రిడ్జి నిర్మించాలని అధికారులకు, గత ఎమ్మెల్యేకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రభుత్వం, స్థానిక నియోజకవర్గ శాసనసభ్యులు స్పందించి బ్రిడ్జిని నిర్మించాలని రైతులు, గ్రామస్థులు కోరుతున్నారు.



# భారీవర్షాలపట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

**ప్రభాతవార్త ప్రతినిధి,జనగామ :**

వచ్చే ఐదురోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రాణ, ఆస్తినష్టం జరగకుండా అధికారులు అప్రమత్తంగా ఉంటూ తగినచర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా ఆదేశించారు. మంగళవరం హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్.అంబేద్కర్ సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధానకార్యదర్శి శాంతికుమారి జిల్లా కలెక్టర్లతో భారీ అతి భారీ వర్షాలు, ధరణిపై వీడియోకాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈనేపథ్యంలో జనగామ జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుంచి అదనపు కలెక్టర్లు పింకేష్‌కుమార్, రోహిత్‌సింగ్, సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని మేధావులు, సీనియర్ సిటిజన్స్‌తో కన్సల్టేషన్ వర్క్‌షాప్ నిర్వహించి రెవెన్యూ యాక్టుపై అభిప్రాయాలు సేకరించాలని, రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ ఎల్ఆర్ఎస్, ధరణి దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలన్నారు. అదేవిధంగా భారీవర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు, పాఠశాలల విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, లోతట్టు ప్రాంతాలను గుర్తించి అందుకు తగిన ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ రిజ్వాన్‌భాషా మాట్లాడుతూ వచ్చే ఐదు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రాణ, ఆస్తినష్టం జరగకుండా అధికార యంత్రాంగం తగినచర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎల్ఆర్ఎస్‌పై ఆర్ఐలు, ఎంపీఓలకు శిక్షణ కార్యక్రమాలను నిర్వహించాలని, ఈనెల 23వ తేదీన మేధావులు, తహసీల్దార్‌లు, ఆర్డీవోలు, సీనియర్ అధికారులతో రెవెన్యూ యాక్టుపై కన్సల్టేషన్ వర్క్‌షాప్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే ధరణి దరఖాస్తుల్లో వివిధ మాడ్యుల్స్ (డేటా కరెక్షన్స్, సక్సెషన్, మ్యుటేషన్, టీఎం33) లలో పెండింగ్‌లో ఉన్నవాటిని వెంటనే పరిష్కరించాలని తెలిపారు. వీడియోకాన్ఫరెన్స్‌లో ఆర్డీవో వెంకన్న, డీపీవో స్వరూప, జడ్పీ సీఈవో సరిత, డీఆర్‌డీవో వసంత, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

జయశంకర్ భూపాలపల్లి : పలిమెల,మహదేవ్‌పుర్, గోరికొత్తపల్లి
జనగామ : స్టేషన్‌ఘన్‌పూర్, జాఫర్‌ఘడ్, కొడకండ్ల
ములుగు : ములుగు టౌన్, ములుగు రూరల్,వెంకటాపుర్
మహబూబాబాద్ : డోర్నకల్, మహబూబాబాద్ టౌన్,
మహబూబాబాద్ క్రైం, పెద్ద వంగర, తొర్రూరు రూరల్

వార్త
సంప్రదించ వలసిన చిరునామా
జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364

## పౌష్టికాహారంతోనే బాలబాలికల ఎదుగుదల

నల్లబెల్లి, ఆగష్టు 20, ప్రభాతవార్త



బాలబాలికలు బాల్య దశ నుండే పౌష్టికాహారం తీసుకున్నటయితే వారి ఎదుగుదల ఆరోగ్యంగా ఉంటుందని రాబిన్‌హుడ్ స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యుడు అనుముల నితీష్ పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు ఎల్ రవీందర్ అధ్యక్షతన విద్యార్థులకు పౌష్టికాహారం అందించే కార్యక్రమంలో భాగంగా పండ్ల పంపిణి కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నితీషన మాట్లాడుతూ తమ స్వచ్ఛంద సంస్థ ద్వారా ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ఎదుగుదల కోసం సౌష్టికాహారంతో కూడిన ఆహార పదార్థాలు. పండ్లు పంపిణి చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ప్రతివారం నిర్విరామంగా కొనసాగుతుందని ఆయన తెలిపారు. ఇలాంటి చక్కటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన రాబిన్ హుడ్ స్వచ్ఛంద సంస్థ సభ్యులను ప్రధానోపాధ్యాయుడితో పాటు ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు వైనాల మదు, ఉప్పుల రాజేష్, ఉపాధ్యాయులు బద్రీనాద్, రాంబాబు, శోభారాణి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు రైతు వేదికలో వైద్య శిబిరం

చెన్నారావుపేట, ఆగష్టు 20, ప్రభాతవార్త

చెనానరావుపేటలోని రైతు వేదిక వద్ద నేడు మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు వైద్యాధికారిని డాక్టర్ సరోజ తెలిపారు. జిల్లా కలెక్టర్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ఆదేశాల మేరకు ఏర్పాటు చేస్తున్నా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ క్యాంప్‌కి ప్రత్యేకంగా జనరల్ ఫిజిషియన్, జనరల్ సర్జన్, ఆర్థోపెడిక్, ఈఎన్‌టి, చిన్నపిల్లల వైద్య నిపుణులు, స్త్రీల వైద్య నిపుణులతో కూడిన వైద్య నిపుణుల బృందం వస్తున్నందున మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన వారు ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉన్న వచ్చి వైద్య శిబిరాన్ని వినియోగించుకొని ఉచితంగా మందులు పొందాలన్నారు.

## దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి

నర్సంపేట, ఆగష్టు 20, ప్రభాతవార్త

పట్టణంలోని న్యూఅమ్మ మల్టీస్పెషాలిటీ ఆసుపత్రిపై దాడికి యత్నించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ వియం.జయుడు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో ప్రైవేటు ఆసుపత్రులపై, సిబ్బందిపై దాడులు పెరిగిపోతున్నాయని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం ప్రైవేటు ఆసుపత్రులకు రక్షణ కల్పించాలని కోరారు. ఆసుపత్రులలో ఏదైన అపవాదు జరిగితే రోగి బందువులు ఆసుపత్రులతో పాటు సిబ్బందిపై దాడులు చేయడం పరిపాటిగా మారిందన్నారు. తాజాగా సోమవారం రాత్రి పట్టణంలోని న్యూఅమ్మ మల్టీస్పెషాలిటీ ఆసుపత్రిపై కొంత మంది దాడికి యత్నించారని వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## దుగ్గొండి వ్యవసాయ అధికారిగా బానోతు మాధవి

దుగ్గొండి, ఆగష్టు 20, ప్రభాతవార్త



దుగ్గొండి మండల వ్యవసాయ అధికారిగా బానోతు మాధవి విదుల్లో మంగళవారం చేరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరంగల్ రైతు శిక్షణా కేంద్రం నుండి వచ్చారన్నారు. ఇక్కడ పనిచేసిన ఏవో దయాకర్ జిల్లా వ్యవసాయ కార్యాలయంకు బదిలీపై వెళ్లారన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు అందుబాటులో ఉండి అనునిత్యం సేవలందిస్తామన్నారు. రైతులు వేసిన పంటలపై అవగాహన కల్పించే విధంగా చేస్తామన్నారు. కాగా లక్ష్మీపురం క్లస్టర్ ఏఈవోగా విజయ్ విధుల్లో చేరారన్నారు. ఇక్కడ పనిచేసిన ఏవో మోడెం విశ్వశాంతి వంగరకు బదిలీపై వెళ్లారు. రేకంపల్లి క్లస్టర్‌కు వైజయంతి ఏఈవోగా వెళ్లారు. ఇక్కడ చేసిన ఈవో మధు గూడూరు మండలంకు బదిలిపై వెళ్లారన్నారు.

## వయసు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును నమోదు చేసుకోవాలి

దుగ్గొండి, ఆగష్టు 20, ప్రభాతవార్త



18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని డిప్యూటి తహసీల్దార్ ఉమారాణి అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం బీఎల్‌వోలకు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాభోయే సర్పంచ్ ఎన్నికల సందర్భంగా ఇంటింటి సర్వే చేయాలన్నారు. ఓటరు జాబితాలో ఫోటోలు పేర్లు తప్పులు పడినా వెంటనే సవరణ చేయించుకోవాలన్నారు. యువతీ యువకులు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాంబాబు, జూనయర్ అసిస్టెంట్లు రాజ్‌కుమార్, రిజేందర్, రికార్డు అసిస్టెంట్లు దాసరి సారంగం, రంజిత్, నవ్య, టైపిస్టు అనిత, బీఎల్‌వోలు అశోక్, కుమారస్వామి, సుమలత, రజిత తదితరులు పాల్గొన్నారు.

## నేటి భారత్ బంద్‌కు అన్ని వర్గాల వారు సహకరించాలి

**-మాల మహనాడు జిల్లా అధ్యక్షులు పక్కల రాజబాబు**

మహాముత్తారం, ఆగష్టు 20, ప్రభాతవార్త



ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేఖంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును నిరసిస్తూ మాల మహనాడు ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు పసుల రాంమ్మూర్తి ఆదేశాల మేరకు మాల మహనాడు, ఇతర సంఘాలను కలుపుకొని నేడు భారత్ బంద్‌కు పిలుపునివ్వడం జరిగిందని మాల మహనాడు ఆఫ్ ఇండియా జయశంకర్ భూపాలపల్లి జిల్లా పక్కల రాజబాబు మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..వర్గీకరణ వద్దు..కలసి ఉంటే ముద్దు అనే నినాదంతో దళితులంతా ఏకమై వర్గీకరణకు వ్యతిరేఖంగా పోరాటం చేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వంద వైఖరి ఎండగట్టాలని, వర్గీకరణ పేరుతో రిజర్వేషన్‌లు ఎత్తేయాలని, కేంద్రం కుటిల రాజకీయాలు చేస్తుందని, వాటిలో భాగంగానే దళితులను విభజించి పాలించాలని చూస్తుందని, ఎట్టి పరిస్థితుల్లోనూ దళితులంతా ఏకతాటిపై ఉండాలని అన్నారు. నేటి భారత్ బంద్‌కు అన్ని వర్గాల వారు, వ్యాపారులు, విద్యాసంస్థలు ప్రతి ఒక్కరూ సహకరించాలని మాల మహనాడు ఆఫ్ ఇండియా జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు పక్కల రాజబాబు పిలుపునిచ్చారు.

## కొనసాగుతున్న పిఆర్‌టియు సభ్యత్వ నమోదు

మహబూబాబాద్ రూరల్,ఆగస్టు20,ప్రభాతవార్త

పిఆర్‌టియు ఆధ్వర్యంలో తలపెట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమం కొనసాగుతుంది. ఈ మేరకు మంగళవారం జెడ్పిహెచ్ఎస్ గర్ల్స్ మానుకోట, జమాండ్లపల్లి, కంబాలపల్లి, గాంధిపురం, అనంతారం, రెడ్యాల పాఠశాలలో పిఆర్‌టియు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు సంకా బద్రినారాయణ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న డిఏలను వెంటనే విడుదల చేయాలన్నారు. 2003డిఎస్సి వారికి పాత పెన్షన్ వర్తింపచేయాలన్నారు. పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని, ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం పోస్టులు 5వేలు మంజూరు చేసి బి.ఈడి అభ్యర్థులకు కూడా ప్రమోషన్లు ఇవ్వాలన్నారు. 50శాతం ఫిట్‌మెంట్‌తో పిఆర్సి ఇవ్వాలని, ఏకీకృత సీర్వస్ రూల్స్ అమలు చేసి ఎంఈవో, డైట్ లెక్చరర్, కేజీబివి ఉపాధ్యాయులకు మినిమం టైమ్ స్కేల్ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు కళ్లెం వీరారెడ్డి, భూక్య రామోజి, ఉమాదేవి, హల్యానాయాక్, శంకర్, నాగరాజు, సుజాత, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

**-నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు**

మహాముత్తారం, ఆగష్టు 20, ప్రభాతవార్త



దేశ ప్రధానిగా రాజీవ్ గాంధీ ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చి బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట వేసిన ఘనత రాజీవ్ గాంధీదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పక్కల సదువలి అన్నారు. మంగళవారం రాజీవ్ గాంధీ 80వ జయంతి వేడుకలను పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పక్కల పడువలి ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కేక్ కట్ చేసి తీపి పంపకాలు చేస్తున్నారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ..కంప్యూటర్‌లు, సెల్‌ఫోన్‌లు, టెలికాంచ ఐటీ రంగాలల్లో మన దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన నేత, దేశ కోసం ప్రాణాన్ని త్యాగం చేసిన గొప్ప నాయకుడని అన్నారు. వారి ఆశయాల సాధన కొరకు ప్రతి ఒక్కరూ పాటు పడాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో ఛైర్మన్ ముక్కె రాజమల్లు గౌడ్, మాజీ ఎంపిటీసీ తాటి లచ్చయ్య గౌడ్, మాజీ ఉపసర్పంచ్ వేముల మధూకర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు పక్కల రాజబాబు, రాజు నాయక్, చీటూరి అశోక్, ఆత్కూరి భాస్కర్, సత్యం, రాజేందర్, అశోక్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిఒక్కరు అప్రమత్తతో విధులు నిర్వర్తించాలి

**-జిల్లా ఎస్పి సుధీర్ రాంనాథ్ కేకన్**

గార్ల, ఆగష్టు20 ప్రభాతవార్త:



పోలీస్‌స్టేషన్‌లో ప్రతిఒక్కరు 24గంటలు అప్రమత్తంగా ఉంటు విధులు నిర్వర్తించాలని మహబూబాబాద్ జిల్లా ఎస్పి సుధీర్ రాంనాథ్ కేకన్ సూచించారు. మంగళవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌ను అకస్మికంగా సందర్శించి తనిఖీ చేసి సిబ్బంది విధులను పరిశీలించి పరిశుభ్రతపై సిబ్బంది మరింత దృష్టిసారించాలని పలు సూచనలు చేశారు. తొలుత స్టేషన్ పరిసరాలను పూర్తిగా పరిశీలించి వివిధ కేసులలో సీజ్‌చేయబడిన వాహనాలు, ఇతర వస్తువులను వీలైనంత త్వరగా తొలగించి ఆవరణాలు పరిశుభ్రంగా ఉంచుతూ పరిసరాలను అహ్లాదకరంగా మార్చాలన్నారు. పోలీస్‌స్టేషన్‌లో రిసెప్షన్ సెంటర్, పెండింగ్ కేసుల వివరాలను, సిబ్బంది విధుల వివరాలను పరిశీలించారు. పోలీస్‌స్టేషన్‌కు వచ్చే బాధితుల పట్ల గౌరవంగా వ్యవహరించి వారి సమస్యలను సత్వరమే పరిష్కరించే దిశగా కృషి చేయాలన్నారు. రికార్డులను, కేసులను ఎప్పటికప్పుడు నవీకరిస్తు పెండింగ్ లేకుండా జాగ్రత్లఉ తీసుకోవాలని ఆదేశించారు. డయల్100 పట్ల సిబ్బంది ప్రత్యేక దృష్టి సారిస్తు సంఘటన స్థలాలకు వీలైనంత త్వరగా చేరుకొని సమస్యలను పరిష్కరించాలని సూచించారు. గ్రామాలలో యువత యువత చెడు వ్యసనాల భారిన పడకుండా గ్రామాలను సందర్శించి అవగాహన కార్యక్రమాలు నిర్వర్తించాలని, సైబర్‌క్రైమ్ పట్ల ప్రత్యేక దృష్టిపెట్టి బాధితుల నష్టపరిహారాన్ని త్వరగా వచ్చేవిధంగా కృషి చేయాలన్నారు. స్టేషన్ సిబ్బంది విధులను అడిగి తెలుసుకుని సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో డిఎస్పి తిరుపతిరావు, గార్ల బయ్యారం సిఐ రవికుమార్, డి.సి.ఆర్.బి సిఐ సత్యనారాయణ, ఎస్సై జీనత్‌కుమార్, పోలీస్‌సిబ్బంది తదితరులున్నారు.

